
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 04 మార్చి 2023





యూజీ ఆయుష్ స్పాట్ అడ్మిషన్‌లకు ప్రకటన జారీ

నవతెలంగాణ-మట్టెవాడ

యూజీ ఆయుష్ వైద్యవిద్య సీట్ల భర్తీకి మార్చి 4న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల చేసింది. యూనివర్సిటీ పరిధిలోని ఆయుష్ కళాశాలల్లో హోమియోపతి (బీహెచ్ఎంఎస్), ఆయుర్వేద (బీఏఎంఎస్), యునాని (బీయూఎంఎస్),నేచురోపతి-యోగా (బీఎన్‌వైఎస్) సీట్లకు ఇప్పటికే ఐదు విడతల కౌన్సిలింగ్ పూర్తి అయ్యింది. ఇంకా మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు వరంగల్ లోని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఉదయం 10గంటల వరకు సంబంధిత ధ్రువపత్రాలు ఇతర వివరాలతో హాజరు కావాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.



కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెల్పిన మార్కండేయ కాలనీ వాసులు

నవతెలంగాణ-వరంగల్

నగరంలోని 12వ డివిజన్ మార్కండేయకాలనీలో గత కొన్ని ఏండ్లుగా తాగునీరు సక్రమంగా సరఫరా కాక కాలనీ వాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకుపోవడంతో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాలతో అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్‌ను కలిసి శుక్రవారం మార్కండేయకాలనీ అధ్యక్షులు బూర రమేష్, కాలనీవాసులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ అంటే భారత జనులను దోచుకునే పార్టీ









ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ

బిజెపి అంటే భారత జనులను దోచుకునే పార్టీ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మహిళలతో కలిసి రెండో రోజు నిరసన కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వంట వార్పు కార్యక్రమం చేపట్టి నిరసనకు వచ్చిన మహిళలకు కట్టెల పొయ్యి మీద వండి స్వయంగా అందరికీ వడ్డించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భార్య, పిల్లలు, కుటుంబం ఉంటే ఎవరికైనా బాధలు తెలుస్తాయి ఒంటరి పురుషులకు ఏ భాద తెలియదు, భాద్యతలు ఉండవు అందుకే అడ్డగోలుగా గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతున్నాడు గతంలో కట్టెల పొయ్యి మీద వంటచేస్తుంటే పొగ కారణంగా మహిళలకు కళ్ళల్లో నీళ్ళు వచ్చేవని కాని ఇప్పుడు పెరిగిన గ్యాస్ ధరల కారణంగా వంట చేయకముందే మహిళల కళ్ళల్లో నీళ్ళు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. మహిళల ఏడుపుకు కారణమైన మోదీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మహిళల ఏడుపు ఊరికే పోదు బీజేపీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి దేశ మహిళల ఏడుపు తగులుతుందని అన్నారు . మహిళల కన్నీళ్లలో బీజేపీ పార్టీ కొట్టుకుపోవడం ఖాయం అన్నారు ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమలో పావుల వంతైనా దేశ ప్రజల మీద ఉంటే బాగుండేదని నరేంద్ర మోదీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరు ఏదో రకంగా ప్రజలను కేంద్ర ప్రభుత్వం పట్టి పిడిస్తుంది పోయే కాలం వస్తే ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటారని మోదీ ప్రాభ్యత్వానికి పోయే కాలం వచ్చింది కాబట్టే అన్ని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నయి అన్నారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మోదీ పాలన వంటగదిలో మంటలు : అరూరి

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో శుక్రవారం కాలి సిలిండర్లతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి ఈ సందర్భగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. గడియకోసారి పెరుగుతున్న గ్యాస్ ధరలతో ప్రజలకు గుండె దడ వస్తోందన్నారు. మోదీ పాలనలో వంట గదుల్లో మంటలు పుడుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచి దేశ ప్రజలపై దొంగ దాడి చేస్తోందని ధ్వజమెత్తారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయలేని దౌర్భాగ్య పాలనలో దేశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన విధానాలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతర పోరు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జడ్పీవైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపీపీ మధుమతిరవీందర్ రావు, మండల ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ :

మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంపునకు నిరసనగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొని రోడ్డుపైన వంట చేసి కాళీ సిలిండర్లతో నిరసనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యుల నడ్డివిరిచే విదంగా కేంద్రలోని మోడీ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని అన్నారు. తాజాగా మరోసారి గ్యాస్ ధరలు పెంచి పేదలపై భారంమోపిన మోడీ ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు మోడీ సర్కారు ఇచ్చే కానుక ఇదేనా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గ్యాస్ బండను సమాన్యులపై గుదిబండగా మార్చారని ఇప్పటికే పెంచిన నిత్యావసర సరుకులు,పెట్రోల్ ,డీజిల్ ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మరోమారు సిలిండర్ ధర పెంచి ప్రజల పై అధిక భారం మోపుతున్నారని మోడీ సర్కారు ప్రజాగ్రహానికి బలికాక తప్పదని ఎమ్మెల్యే హేచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను ఎంతో అభివద్ధి చెందిందని ప్రజలను ఆర్థికంగా ఎదిగే విదంగా ప్రణాళికలతో ముందుకుపోతుంటే గ్యాస్,నిత్యావసర సరుకుల ధరలు పెంచి అధికభారం మోపి ప్రజలను గోస పెడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించి మహిళాలోకానికి,ప్రజలకు మోడీ సర్కారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, గందె కల్పన నవీన్, చింతాకుల అనిల్ కుమార్, భోగి స్వర్ణలత సురేష్, కావేటి కవిత, అరుణ, సురేష్ జోషి, మాజీ కార్పొరేటర్లు,మహిళానాయకురాళ్లు,టెంపుల్ డైరెక్టర్లు,డివిజన్ల అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి
సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలపై మరోసారి వంటగ్యాస్ భారం మోపిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని సిపిఐ (ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎండి బషీర్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు పడుతున్న బాధలు ఏమాత్రం ఆలోచించకుండా కేంద్ర ప్రభుత్వం తన ఎనిమిదేళ్ల పాలనలో ఇప్పటివరకు గ్యాస్ ధరను రూ.745 పెంచిందన్నారు. మోడీ పాలన ఆదాని, అంబానీ లాంటి ఉన్నత వర్గాలకు మేలు చేస్తూ పేదలను మరింత పేదలను పేదరికంలోకి నేడుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఒక ప్రక్కన మత విద్వేషాలు రెచ్చగొడుతూ మరో పక్కన ధరలు పెంచుతుందన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల తమ పోరాటాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హైమత్, ఎంహెచ్ నగర్ 2 శాఖ కార్యదర్శులు జన్ను సురేష్, వెన్నపూస రమేష్, దిబ్బ సుమన్, వట్టి కల్పన, ధార సునీత, బర్ల రజిత, కనకలక్ష్మి, శారద, భూదేవి, ఉమాదేవి, అశోక్, మంజుల, రూప, రాజు, శ్రీనివాస్, నజీర్ పాల్గొన్నారు. పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాశిబుగ్గ జంక్షన్ లో ఎస్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రోహేల మాట్లాడుతూ ఉచితాలు సబ్సిడీలు లేని ఆర్థిక వ్యవస్థ రావాలని నీతి వాక్యాలు చెబుతున్న ప్రధాని మోడీ నిత్యవసర ధరలు పెంచుతూ పేదలపై భారం మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో భవాని, కుమారి, ప్రశాంతి, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ ధర పెంపుకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వంటావార్పు

నవతెలంగాణ-వరంగల్

కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ అయూబ్ అధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్యాస్ పెంపుదలపై రోడ్డుపై వంటావార్పు చేసి నిరసనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెనుబారం మొపుతున్నారు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వంకు గడచిన 9 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర సర్కారు వంతపాడుతు ప్రతి బిల్లుకు మద్దతు తెలిపిన విషయంను రాష్ట్ర ప్రజలు మరవరనీ అన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు,రిజిస్ట్రేషన్ చార్జీలు,ఇంటిపన్ను చార్జీలు చెత్త పన్ను చార్జీలు అకరికి మందుపై బాదుడు బాది దొందు దొందే అనే రీతిలో ఉన్నారని మండిపడ్డారు. అన్ని రకాలుగా ప్రజలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు జలగలాగా పిల్చి పిప్పి చేస్తున్నారు.కాని దొంగే దొంగ అన్న ఛందగా ఇవలా %దీ క్ష్మ రా% నాయకులు దర్నాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అందువల్ల రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం వల్ల గ్యాస్ 500 కే ఇవ్వడం జరుగుతుందనీ నిరుపేద మధ్య తరగతి వారికి లాభం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ఆదికారంలోకి రావలని మహ్మద్ అయూబ్ అన్నారు.ఇ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా బిసి సంఘాల అధ్యక్షులు ఒర్సు తిరుపతి,జన్ను రవి, గజ్జల లింగన్న, గొల్లేన రవి, జన్ను వివేక్, ఆదాం, గిన్నారం రాజు, జన్ను జీవన్ వేణు తజమముల్ మన్సూర్. జాని పాల్గొన్నారు.

మోడీ పాలనలో సామాన్యుల జీవితం ప్రశ్నార్థకం
ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ -పరకాల

పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు .శుక్రవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పరకాల నియోజకవర్గం పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ నుండి స్థానిక బస్టాండ్ కూడలి వరకు గ్యాస్ సిలిండర్ల పొయ్యిలతో ర్యాలీగా వెళ్లి కట్టెల పొయ్యి వెలిగించి వంట వార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ వంటగదిలో మంట పెట్టిన మోడీ పతనం ప్రారంభమైందని అన్నారు .బిజెపి పాలనలో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుకున్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చాక నల్లధనం వెలికి తీస్తానని చెప్పి మోడీ నేటికీ తీసింది లేదని, 15 లక్షల ఖాతాలో వేస్తానని చెప్పిన మాట అమలుపరచకపోవడం సిగ్గుచేటు అన్నారు .వేలకోట్ల విలువచేసే ఆస్తులను కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం చాలా దారుణం అన్నారు. ఆదానికి నష్టం వచ్చిందని గ్యాస్ ధరలు పెంచడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. దేశంలో టెండర్లన్నీ గుజరాత్ కంపెనీకి అప్పగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించేలా ప్రజలు సహకరించాలన్నారు .బిజెపి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడమే పనిగా మారిందని అందుకనే మోడీ అవినీతి అసమర్థ పాలనను గద్దె దించేందుకే బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోతే దేశంలో రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలచే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత- రామకష్ణ ,వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి ,మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసి మొగిలి ,స్థానిక కౌన్సిలర్లు, సంపత్ ,సారయ్య, రాజు ,నాయకులు పట్టణ అధ్యక్షులు మడికొండ శీను, సాయి తిరుపతి రెడ్డి మార్క రఘుపతి గౌడ్ బండి సదానందం ,6బట్టు రవి ,మేకల దేవయ్య మహిళా నాయకులు కళావతి ,రజిని కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధితులకు న్యాయం చేసే దిశగా భరోసా కేంద్రం పనిచేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

లైంగింక దాడులకు గురైన మహిళలు, చిన్నారులకు న్యాయం చేసే దిశగా భరోసా కేంద్రం పనిచేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా పోలీస్ కమిషనర్ భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈ కేంద్రం పనితీరుపై పోలీస్ కమిషనర్ సమీక్షా జరిపారు. భరోసా కేంద్రం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు భరోసా కేంద్రాన్ని ఆశ్రయించిన బాధితుల సంఖ్యతో పాటు ఎంత మంది బాధితులకు న్యాయం జరిగింది. ఎంతమందికి ప్రభుత్వపరంగా అందించే పరిహారాన్ని అందజేయడం జరిగిందని తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ లైంగిక దాడులు గురైన మహిళలు, చిన్నారులకు స్వాంతన కలిగించే కేంద్రంగా భరోసా కేంద్రం నిలవాలని, ఈ కేంద్రానికి వచ్చిన వారికి న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితులకు కలిగించాల్సి ఉండాలన్నారు. బాధితలకు సంబంధించి కోర్టు కేసులతో పాటు, ట్రయల్స్‌ను కూడా ఎప్పటికప్పుడు భరోసా కేంద్రం సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. అలాగే నిందితుల నేరాలను కోర్టులో నిరూపించబడి వారికి శిక్ష పడేవిధంగా కషిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమములో క్రైమ్స్ డీసీపీ మురళీధర్, అదనపు డీసీపీ పుష్పారెడ్డి, క్రైమ్స్ ఏసీపీ డేవిడ్‌రాజు, ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఎస్సై శ్రావణి, కేంద్రం ఇంచార్జ్ సాగరిక, లీగల్ సపోర్ట్ ఆఫీసర్ నీరజ, సిబ్బంది పవిత్ర, నవ్య, రజిత పాల్గొన్నారు.

ప్రమాదకరంగా టీ ఫైబర్ పనులు

ప్రధాన రహదారులపై నిర్లక్ష్యంగా గోతులు
ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల పరిధిలో నిర్వహిస్తున్న టీఫైబర్ కేబుల్ పనులు ప్రజలకు ప్రమాదకరంగా మారాయి. ప్రధాన రహదారులు, ప్రజా సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సదరు కాంట్రాక్టరు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పనులు ప్రజలకు ప్రాణసంకటంగా మారాయని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా నిర్వహిస్తున్న టీ కేబుల్ పనుల నిర్వహణ వల్ల ఎంతో మంది వాహనదారులు, పాదాచారులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే...మండల కేంద్రంలోని బస్టాండు ప్రాంతంలో జయగిరి క్రాసురోడ్డు మూల మలుపు వద్ద ఇటీవల టీ కేబుల్ ఫైబర్ పనుల కోసం గొయ్యి తీసి వారం రోజులకు పైగా అయ్యిందని స్థానిక షాపుల యజమానులు చెబుతున్నారు. ఈ గొయ్యి ప్రధాన రహదారికి పక్కనే ఉండడం వల్ల ఎంతో ద్విచక్రవాహనదారులు రాత్రి వేళలో గొయ్య కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారని చెబుతున్నారు. గురువారం రాత్రి ఓ ద్విచక్రవాహనదారుడు హన్మకొండ నుంచి జయగిరి క్రాసు రోడ్డు మీదుగా వెళుతుండగా అదుపు తప్పి టీ ఫైబర్ కేబుల్ కోసం తీసిన గొయ్యిలో పడి గాయాలపాలైనట్లు ఆటో యూనియన్ సభ్యులు తెలిపారు. గొయ్యిలో ద్విచక్రవాహనంతో సహా ఇద్దరు వాహనదారులు పడడంతో అప్రమత్తమైన ఆటో డ్రైవర్లు, వివిధ షాపుల యజమానులు వారిని రక్షించి స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా టీ ఫైబర్ కేబుల్ పనుల నిర్వాహకులు, సదరు కాంట్రాక్టర్, సంబందిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.





చిల్పూర్ లో వైభవంగా బుగులు వెంకటేశ్వరుని కల్యాణం

ఉప్పొంగిన భక్త జన సందోహం
పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం దేవస్థానం చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో శ్రీ బుగులు వెంకటేశ్వరుడి తిరుకళ్యాణ మహోత్సవము వైభవంగా జరిగింది. రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పటు వస్త్రాలు స్వామివారికి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో 86 మంది పుణ్యదంపతుల సమక్షంలో సుమారు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 50 లక్షలతో ఇప్పటికే పనులు చేపట్టారు.

భక్తులకు కల్పించిన సకల సౌకర్యాల ఏర్పాట్లపై చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు పనితీరుపై మంత్రితోపాటుగా, తరలివచ్చిన అశేష భక్తజనం ప్రశంసల జల్లు కురిపించారు. దేవాలయాన్ని అభివృద్ధి చేయడమే గాక, పరిసర రూపురేఖలు సమూలంగా మార్చుతారనే ఉద్దేశంతో శ్రీధర్ రావును ధర్మకర్తల మండలి చైర్మన్‌గా చేయడం జరిగిందన్నారు. దేవాలయ అభివృద్ధికి రూ. 10 కోట్లతో నివేదిక ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లి మరో తిరుపతిగా తీర్చిదిద్దేటందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, ఆఫీస్ ఇంచార్జ్ ఆకుల కుమార్, డీసీసీబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రైతు సమన్వయ నాయకులు ఎడవెళ్ళి మాధవరెడ్డి, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు పొన్న రజిత రంజిత్, నియోజక కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, డైరెక్టర్లు చల్లారపు శ్యాం సుందర్ పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి






అంగన్వాడీల కలెక్టరేట్ ముందు 48 గంటల వంటావార్పు
నిరసన విజయవంతంగా ముగిసిన సమ్మె
సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అంగన్వాడీలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె లో కలెక్టరేట్ ముందు 48 గంటల నిరసన వంటావార్పు నిరసన కార్యక్రమం విజయవంతంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో సమ్మె విజయవంతంగా శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు శుక్రవారం స్థానిక అంబేద్కర్ ఆర్టీసీ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి సమ్మెకు వివిధ ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించాయని ప్రత్యక్షంగా పాల్గొని అంగన్వాడీలకు అండగా ఉంటామని తెలియజేసిన ప్రజాసంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ , అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మచ్చ శారద, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ నాయక్, సీఐటీయూ టౌన్ కమిటీ సభ్యులు గంగరబోయిన మల్లేష్ రాజ్,అంగన్వాడీ యూనియన్ జిల్లా మండల నాయకులు రాజకల సరిత, జయమ్మ రాజేశ్వరి, యాదమ్మ, రజిత, సుజాత, రాజలక్ష్మి, లక్ష్మణ్ బాయ్, స్వరూప, శోభ, కవిత, పద్మ ఉమా, రాజ, పూల రజిని పాల్గొన్నారు.

వరంగల్ : రెండవ రోజు వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడీ టీచర్స్ సమ్మె ఉధతంగా కొనసాగుతుంది.అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో తీవ్రమైన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. రెండవ రోజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుతిగా జిల్లా కార్యదర్శి మొక్కేర రామస్వామి, అంగన్వాడీ టీచర్స్ జిల్లా కార్యదర్శి రాజేశ్వరి హాజరై మాట్లాడారు. అంగన్వాడి టీచర్ల పోరాటంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ఆన్లైన్ సిస్టం ను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్రం వచ్చినంక అంగన్వాడి వర్కర్స్ గా ఉన్న పేరును మార్చి సీఎం అంగన్వాడీ టీచర్స్ గా మార్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మభ్యపెడుతూ కార్మికులను దీనస్థితిలోకి దిగజారేలా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నారు అనంతరము అదనపు కలెక్టర్ శ్రీవాత్సవానికి డిమాండ్ తో కూడుకున్న వినతి పత్రం అందజేశారు వారు కూడా మీ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు. ఈ సమ్మెకు మద్దతుగా సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య, బి.ఎస్.పి హనంకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సాగర్ జిల్లా కోశాధికారి సింగారి బాబు, మద్దతు తెలిపేరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ నాయకులు రుక్మిణి, నిర్మల, లక్ష్మి, ఆదిలక్ష్మి, భవాని, భారతి, అనిత, జ్యోతి, రాజా, భాగ్యమ్మ, రేణుక, అరుణ పాల్గొన్నారు.

మహబూబాబాద్ : కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టి బీజేపీ ప్రభుత్వం ఐసిడిఎస్‌ను బలహీన పరుస్తుందని ఐసీడీఎస్ రక్షణ కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగిన సమ్మె ముగింపు సందర్భంగా వక్తలు హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ధర్నా చౌక్ వద్ద భారీ ఎత్తున వంటా వార్పుతో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ, గుగులోత్ సరోజ సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు పోషక ఆహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు. నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల శ్రమదోపిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచరు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ పిలుపుమేరకు 3 రోజులు సమ్మె నిర్వహించిన జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు చీమల దండుల కదిలి వచ్చారు. అంగన్వాడీ నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లింది. ఐసిడిఎస్ ద్వారానే పేదలకు పోషకాహారం అందుతుందని అన్నారు. మహిళా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అనేక రంగాల పోరాటాలకు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేస్తున్న పోరాటాలు అండగా ఉంటుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి అంగన్వాడి యూనియన్ నాయకురాలు తిరుపతమ్మ, స్నేహ బిందు, మల్లికాంబ, సుజాత,శివకుమార్ , రఫియా, జ్యోతి, సులోచన, రమాదేవి, స్వరూప, నీలాదేవి, విక్టోరియా, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రన్ విజయవంతం చేయాలి : గండ్ర జ్యోతి



నవతెలంగాణ-గణపురం

ఈనెల 12న భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే రన్-2వ ఎడిషన్‌ను విజయవంతం చేయాలని కాక తీయ థర్మల్ పవర్ ప్రాజెక్ సీఈ సిద్దయ్యను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆహ్వానించారు. కేటీపీపీ ఉద్యోగులందరూ ఆ రన్‌లో పాల్గొనే విధంగాచూడాలని కోరారు. 5కె ,12కె, 21కె రన్ ఉంటుందని ఉత్సహవంతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లెపు రఘుపతి రావు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు,నాయకులు సెగ్గం సిద్దు, అధికారులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్కిల్ టెస్ట్



నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో శుక్రవారం మత్స్యశాఖ జిల్లా అధికారి అవినాష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ యువతకు నూతన సభ్యత్వం కొరకు ఉర చెరువు వద్ద స్కిల్ టెస్ట్ నిర్వహించారు. స్కిల్ టెస్టుకు దాదాపు 50 మంది యువత హాజరయ్యారు. వీరితో అధికారులు వల వేయడం, ఈత కొట్టడం తదితర టెస్టులు నిర్వహించారు. టెస్టులో అర్హులైన వారికి సొసైటీలో నూతన సభ్యత్వాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిల్డ్ అధికారులు రమేష్, రాజ్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు కారుపాకల మొగిలి, ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజేందర్, రమేష్, ఆకుల రాజేశం, నారాయణ, సమ్మయ్య శంకర్, పర్వతాలు,నర్సింగం, ఓదేలు,చెంద్రయ్య, మత్స్యకారులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రజల కంటి చూపు సమస్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సూచించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని జంగేడు లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కంటి వెలుగు శిబిరంలో చేస్తున్న కంటి వైద్య సేవల వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రజలకు చేస్తున్న కంటిపరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు. వివిధ వార్డులలో ప్రజలకు ఆహ్వాన పత్రికలు అందజేసే వివరాలను అడిగి తెలుసుకున్నారు.కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలని, వేసవికాలం ప్రారంభమైనందున అవసరమైన తగినఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య బృందాలు ఎప్పటికప్పుడు తమవద్ద ఉన్న రీడింగ్ గ్లాసుల స్టాక్ వివరాలు పర్యవేక్షించాలని, స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని, ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలు వచ్చిన వెంట నేలబ్ధిదారులకు అందజేసి వివరాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్ట ర్ అధికారులకు సూచించారు. కంటివెలుగు పరీక్ష కేంద్రానికి విచ్చేసిన ప్రజలతో ఈ కార్యక్రమం ఏవిధంగా ఉన్నది, ఎలా ఉపయోగపడుతున్నది, కుటుంబ సభ్యు లందరూ కంటి పరీక్షలు నిర్వహించుకున్నది లేనిది తదితర వివరాలు అడిగి కాసేపు ముచ్చటించారు. అనంతరం లబ్ధిదారులకు రీడింగ్ అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్, సిహెచ్ఓ రాజయ్య వైద్య సిబ్బంది ఉన్నారు.

చీగురుపల్లిలో తాగునీటి కటకట



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధి చీగురుపల్లి (నాయకపువాడ)లో గత రెండు వారాలుగా తాగునీటి కటకట నెలకొందని ఆదివాసీ గిరిజనులు వాపోతున్నారు. శుక్రవారం ఖాళీ బిందెలు,బకెట్లతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. గతంలో వేసిన బోర్ బావి ఎత్తిపోగా, ఇటీవల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వేసిన బోర్‌బావిలో నుంచి నీరు ఎర్రగా వస్తోందని, మిషన్ భగీరథ నీటికి మొదటి నుంచి మోక్షం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యను తీర్చాలని స్థానిక పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెపుతున్నారు. గొంతుతడుపుకోవడానికి విధిలేని పరిస్థితుల్లో ఎర్రటి మురుకి నీరేదిక్కవుతుందని వాపోతున్నారు. పాలకులు ఎన్నికల సమ యంలో ప్రగల్బాలు పలికిన వారు కనీసం తాగడానికి మంచినీటిని అందించడం లేదని మండిపడు తున్నారు. అసలే ఎండలు ముదురుతున్న నేపథ్యంలో తాగడానికి గుక్కెడు నీరు లేక గొంతు ఎండుతోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు తాగునీటి సమస్యను తీర్చకుంటే ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-మహదేవపూర్

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని శుక్రవారం మండలకేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వంటావార్పు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్, అంగన్‌వాడీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రద మాట్లాడుతూ 33 జిల్లాల్లో 70వేలు అంగన్వాడి టీచర్లు పనిచేస్తున్నారని వీరంతా బడుగుబలహీన వర్గాలకు చెందిన వారని వీరికి 2017 నుండి టిఏ, డిఏ, ఇంక్రిమెంట్ ఇవ్వలేదని 2018లో కేంద్రప్రభుత్వ పెంచినవేతనాలు బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ 20 డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించకపోతే సకల జనుల సమ్మెకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలోప్రాజెక్టు అధ్యక్షులు జి.పద్మ, సత్యవాణి, టీచర్లు నిర్మల, భీమక్క, శోభ, శ్రీకాళ, సీఐటీయూ సభ్యులు శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రహరీలకు నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పీవీనగర్, కొయ్యూరు గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ప్రహరీలకు నిధులు మంజూరు చేయాలని వల్లెంకుంట ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగు నాగరాణి లక్ష్మీనారాయణ శుక్రవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల చుట్టూ ప్రహరీ లేక పాఠశాలల భూములు అక్రమణకు గురవుతున్నట్లు తెలిపారు. అలాగే రాత్రిపగలు పశువులు, విష కీటాకాలు ప్రవేశించడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రహరీ గోడలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ మిషన్



నవతెలంగాణ-మల్హర్‌రావు

స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలో రెండవరోజు శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యా యి. పెద్దతుండ్ల గ్రామంలో ఫీల్డ్ ట్రైనింగ్ నిర్వహించారు. విలేజ్‌మ్యాప్‌వేసి విలేజ్‌లో ఉన్న పరి స్థితుల గురించి వివరించారు. ఒకేగుంత ఉన్న మరుగుదొడ్డికి రెండు గుంతల విధానం గురించి కమ్యూనిటీ సోక్‌పిట్ గురించి ప్రత్యక్షంగా టెక్నికల్ అంశాలను పాటిస్తూ వివరిం చారు. గ్రామంలో ఉన్న అన్నిగృహాలను సందర్శించి సానిటేషన్ స్థితిగతులను గురించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకటేష్, నాగేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నితిన్, ఎంపీడీవో నర్సింహామూర్తి, ఎంపీఓ విక్రమ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసి ప్రశంసలు అందుకున్నారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పని చేసిన ప్రతి ఒక్కరు తమ బోధనలో కలిగిన అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. డీఈఓగా శ్రీనాథ్,ఎంఈఓగా అనిల్ కుమార్,హెచ్ ఎంగా సుమంత్ వ్యవహరించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రసాభాసగా మారిన జెడ్పీ సర్వసభ్య సమావేశం

పోడియం ముందు బైఠాయించిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు





నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ పిఎస్ దివాకరలు హజరైయ్యారు. ముందుగా వ్యవసాయం, ఉద్యానవనం, వైద్యం ఆరోగ్యం, మిషన్ భగీరథ, డీఆర్డీఏ తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతిని సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో వివరించారు. వ్యవసాయ అధికారి ఎం.విజయభాస్కర్ మాట్లాడుతుండగా జెడ్పీటీసీలు గుడాల అరుణ, లింగమల్ల శారద, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, మలహలరావు రాణిబాయి, తమ మండలాల్లో రైతులకు నష్టపరిహారం అందడంలేదని , కొను గోలు కేంద్రాలలోని ఇంకా ధాన్యం ఉందని సభ దృష్టికి తీసుకు వచ్చారు.గతంలో జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో చెప్పిన సమస్యలను ఇప్పటివరకు పరిష్కరించలేదని ఆరోపించారు.నామమాత్రపు సమావేశాలు నిర్వహిస్తున్నారు తప్ప జిల్లా ప్రజలకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. జిల్లా వ్యవసాయ అధికారి పూర్తిసమాచారం ఇవ్వకుండా గతంలో ఇచ్చిన సమాచారం తిరిగి ఇస్తున్నారన్నారు.

జిల్లాలోని ఫర్టిలైజర్‌షాపుల యాజమానులత కు ముక్కె షాపులను తనిఖీలు చేయడంలేదని ఆరోపించారు. తనిఖీలు చేపట్టక పోవడంతో అధికధరలకు ఎరువులు, మందులు అమ్ముతున్నారని తెలిపారు. అధికంగా కురిసిన వర్షాలతో 30 శాతంలోపు పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందించేవిధంగా సభతీర్మాణం చేసి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. కాటారం,మల్హర్, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో ధరణిపోర్టల్ వచ్చినపుటి నుంచి పట్టా లను రైతుల భూములకు పాస్‌బుక్‌లు లేకుండా రైతు బంధు, రైతుబీమా సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు. మొత్తం 29 శాఖలపై చర్చ జరగాల్సి ఉండగా కేవలం ఐదు శాఖలపై చర్చ జరిపి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ శ్రీహర్షిని మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఈనెల 14నమరోసారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధిపై సమీక్షనిర్వహిస్తామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ పథకం ద్వారా జిలాలో చిట్టచివరి ఇంటికి కూడా మంచినీరు అందించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి కలగకుండా అధికారులు ప్రత్యేక ప్రణాళికఏర్పాటు చేయాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, గ్రిడ్ జిల్లా పంచాయతీ అధికారులు సమన్వ యంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడా లని మిషన్ భగీరథ నీరు రిపేర్ల పేరుతో నాలుగైదు రోజులు గ్రామాల్లో నీరందడం లేదని నీటి సరఫరా నిలిపివేసే విష యాన్ని గ్రామప్రజలకు ముందే సమాచారం అందజేయాలని అధికారులను కోరారు.

పోడియం ముందు బైఠాయించిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు...

జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు పోడియం నినాదాలు చేస్తూ బైఠాయించారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.9 లక్షల అవినీతి జరిగినా జిల్లా యంత్రాంగం స్పందించడం లేదని కాటారం ఎంపీపీ సమ్మయ్య ఆరోపించారు.

ప్రజా సమస్యలు సమస్యలు ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం కాకుండా మిగిలిపోతున్నాయని ఎప్పుడూ చర్చించిన ఇదే విషయాలు అధికారులు రిపీట్ చేస్తున్నారని జెడ్పిటిసి సభ్యులు ఆరోపించారు.

దీంతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర కల్పించుకొని వైద్యులను నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ సమావేశంలో , జెడ్పి సీఈవో రఘువరన్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, చిట్యాల, టేకుమట్ల , రేగొండ, మొగుళ్లపల్లి జెడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, సాయిని విజయ ముత్యం, జోరుక సదయ్య, మహాదేవపూర్, ముత్తారం జెడ్పిటిసిలు గుడాల అరుణ లింగం మల్ల శారద దుర్గయ్య, టేకుమట్ల, మలహర్, కాటారం, మహాదేవపూర్ ఎంపీపీలు రెడ్డి మల్లారెడ్డి, మలహల్‌రావు, పంతకాని సమ్మయ్య, రాణిబాయి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయభాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పురుషోత్తం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీపీఓ ఆశాలత, ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్రెచ్ ఏర్పాటుకు వినతి



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణిఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న చంటి పిల్లలున్న మహిళాసిబ్బంది కోసం క్రెచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)ఆధ్వర్యంలో శుక్రవారం హాస్పటల్ సూపరింటెండెంట్ ద్వారా డైరెక్టర్లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల చంటి పిల్లల సంరక్షణ కేంద్రం(క్రెచ్) ఏర్పాటు చేయాలని సింగరేణి డైరెక్టర్ పాకి మహిళా ఉద్యోగస్తులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారి హాస్పిటల్ సూపరింటెండెంట్‌కి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ఏర్పాటుతోపాటు దాన్ని చూసుకోవడం కోసం ఒక వ్యక్తిని కూడా నియమించే బాధ్యత పరిశ్రమ యజమాన్యంపై ఉందన్నారు. మెటర్నటీ లీవు అమెండ్మెంట్ యాక్ట్ 2017 ప్రకారం 50 మంది మహిళలు కానీ అంతకంటే ఎక్కువ మంది ఒక ప్రదేశంలో పని చేసే పరిస్థితి ఉన్నప్పుడు వారి పిల్లల సంరక్షణ కోసం ఒక రూము ఏర్పాటు చేసి అందులో ఒక ఆయాను పిల్లల సంరక్షణార్థం ఏర్పాటు చేయాలని, వారికి భోజన వసతులు కల్పించాలని చట్టంలో పొందుపరిచినప్పటికీ సింగరేణిలో ఈ చట్టం గురించి అవగాహన గాని, ఏర్పాట్లు గాని లేకపోవడం వల్ల భూపాలపల్లి ఏరియాహాస్పిటల్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తీవ్రఅసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రెచ్ సెంటర్‌ల ఏర్పాటు కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ప్రధానంగా జీఎం కార్యాలయాలు, హెడ్‌ఆఫీస్, హాస్పిటల్స్, ఏరియా వర్క్‌షాప్ డిపార్ట్మెంట్లలో పర్మనెంట్ , కాంట్రాక్టుమహిళా ఉద్యోగస్తులతోసంతకాలు చేయించి వినతిపత్రాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈకార్యక్రమంలో శేషారత్నం, శ్వేత, రేవతి, షాహనా, భాను, కుమారి, ప్రి యాంక వామన్ రావు, సిహెచ్.రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో డ్రైవర్ల నిరసన



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కన్వియన్స్ డ్రైవర్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య మాట్లాడుతూ శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు కన్వేయన్స్ డ్రైవర్ హుస్సేన్ అనే కార్మికున్ని అకారణంగా విధుల నుంచి యాజమాన్యం తొలగించడాన్ని నిరసిస్తూ భూపాలపల్లి ఏరియాలోని ఏరియా ఆసుపత్రి, జియం ఆఫీసులలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లు నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలిపడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కన్వేయన్స్ డ్రైవర్లకు పని భద్రత లేకుండా పోయిందని, ఆ దిశగా యాజమాన్యం చర్యలు తీసుకోవడం విఫలమైందని, దానివల్ల ఎన్నోఏళ్లుగా సింగరేణిలో నైపుణ్యం కలిగిన డ్రైవర్లుగా కొనసాగుతున్న తరుణంలో వారిని తీసివేయడంవల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ చర్యలు సంస్థలు పునరావతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నైపుణ్యం కలిగిన డ్రైవర్లను ఇంటిపనులు, వ్యక్తిగత అవసరాలకు తిప్పుతూ ఆ లెక్కలను ఆఫీస్ లెక్కల్లో రాయలని వేధింపులకు గురి చేయడం అధికారులకు పరిపాటి అయిపోయిందని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారుల ఒత్తిడిలకు తలొగ్గకపోతే ఈ రకమైన చర్యలకు పాల్పడతారా అని యాజమాన్యాన్ని నిలదీశారు. ఇటువంటి ఘటనలు పురావతం కాకుండా యాజమాన్యం చర్యలు తీసుకోకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని, హుస్సేన్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆ కార్మికునికి అండగా పోరాటాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు.

గిరిజన గ్రామాలకు గిరివికాస్ అమలు చేయాలి : పుట్ట మధు



నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని ఐదు మండలల్లోని గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి సహకారం అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్‌కు మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా యువనాయకులు జక్కు రాకేష్‌లు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయంలో కొమురం భీంవిగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం పీవోను కలిసి ఈ ప్రాంతంలోని గిరిజనుల పరిస్థితులను వివరించారు. జిల్లాల విభజన తర్వాత భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మాడా కార్యాలయ పరిధిలోని ఐదుమండలాల్లోని గిరిజనుల సంక్షేమం, అభివద్ధిపై ప్రత్యేక దష్టిసారించాలని ఆయన కోరారు. 8 ఏళ్లుగా మాడా కార్యాలయం మూసివేయడంతో 25 గిరిజన గ్రామాల గిరిజనులకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ అభివద్ధి ఫలాలు అందడంలేదని వివరించారు. మాడా పరిధిలోని 25 గిరిజన గ్రామాలకు గిరి వికాస్ పథకం ద్వారా 500 బోర్‌వెల్ మంజూరీ చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అలాగే ఏడు సంవత్సరాల నుంచి ఈ గిరిజన గ్రామాల్లో ట్రైకార్ ద్వారా ఎటువంటి వ్యక్తిగత రుణాలు మంజూరీ కావడం లేదని, గిరిజన ప్రజలకు అభివద్ధి కోసం 200 ల వ్యక్తిగత రుణాలు ట్రైకార్ ద్వారా మంజూరీ చేయాలన్నారు.

అదే విధంగా గిరిజన గ్రామాల అభివద్ధికై ఐటీడీఏ నిధుల ద్వారా నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలలో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరీకి కషి చేయాలని కోరారు. గిరిజనుల అభివద్ధి, సంక్షేమం విషయంలో పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందించి కోరారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్ కోరారు. మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో శుక్రవారం సందర్శించి మాట్లాడారు. 18 ఏళ్లనిండిన ప్రతీ ఒక్కరు ఆధార్‌కార్డు తీసుకెళ్లి కంటి పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని, అర్హులకు వెంటనే కంటిఅద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం తెలంగాణ క్రీడాప్రాంగణస్థలాన్ని పరిశీలించి నర్సరీని సందర్శించి పంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఈజీఎస్ ఏపీవో రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లోకుల పోచం, వనసేవక్‌లకు పలు సూచనలు చేశారు.

పీచర గ్రామ పరిసరాల్లో అక్రమ మొరం దందా

చోద్యం చూస్తున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు

ప్రజా ప్రతినిధుల అండతోనే లక్షలు అర్జిస్తున్న అక్రమార్కులు



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర గ్రామ పరిసరం గౌరెల్లి రిజర్వాయర్ నుండి వచ్చేకాలువ వేలేరు-పీచర మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాల నుండి జోరుగా అక్రమ మొరం దందా జరుగుతున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చోద్యం చూస్తున్న పరిస్థితి ఉంది. అక్రమమొరం దందా వెనుక బడా ప్రజాప్రతినిధుల అండ ఉన్నట్లు అందుకే మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారుల పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్న పరి స్థితి ఉండడంతో అక్రమ మొరం దందా వ్యాపారం జోరుగా జరుగుతుందని ప్రజల మధ్య జోరుగా ప్రచారం జరుగుతుంది. అక్రమ వ్యాపారులు లక్షలు అర్జిస్తున్న పరిస్థితి. అక్రమ మొరం దందాకు పాల్పడుతున్న వ్యక్తులు పట్టుబడినప్పుడు అధికారులు కఠినచర్యలు తీసుకొనక పోవడంతో పీచర గ్రామ పరిధితో పాటు మండలవ్యాప్తంగా అక్రమ మొరందందా వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. శుక్రవారం మధ్యాహ్నం అక్రమ మొరం దందా యథేచ్ఛగా జరుగుతున్న పరిస్థితి ఉంది. అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణం. 2021 మేలో లోక్యతండా గ్రామ శివారు ప్రభుత్వభూమిలో అక్రమ మొరం దందా కవరేజికి వెళ్లిన మీడియా పై దాడిచేసిన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. అప్పుడు అక్రమ మొరం దందాకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోక పోవడం అక్రమమొరం దందాకు పాల్పడే వారికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. అభివృద్ధి పనుల పేరిట, ఇండ్ల నిర్మాణం కోసం ఎటువంటి అనుమతులు లేకుండా లక్షల విలువ చేసే మొరాన్ని తరలిస్తున్న పరిస్థితి ఉంది. ఇంటినిర్మాణాలకు అభివద్ధి పనులకు కూడా మొరం తవ్వకాలకు కాంట్రాక్టర్లు మైనింగ్, రెవెన్యూ అనుమతులు తీసుకోవాలని నిబంధనలు తెలుపుతున్నాయి. ఇప్పటికైనా పీచర, లోక్యతండ గ్రామ పరిధితో పాటు మండలవ్యాప్తంగా అధికారులు పర్యవేక్షణ చేసి అక్రమ మొరం దందాకు పాల్పడుతున్న, పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకొని, మండల వ్యాప్తంగా అక్రమ మొరం దందా పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యతతోపాటు. అక్రమార్కులకు బడా నాయకుల అండదండలు ఉన్నా కఠినచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు మండల ప్రజలు అంటున్నారు.

ప్రభుత్వ పనులకు ఇసుకను అనుమతించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-కాటారం

ప్రభుత్వ పరంగా నిర్మించే సిసిరోడ్ల నిర్మాణం, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, సైడ్ డ్రైనేజీ లకు ఇసుక అనుమతి ఇవ్వాలని కాటారం మండల పరిషత్‌అధ్యక్షులు పంతకానిసమ్మయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్‌కు లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. గతంలో తహశీల్దార్ నుంచి అనుమతి పత్రాలు మంజూరు చేయగా తాజాగా ఆర్డిఓ నుంచి అనుమతి తీసుకోవాలని తహసిల్దార్ చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక అవసరాలకు వాగులు, మానేరు నుంచి ఇసుకను తీసుకొని ప్రభుత్వ నిర్మాణాలకు ఉపయోగించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని ఎంపీపీ సమ్మయ్యతోపాటు కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నస్తూర్‌పల్లి ఉపసర్పంచ్ ఐత వినయ్, మాచెర్ల రాజు, సింగిరెడ్డి మధుకర్, శ్రీనివాస్, సమ్మయ్య గౌడ్, సందీప్ కోరారు.

అనుమానితుల సమాచారం ఇవ్వండి

నవతెలంగాణ-మహదేవపూర్

గ్రామంలో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల సమాచారం పోలీసులకు అందజేయాలని సీఐ కిరణ్, ఎస్ఐ అరుణ్‌లు అన్నారు. శుక్రవారం మహదేవపూర్ సిఐ కిరణ్ ఆధ్వర్యంలో పలిమెల మండలంలోని బూరుగూడెంలో శుక్రవారం కార్డన్‌నిర్వహించారు. గ్రామంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో అనుమానంగా ఎవరైనా కనబడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తూ మావోయిస్టులకు ఏవిధమైనా సహాయం చేయకూడదని హెచ్చరించారు. మావోయిస్టుల మాటలకు ఆకర్షణ చెందకూడదని, వారందరూ చట్ట విద్రోహులని చెప్పడం జరిగింది. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక ఉద్యోగాల నోటిఫికేషన్లను వెలువరించినదనీ, అర్హత కలిగిన ఉద్యాగాలకు అప్లై చేసుకోవాలని సూచించారు. యువతకు మంచి భవిష్యత్తు ఉన్నదని చెడు మార్గాలవైపు వెళ్ళరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.



రాజకీయ లబ్ధి కోసమే నిరాధారమైన ఆరోపణలు : కీర్తిరెడ్డి




నవతెలంగాణ-భూపాలపల్లి

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు నిరాధారమైన ఆరోపణలు చేసుకుంటున్నారని, పోలీసులు అమలు చేసిన 144 సెక్షన్‌తో చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒకరిపై ఒకరు టమాటాలు, కోడిగుడ్లు విసిరి వేయడం రాళ్లు రువ్వుకోవడం, ఫ్లెక్సీలు కటౌట్లు చించేయడం లాంటి దుర్మార్గపు పనుల ను ప్రజలు కళ్ళారా చూస్తున్నారన్నారు.ఒకరిపై ఒకరు మాటల యుద్ధం తో పోలీసులు ఇప్పుడు భూపాలపల్లిలో 144 సెక్షన్ అమలు చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పోలీసు యంత్రాంగం ఇరువర్గాల వద్ద ఆధారాలు సేకరించి వారిని కోర్టుకు అప్పగించాలని అప్పటివరకువారిని ప్రజల్లో తిరగ కుండా ఇంటికే పరిమితం చేయాలని 144 సెక్షన్ నిషేధించాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి బట్టురవి, అర్బన్ ప్ర ధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు తోట ఓదెలు, సుధాకర్, జోగుల కుమారు, గాలిఫ్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి సత్తి రెడ్డి, గట్టయ్య , బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, రఘుపతి , తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







దేవునిగుట్ట జాతర జయప్రదం చేయండి

దేవస్థాన కమిటీ అధ్యక్షులు : అశోక్, ఉపాధ్యక్షులు మధు



నవతెలంగాణ-ములుగు

ఈనెల 6,7న ములుగు మండలంలోని కొత్తూరు శివారులో గల దేవునిగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవస్థానం కమిటీ అధ్యక్షులు ఇండ్ల అశోక్, ఉపాధ్యక్షులు బండి మధులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 6న స్వామి వారి కళ్యాణోత్సవం, 7న పూర్ణహిత హోమ కార్యక్రమాలు, మొక్కులు సమర్పించుట, గుడిచుట్టూ బండ్లు తిరగడం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యార్థులు ఆరోగ్యం పై దృష్టి సారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని కొమ్మనపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్యతో కలిసి విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని విద్యార్థులు ఉదయమే ఐదు గంటలకు నిద్రలేచి గ్లాస్ వేడినీరు తాగి వాకింగ్ ఎక్సర్సైజులు చేసి శరీరాన్ని కాపాడుకోవాలని, పరిశుభ్రంగా ఉంటూ విద్యార్థులు చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ కుమార్, పీఎంవో విజయ్ కృష్ణ, ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్ నీలా తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య



నవతెలంగాణ-ములుగు

60 సంవత్సరాల పైడిన వారు కంటి వెలుగు ఉచిత క్యాంపు ద్వారా కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. డాక్టర్ అప్పయ్య జిల్లాలోని పత్తిపల్లి, దేవగిరిపట్నం కంటి వెలుగు శిబిరాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా కంటి వెలుగు శిబిరానికి వచ్చిన వారికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,60 సంవత్సరముల పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, దూరపు, దగ్గర చూపు ఉన్నవారికి కంటి అద్దాలు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని పేర్కొన్నారు. కంటికి సంబంధించిన ఇతర దోషాలు ఏవైనా ఉన్నట్లయితే కంటి ఆసుపత్రికి సిఫారస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, నవ్య శ్రీ, ఆప్తోమెట్రిస్టులు సింధుజ, వినయ్, ఎంపీటీసీ సునావత్ మహేష్, సర్పంచ్ గద్దల రేణుక, ఉప సర్పంచ్ మాదారపు వెంగళరావు, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మానుకోట అభివృద్ధికి నిధులు ఇవ్వండి

సీఎంను కోరిన శంకర్ నాయక్




నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట అభివృద్ధికి మరిన్ని నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కేసముద్రంకు ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని, మహబూబాబాద్ మండలం మల్యాలలో హార్టికల్చర్ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. మల్యాల గ్రామంలో 150 ఎకరాల వ్యవసాయ భూములు భవనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ కళాశాల హార్టికల్చర్ కళాశాల ఇచ్చినట్లయితే గిరిజన యువతకు ఆశాజనకంగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని, నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే తాగునీరు,సాగునీరు, విద్యా, రోడ్ల సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు.

ధరలు పెంచి అమ్మితే కఠిన చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారి భూక్యాచత్రునాయక్



నవతెలంగాణ-తొర్రూరు

ఎరువుల దుకాణం యజమానులు అధిక ధరలకు, ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి భూక్య ఛత్రు నాయక్ హెచ్చరించారు. శుక్రవారం తొర్రూరు పట్టణంలోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను, ఆయా షాపుల లైసెన్సులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా అధిక ధరలకు అమ్ముతున్నారని, నిషేధిత పురుగు మందులు అమ్ముతున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తనిఖీలు నిర్వహించామన్నారు. నిషేధిత వస్తువులను ఎవరు అమ్మిన షాపు లైసెన్సు రద్దు చేస్తామని పేర్కొన్నారు. రైతులకు యూరియాను అందుబాటులో ఉంచి ఎరువులను, పురుగుమందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ప్రతి రైతుకు ఆధార్ కార్డు ద్వారా ఈపాస్ మెషిన్‌లో ఎంటర్ చేసిన తరవాతనే రైతులకు యూరియా అందించాల్సిందిగా సూచించారు. మండల కేంద్రంలో వరి సాగు అధికంగా ఉన్నందున సంబంధించిన పురుగుమందులను అందుబాటులో ఉంచి రైతులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవితేజ, భరత్ చంద్ర పాల్గొన్నారు.

ప్రయోగాత్మక బోధనతో శాస్త్రీయ వైఖరి

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-ములుగు/గోవిందరావుపేట

ప్రయోగాత్మక బోధనతో శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి చెందుతాయని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. మండలంలోని అబ్బాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ హనుమకొండ అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి సౌజన్యంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ కాలా అధ్యక్షతన శుక్రవారం సైన్స్ బోధనాభ్యసన పరికరాల కిట్ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూసైన్స్ బోధనా అభ్యసనానికి కృత్యాలు, ప్రయోగాత్మక బోధనాపేసిన విధానమే కీలకం అనీ,ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో సైన్స్ ప్రయోగశాల పరికరాలను అందజేసి పిల్లల్లో విజ్ఞాన శాస్త్రం వైఖరులను పెంపొందించుటకు సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తూడివిద్యాసాగర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ సలహాదారు పాశం సంజీవ రెడ్డిలను సుదర్శన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల అభ్యసనానికి కృషి చేస్తున్న సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ వారిని అభినందించారు.అనంతరం ములుగు వెంకటాపూర్ మండలాలలోని అబ్బాపూర్, మల్లంపల్లి, కోయగూడెం, ములుగు బాలికలు, ములుగు బాలురు, ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దేవగిరిపట్నం, జంగాలపల్లి, నర్సాపురం, వెంకటాపురం, జిల్లా పరిషత్ హై స్కూల్ చల్వాయి, దుంపెల్లి గూడెం, గోవిందరావుపేట గర్ల్స్, గోవిందరావుపేట ప్రభుత్వ మోడల్ స్కూల్, కేజీబీవీ చల్వాయి పాఠశాలలకు సైన్స్ కిట్లను ముఖ్య అతిథి బద్దం సుదర్శన్ రెడ్డి గౌరవ అతిథులు ఎంఈఓ సామల శ్రీనివాస్, సెక్రటరీ విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, సలహాదారులు సంజీవరెడ్డి, హెచ్ఎం సయ్యద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఎల్ల మధుసూదన్, రమేష్, లక్ష్మీ రవీందర్, ఆగయ్య పాల్గొన్నారు.

నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకత్వం బలపడాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకత్వం బలపడాలనితెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే ఆకాంక్షించారు. నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర గృహంలో మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, ఏఐసిసి ఇన్చార్జ్ రోహిత్ చౌదరి, పార్లమెంట్ ఇంచార్జ్ సంబాని చంద్రశేఖర్‌తో కలిసి కాంగ్రెస్ పనితీరుపై తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, సురేష్, శివ కుమార్, కోళ్ల రవి, నూకల ఐలయ్య, చింత జ్యోత్స్న పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ శశాంక వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ,ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలోఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉద్యాన వన శాఖ అధికారి వివరిస్తూ జిల్లాలో 4250 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు లక్ష్యాలు నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అందుకుగాను 4155.44 ఎకరాలకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు పొందగా 3615 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటింప చేసినట్లు వివరించారు. ఇంకను 546.70 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయించవలసి ఉన్నదని అట్టి లక్ష్యాలను మార్చి 15వ తేదీలోగా సాధిస్తామన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలు సాధించుటలో కురవి నరసింహులపేట ముందున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా నిర్దేశించుకున్న విధంగా ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు.అలాగే భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు ఆసక్తి, రైతులు కోరిన విధంగా మొక్కలు సరఫరా చేసేందుకు వ్యవసాయ సంబంధిత శాఖలు ప్రణాళిక రూపొందించుకుని, సిద్ధంగా ఉండాలన్నారు.ఆయిల్ ఫెడ్ సంస్థ ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు తొర్రూరులోని గోపాలపురం వద్ద 80 ఎకరాలు పరిశీలన చేయడం జరిగిందని ప్రభుత్వ అనుమతులు పొందాల్సి ఉందన్నారు.ఆయిల్ ఫామ్ సాగుకు మొక్కలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.యూరియా సరఫరా రైతులకు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉద్యాన, సెరికల్చర్ శాఖ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారులు తిరుపతి రెడ్డి ఉద్యాన శాఖ అధికారులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి....

ప్రభుత్వం చేపట్టే పథకాల నిర్మాణ పనులు నాణ్యత పరంగా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు సిగ్నల్ కాలనీలో నిర్మించిన బస్తి దవఖాన పనులు, అదే కాలనీలోని రైల్వే ట్రాక్ ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డ్‌ను, పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద నిర్మిస్తున్న వెజ్ అండ్ నాన్ వెజ్ మోడల్ మార్కెట్ పనులను మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి కలెక్టర్ సందర్శించి పర్యవేక్షించారు. ముందుగా సిగ్నల్ కాలనీలో 11 లక్షలతో పునరుద్ధరణ పనులతో నిర్మించిన బస్తి దవాఖాన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలిస్తూ సింక్, మరుగుదొడ్ల బేసిన్‌లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన చేశారు. కిటికీలకు అల్యూమినియం మెష్‌డోర్స్ ఏర్పాటు చేయించాలన్నారు. డిస్ప్లే బోర్డ్స్ ఏర్పాటు చేయించాలన్నారు. అనంతరం అదే కాలనీలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించి పరిశీలించారు. గాంధీనగర్ వద్ద కూడా మరో డంపింగ్ యార్డ్ ఉన్నదని నిర్వహణ తీరు సక్రమంగా చేపట్టాలన్నారు.చెత్తను చదును చేసే డోజర్స్ కొనుగోలు చేయాలని, చెత్త విక్రయించుకునే వారికి మెప్మా సిబ్బంది గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. తద్వారా వారికి కావలసిన వస్తువులను సేకరించుకొని తీసుకెళ్లారని చెత్త తగ్గే అవకాశం ఉంటుందన్నారు. మిగిలిన చెత్తను డోజర్ ద్వారా ఎప్పటికప్పుడు చదును చేయాలన్నారు. అందుకు కావాల్సిన , అవసరమైన వాహనాలను కొనుగోలు చేయాలన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, మున్సిపల్ ప్రసన్న రాణి, డిఈ ఉపేందర్, 26వ వార్డు కౌన్సిలర్ దేలాగర్ స్వాతిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

ఎమ్మెల్యే మాట నిలబెట్టుకోవాలి - పేదలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు - సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

అర్హులైన పేదలందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. తమ్మడపల్లి జి గ్రామానికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ ఎదుట ధర్నా నిర్వహించి ఉప తాసిల్దార్ రామారావు వినతి పత్రాన్ని అందజేశారు. మాట్లాడుతూ గతంలో తమ్మడపల్లి గ్రామానికి స్టేషన్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వచ్చిన సందర్భంగా గ్రామానికి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. సర్పంచ్ ఎలక్షన్‌లప్పుడు 500 ఇస్తానని హామీ, ఎంపీటీసీ ఎలక్షన్లప్పుడు 500 ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నిరుపేదలైన కుటుంబాలను గుర్తించి అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు కూడా పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా కుంటి సాకుతో కాలం ఎల్లదీస్తున్నారని అన్నారు. ఇటీవల కాలంలో తమ్మడపల్లి జి గ్రామానికి ఎమ్మెల్యే వచ్చినప్పుడు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి అడగగా, నా దగ్గర ఏమీ లేదు తాసిల్దార్ భూమి కేటాయించకపోవడం వల్ల లేట్ అవుతుందని చెప్పడం జరిగిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎవరి వల్ల లేట్ అవుతుందో అధికారులా ఇంకా..? ఎవరా..? తెలియజేయాలని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన పక్షంలో రానున్న రోజుల్లో దఫల వారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి ఆహ్వానం



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండల కేంద్రంలోశ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్స వం ఈ నెల 13, 14న జరగబోయే కళ్యాణానికి శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, నియోజకవర్గ వర్క్ కమిటీ చైర్మన్ నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, గండి యాదగిరి, ఎడ్ల రాజులను మండల కేంద్రంలోని మాదిగ కుల పెద్ద మనుషులను కలసి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు.

నేడు ములుగు పట్టణంలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-ములుగు

ములుగు విద్యుత్ సబ్ స్టేషన్, పతిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్‌కి అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సాయి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 2వ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో ఈ అంతరాయం కలుగుతుందని వెల్లడించారు. ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ ఉండదని, ములుగులోని జీవంతరావుపల్లి రోడ్డులోగల రైస్‌మిల్లు, పాల్సాబ్‌పల్లి, రంగారావుపల్లి, పోలీస్‌స్టేషన్, రామాలయం, గొల్లవాడ ఏరియాతోపాటు పత్తిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని జగ్గన్నపేట ఫీడర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సర్వర్



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాకేంద్రంలో సామాజిక న్యాయ వేదిక మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ శుక్రవారం మహమ్మద్ సర్వర్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా సర్వర్ మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం సామాజిక న్యాయం కొరకు నిరంతరం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముస్లింల హక్కులకొరకు పాటుపడుతానని నాకు ఈ పదవిని కల్పించిన ఉస్మాన్‌కి ధన్యవాదములు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పద్మశాలీ సంఘం ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రానికి చెందిన చిలకమారి సమ్మయ్య పెద్ద కుమారుడు వెంకటేష్ కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాపడి చికిత్స పొందుతూ ఇటీవలే మృతి చెందగా శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం తరపున మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకమారు ఉప్పలయ్య, చిలకమారి వెంకటేశ్వర్లు, చిదురాల ఎల్లయ్య, కాటబత్తిని రమేష్, చిలుకమారి సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కర్లపల్లిలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక్క రోజు ప్రాజెక్ట్ అధికారిగా, డిప్యూటి డైరెక్టర్‌గా,అసిస్టెంట్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా, డిప్యూటీ డీఓగా, ఏసిఎంఓగా, ఎంఈఓగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రీనివాస్, 4వతరగతి ఉద్యోగులుగా విధులు సక్రమంగా నిర్వహించారు.భోజన అనంతరం సమావేశంలో తమ తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు ఉపాధ్యాయులుగా ఒక్కరోజులోనే ఎంతో గొప్ప అనుభూతి పొందామని విద్యార్థులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 10వతరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై గొప్పస్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ స్వాతి, న్యాయనిర్ణేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ఏజెన్సీలో ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పర్యటన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతమైన బంధాల గ్రామపంచాయతీలోని బొల్లెపల్లి, పూసాపూర్ బంధాల అల్లిగూడెం ఏజెన్సీ ఆదివాసి గూడాలను శుక్రవారం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పర్యటించారు. బొల్లెపల్లి గ్రామంలో సమ్మయ్యకుంట మత్తడి పనులను స్థానిక సర్పంచ్ ఊకే మోహన్ రావుతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మత్తడి పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని, వర్షాకాలం వస్తే రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని, ఐబిడిఈ సదయ్యకు సూచించారు. పోచాపూర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అంతరం మినీ గురుకులం పాఠశాలను సందర్శించి పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి భవిష్యత్తులో ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు.ఏజెన్సీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఏజెన్సీలో విధులు నిర్వహించే ఉద్యోగులు సమయ పాలన పాటించి, సక్రమ విధులు నిర్వహించి, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల సర్పంచ్ ఊకే మౌనిక నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదరకోళ్ల తిరుపతి, ముత్తయ్య, దుర్గ, ఆజాద్, మధు, మల్లయ్య,హరినాథ్, పవన్, కృష్ణ, సాహెబ్, చలపతి రావు,పొట్టయ్య, రాంబాబు పాల్గొన్నారు.

పట్టు రైతులకు అధిక లాభాలు : కె.ఆర్.లత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పట్టు పంటలను సాగు చేసే రైతులు అధిక లాభాలు పొందుతున్నారని జిల్లా ఉద్యాన వన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె.ఆర్.లత అన్నారు. శుక్రవారం స్థానిక పట్టు గూళ్ళ మార్కెట్‌లో పట్టు రైతులకు జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పట్టు రైతులు అధిక దిగుబడులు సాధించి అధిక లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధికారి అనసూయ మాట్లాడుతూ ఇతర పంటల కన్నా పట్టు పంట లాభదాయకంగా ఉంటుందన్నారు. మల్బరీ పంట సాగు చేయడం వల్ల రైతులతో పాటు డీలర్లకు, చేనేత కార్మికులకు, వస్త్రాలయాల వారికి ఆదాయం సమకూరుతుందన్నారు. శాస్త్రవేత్త వినోద్ ప్రకాశ్ యాదవ్ మాట్లాడుతూ పట్టులో పలు రకాల మొక్కలున్నాయని, పట్టుసాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారి వెంకటేశ్వర్లు, టి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంను శుక్రవారం కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెల సాధారణ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో ఆర్డీఓ మధు మోహన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు వి.గంగా భవాని, సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-జనగామడెస్క్

మండలం రామచంద్రగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ నాయిని వాణి-సురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన నవగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, గ్రామప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మహిళల గోస తాకి ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయం

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తిక్



నవతెలంగాణ-ములుగు

మహిళలగొసతాకి బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బోట్ల కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆవరణలో గత రెండు రోజులుగా చేపట్టిన అంగన్వాడి కార్మికుల దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా కమిటీ శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్మికులను ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తిక్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషికి మొదటి గురువుగా మొదటి తల్లిగా పాత్ర పోషించిన అంగన్వాడి కార్మికులను 45 సంవత్సరాలుగా పనిచేస్తున్న కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సిగ్గుచేటని అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని కార్తీక్ హెచ్చరించారు. అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంతవరకు వారి పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్, ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, జన్ను శ్రీకాంత్, మండల అధ్యక్షులు చాగంటి రమేష్ పాల్గొన్నారు.

కుమారస్వామి కుటుంబానికి ప్రవీణ్ పరామర్శ



నవతెలంగాణ-ములుగు

మాజీ ఎంపిపి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి ఇటీవల మృతిచెందగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, జిల్లా ముఖ్య నాయకులు జిల్లా కేంద్రంలోనీ వారి నివాసంలో కుమారస్వామి చిత్ర పటానికి నివాళి అర్పించి అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ప్రాంతం మంచి నాయకుడిని కోల్పోయిందని రాజకీయాల్లో మంచి గుర్తింపు పొందిన నాయకుల్లో ఒకరు కుమారన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్‌రామ్ నాయక్, యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జి కోగిల మహేష్, బైకానీ సాగర్, మాదం సాగర్ పాల్గొన్నారు.

పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి బుజేందర్



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించడంలో నిర్లక్ష్యం కొనసాగుతుందని ఆయన అన్నారు. చరిత్రలో పాలకుర్తికి ప్రత్యేక స్థానం ఉందని, అందుకు తగ్గట్టు అభివృద్ధి పరచడంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులు, స్వరాష్ట్ర పాలకులు ఓకే విధానం అనుసరిస్తున్నారని విమర్శించారు. తక్షణమే పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తక్కువ జనాభా గలిగిన గ్రామాలను మున్సిపాలిటీగా ప్రకటించారని, పాలకుర్తి పై మాత్రం వివక్ష చూపుతున్నారని తెలిపారు. పాలకుర్తిని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంతో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని, పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జీడి సోమయ్య, అనంతోజు రజిత, దుస్స శివప్రసాద్, సారయ్య, సంపత్, సురేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ మండల కేంద్రంలో ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో జెడ్పీ నిధుల నుంచి రూ. 5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నీ వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అన్నారు. నూతన మండలంగా ఏర్పడ్డ తర్వాత అనేక అభివద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలో చిల్పూర్ మండలం ముందంజలో ఉంచేందుకు సమన్వయంతో కషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, ఎల్లమ్మ దేవాలయ కమిటీ గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పగలు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ-జనగామ

పగటిపూట దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు జనగామ డిసిపి సీతారాం తెలిపారు. శుక్రవారం స్థానిక డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులతో చోరీ సొత్తు బంగారం, బైకు, వస్తువులను పోలీసులు ప్రదర్శించారు.అరెస్ట్ అయిన వారిలో సిద్దిపేట జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన మణికొండ విజయ్ కుమార్, రఘునాథ్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడనికి చెందిన సామాను శివ, ములుగు జిల్లా గోవిందరావుపేటకు చెందిన లక్కీమల్ల రవిలు ఉన్నారు. వీరు వద్ద నుండి ఆరు లక్షల 15 వేల రూపాయల విలువ చేసే 100 గ్రాముల బంగారం, 200 వెండి,ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడిన బంగారాన్ని హైదరాబాదులో అమ్మేందుకు జనగామ బస్టాండ్లో బస్సు ఎక్కడానికి వస్తున్న వీరిని స్థానిక క్రిస్టియన్ గేటు వద్ద అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఇండ్లలో నుండి బయటకు వెళ్ళినప్పుడు ఇంటికి తాళం వేయాలని సూచించారు.అనుమానితంగా కనిపించే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ దేవేందర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, ఎస్సైలు శ్రీనివాస్, రఘుపతి, జీనత్, రుక్మాచారి, క్రైమ్ టీం పోలీసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ






నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో ఎమ్మెల్యే తోటి స్నేహితుడు బాణాల అమరేందర్ (60) మరణించగా, శుక్రవారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తన స్నేహితుడైన అమరేందర్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. వీరి వెంట వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు మహాత్మ చారి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలో టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా బచ్చన్నపేట మండలంలో జరగనుందని తెలిపారు. బచ్చన్నపేట మండలంలో కోడవటూరు సిద్దేశ్వర ఆలయంలో పూజల అనంతరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు కొడవటూరు, బండ నాగారం,లక్ష్మాపూర్,బోన కొల్లూరు, కేశిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి మీదుగా పాదయాత్ర కొనసాగుతుంది. ఈ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు, పటణ గ్రామ అధ్యక్షులు, కార్యదర్శిలు, అధికార ప్రతినిధులు, యూత్, కిసాన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ, బీసీ సెల్, మైనార్టీ సెల్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆరె క్షత్రియ జిల్లా అధ్యక్షులుగా రమేష్



నవతెలంగాణ-ములుగు

సామాజిక న్యాయ వేదిక ఆరె క్షత్రియ జిల్లా అధ్యక్షులుగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన రంపీసు రమేష్ (చంటి)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా సమావేశానికి జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ఆరె క్షత్రియుల జిల్లా అధ్యక్షులుగా రంపీసు రమేష్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆరే కులస్తుల నుసంఘటిత పరిచి కుల బలోపేతానికి కుల హక్కుల కొరకు పోరాడుతానని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్టేటి రమేష్, మల్లయ్య, శ్రీధర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర ఎస్ఐగా రాజు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-పెద్దవంగర

మండల నూతన ఎస్ఐగా పిల్లల రాజు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన ఎస్ఐ రియాజ్ పాషా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా నియమితులయ్యారు. రాజు గతంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్, తొర్రూర్ రెండవ ఎస్ఐగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, ఇసుక, మద్యం, అక్రమ రవాణా తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కాగా పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు కుమారస్వామి, విజయ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-జనగామ

క్రీడలు మానసిక శారీరక అభివద్ధికి తోడ్పడడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఉపయోగపడతాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన కళాశాల క్రీడాదినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అతిథిగా జనగాం మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జామున పాల్గొని మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు రాబోయే పరీక్షలు బాగా వ్రాయాలని, కళాశాలకు కావాల్సిన వసతులు సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, నరేష్ డిప్యూటీ తహసీల్దార్, కలెక్టరేట్ లైబ్రేరియన్ రంగన్న, అధ్యాపకులు సతి నందిని పటేల్, మహమ్మద్ అఫ్జల్, డాక్టర్ వస్కుల శ్రీనివాస్, డాక్టర్ వరుధిని, డాక్టర్ సవ్వసి శ్రీనివాస్. కాపర్తి శ్రీనివాస్, ప్రియదర్శిని, రేఖ, రజిత, ముక్తదిర్. విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఫైళ్లను సీడీపీఓకు అప్పజెప్పిన తాసీల్దార్

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాల నుండి జూనియర్ అసిస్టెంట్ రవీంద్ర కుమారి బీరువాకు తాళం వేసుకొని, అప్పజెప్పకుండా, (అబ్ స్టాండింగ్) గైరాజరై విధులకు హాజరు కావడం లేదు. ఈ సమాచారాన్ని స్థానిక సిడిపిఓ మల్లేశ్వరి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ మధ్యలో ఆడిట్ ఉండడంతో అధికారులు స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎం.ఆర్.ఐ సాంబయ్య బీరువాలో ఉన్న ఫైళ్లను పంచనామా చేసి తాసిల్దార్ సమక్షంలో సిడిపిఓ మల్లేశ్వరికి అందజేశారు. ఈ ఫైళ్లను సిడిపిఓ మల్లీశ్వరి స్వాధీనం చేసుకున్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలం జెడ్పీహెచ్ఎస్ కోమటిపల్లిలో విద్యార్థులకు సైన్స్ క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వేసిన సైన్సు ముగ్గులు అందరినీ ఆకట్టున్నాయి. ముఖ్యంగా 6వ తరగతి విద్యార్థి ఇస్లావత్ శ్రీధర్ తయారు చేసిన సైన్సు సంబంధిత వర్కింగ్ మోడల్స్ అందరి ప్రశంసలు పొందాయి. 7వ తరగతి విద్యార్థి కె. శ్రీమాన్ నిజజీవితంలో సైన్సు ప్రాముఖ్యత మరియు శాస్త్రజ్ఞుల కృషి గురించి పాట రూపంలో చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య మాట్లాడుతూ మన నిజ జీవితంతో సైన్సుకు విడదీయలేని అనుబంధం ఉన్నదని, కావున విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తద్వారా భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ నీలం యాకయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ రుక్ముద్దీన్ బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవంను చక్కగా నిర్వహించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయ బృందం పి.మల్లయ్య, ఇ.నరేందర్, టి.కళ్యాణ్,డి, నగేష్, ఈ.మధుకర్‌లు విద్యార్థులను సర్పంచ్, హెచ్.యంలను అభినందించారు.

త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్



నవతెలంగాణ-బయ్యారం

రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారించాలని ముందస్తుగా అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ అన్నారు. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సాదాసీదాగా కొనసాగింది. ఈ సమావేశంలో బిందు పాల్గొని మాట్లాడుతూ రాబోయే వేసవిలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా నివారించాలని, ప్రతి రోజూ గ్రామాల్లో నీరు సరఫరా చేయాలని, నీరు లభ్యత లేకపోతే టాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, పాత బోర్లు, బావులు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌కు తగ్గట్లు ప్రతిరోజూ నీటి సరఫరా అయ్యే విధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మౌనిక, ఎంపీడీవో చలపతిరావు, తాహసిల్దార్ రమేష్, సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

సర్వేల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదు

లబ్ధిదారులకు న్యాయం చేయాలి - కళ్యాణం లింగం



నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ మూడో విడత ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు సర్వేల పేరిట కాలయాపన చేస్తే సహించేది లేదని ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు కళ్యాణం లింగం అన్నారు. స్థానిక బాణాపురం ఐలమ్మ కాలనీలో ఇండ్ల సాధన కోసం చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 23వ రోజుకు చేరాయి. ఈ దీక్షలను కళ్యాణ లింగం ప్రారంభించి మాట్లాడుతూ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. మూడో విడత ఇందిరమ్మ పథకం ద్వారా పట్టాలిచ్చి స్థలాలు చూపించడం మరిచారని నేటి తెలంగాణ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వాళ్లకు 6 నెలల్లోడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం పేదల పట్ల జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి చిత్త శుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి అర్హులందరికీ డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొన్ని శాంత, కొలిపాక వెంకటలక్ష్మి, ఏనుగుల కమల, తిప్పారపు తులసి, యాదమ్మ, వెంకటేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

తాసీల్దార్ ఎం అశోక్ కుమార్



నవతెలంగాణ-గూడూరు

పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని తాసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలకు హాజరుకాబోతున్న విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గూడూరు తాసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏలాంటి భయం లేకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులంతా పాస్ కావాలని సూచించారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకులు మందుల ప్రవీణ్ పెన్నుల ప్యాడులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మేడ వసంత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు కూలీల వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చంద్ర నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో గల వీరనారి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అధ్యక్షతన సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సన్నాహక సమావేశానికి చందు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని, కనీసం మద్దతు ధరల చట్టం చేస్తానని అమలు చేయలేదన్నారు. ఎరువుల సబ్సిడీని కుదించడం వల్ల రైతాంగానికి ఆహార భద్రతకు తీవ్ర ముప్పు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పనిగంటల విధానాన్ని పెంచి కార్మికులు యూనియన్ పెట్టుకునే అవకాశాన్ని లేకుండా చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకానికి నిధులకు కోతలు పెట్టిందని విమర్శించారు. కనీసం 200 రోజులు పని దినాలు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే నిధులు తగ్గించిందన్నారు. ఈనెల 11న పాలకుర్తిలో సీఐటీయూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సును కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సత్యం, రైతు సంఘం మండల కార్యదర్శి పనికిరా రాజు, ప్రజా సంఘాల మండల నాయకులు శ్రీలత, కే.రమేష్, జి.రాము, కే.స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పట్టుదలతో ముందుకు సాగాలి : ఎంపీపీ



నవతెలంగాణ-పాలకుర్తి

మహిళలు పట్టుదలతో ముందుకు సాగినప్పుడే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషితో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని గూడూరు, పాలకుర్తి, చెన్నూరు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు మంద కొమురయ్య, పుష్కరి పార్వతి రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో డిఆర్‌డిఏ అదనపు ఏపీడి నూరొద్దీన్‌తో కలిసి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో రెండువందల మంది మహిళలు తమ నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళలు 19 రకాల దుస్తులను కుట్టి ప్రదర్శించారు. మహిళలు ఉచిత కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని పెంపొందించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే మంత్రి ఎర్రబెల్లి లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం పాఠశాలలకు అందించే దుస్తులను ఉచిత కుట్టు శిక్షణాలో నేర్చుకున్న మహిళలు సద్వినియోగం చేసుకొని ఆయా పాఠశాలలకు ప్రభుత్వం అందించే దుస్తులను కుట్టి సరఫరా చేసే విధంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈనెల 8న తొర్రూర్‌లో జరిగే జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్టిఫికెట్లతోపాటు ఉచితకుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేస్తారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రతి మహిళ తమ శక్తివంచన లేకుండా కుట్టు శిక్షణ కేంద్రంలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ఇతరులకు,రాబోవు మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులుఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణు, ఏపీఎం రాచకొండ రమణాచారి, సిసిలు వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌ను బలహీన పరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఐసీడీఎస్ రక్షణ కోసం బీజేపీని ప్రతిఘటించాలి - జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ - సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



నవతెలంగాణ-ములుగు

కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టి బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్‌ను బలహీన పరుస్తుందని ఐసిడిఎస్ రక్షణ కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు. అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల ధర్నాను ఉద్దేశించి రాజేందర్ శుక్రవారం మాట్లాడారు. అనంతరం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో 60 శాతం నిధులు తగ్గించి గ్రామీణ ప్రాంత పేదలకు పోషక ఆహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు. నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో నిధులు కోత పెట్టి ఐసిడిఎస్‌ను ప్రైవేట్ సంస్థకు అప్పగించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంగన్వాడి సేవలను గుర్తించినా కానీ, కేంద్ర ప్రభుత్వ మాత్రం అంగన్వాడీల శ్రమను గుర్తించడం లేదని విమర్శించారు. అంగన్వాడీల శ్రమదోపిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించటం ద్వారా మాత్రమే ఐసిడిఎస్ రక్షణ నిలుస్తుందని అన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరల వల్ల ప్రతి అంగన్వాడి టీచర్ లేదా హెల్పర్‌కు ప్రతి సిలిండర్‌పై 500 రూపాయల భారం పడుతుందని ఈ ఆర్థిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్యాస్‌ను ప్రభుత్వమే నేరుగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని మే నెల మొత్తం అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నా వద్దకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా, బోడ నర్సింగం, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు బోట్ల కార్తీక్, ప్రజా సంఘాల జెఏసి నాయకులు ముంజల భిక్షపతి వచ్చి మద్దతు తెలిపారు.కనీస వేతనాలు పెంచడం తోపాటు అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షరాలు కె సరోజన, కార్యదర్శి కె.సమ్మక్క, పద్మ వెంకటరమణ, భాగ్య, జమున, మంజుల, సూరమ్మ పార్వతి, సదాలు,రుక్మిణి, విజయలక్ష్మి, సరిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



పేదల ఆరోగ్యానికి నిధుల కొరత లేదు

ఎంపీ మాలోతు కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణలో పేదల ఆరోగ్య సంరక్షణకు నిధుల కొరత లేదని ఎన్ని నిధులైన ఇవ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో 59 మంది లబ్దిదారులకు 34,85,500 విలువగల చెక్కులను ఎంపీ మాలోతు కవిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జెడ్పీ కో-ఆప్షన్ మహబూబ్ పాషా, పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, బోడ పర్వీరాజ్, వార్డు కౌన్సిలర్ అర్షిఖ రవిష్, సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, పొన్నాల యుగేందర్, పంజాల శ్రీనివాస్, బానోత్ రాము, గుర్రాల సురేష్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ మహాసభకు కవితకు ఆహ్వానం



నవతెలంగాణ-మహబూబాబాద్

మార్చి 5న మానుకోట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ తొలి రాష్ట్ర మహాసభకు హాజరుకావాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవితను ఆహ్వానించినట్లు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజ రవి నాయక్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అధ్యక్షులు తేజవతు రవి నాయక్, ప్రధాన కార్యదర్శి, బానోత్ లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులు లావుడియా రాము నాయక్, జిల్లా కోశాధికారి తేజావత్ ప్రమోద్ నాయక్, బానోత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డ్ కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సర్పంచ్ మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతోనే నూతన మండలంగా ఏర్పడి అభివృద్ధి చెందుతుందన్నారు. మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, చెన్నయ్య, ఉపసర్పంచ్ ఉపేందర్, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ శ్రీరాములు, గండిప్పలయ్య, నాగరాజు, అజయ్, ఉప్పలయ్య, అబ్బాస్, వెంకన్న, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచాన్ని జయించాలంటే చదువే మార్గం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ప్రపంచాన్ని జయించాలంటే కేవలం చదువే మార్గమని ట్రస్మ డివిజన్ ప్రెసిడెంట్ యాకాంతం గౌడ్ అన్నారు. అనంతరం ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులలో భయం పోగొట్టేందుకు భవిష్యత్తులో రాసే కాంపిటీటివ్ ఎగ్జామ్లకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. చాలామంది విద్యార్థుల్లో పరీక్షలు రాసేటప్పుడు భయంతో సూసైడ్ చేసుకునే పరిస్థితి ఉందని, ఆ భయం పోగొట్టేందుకు విద్యార్థులను చైతన్యం చేస్తున్న ఈ టాలెంట్ టెస్ట్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. అదే విధంగా డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటాలతో ముందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ పోరాటాలే కాదు విద్యార్థులు చదువుల్లోనూ ముందుండాలని కోరుకుంటూ ఈరోజు మండల కేంద్రంలో వివేకవర్ధిని పాఠశాల, వివిధ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ నిర్వహిస్తున్నది. నూతన సిలబస్ ఆధారంగా రూపొందించబడిన ప్రశ్నాపత్రం వంద మార్కులతో అన్ని సబ్జెక్టులతో కలిపి మల్టిపుల్ ఛాయిస్ రూపంలో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్ లక్ష్యం కోసం ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు సింహాద్రి, మండల నాయకులు ఉమేష్, ఉమాపతి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని వెలికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా వి. మధురిక, ఎంఈవోగా బి. అంజలి, డీఈవోగా సాయికుమార్, మరి కొందరు విద్యార్థులు ఆయా సబ్జెక్టుల టీచర్లుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్, ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, ఉప సర్పంచ్ దీకొండ యాకన్నలు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని, పేదరికం చదువుకు అడ్డు కాబోదని తెలిపారు. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనుబాబు, వార్డు సభ్యుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఉపాధ్యాయులు జయరాం నర్సిరెడ్డి, అనంతరెడ్డి వసుంధర, కుమారస్వామి, రాజు, షఫీక్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలి

భూక్య రవి నాయక్



నవతెలంగాణ-బయ్యారం

సామాన్య ప్రజల పై అదనపు భారం మోపుతూ పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను దోపిడీ చేస్తున్నాయన్నారు. ప్రజావ్యతిరేక పాలనకు చమరగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెంచిన వంట గ్యాస్ ధరను, పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకు ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోత్ నరేష్ నాయక్, చిరంజీవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలను తగ్గించాలి : ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్

మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట, గంధంపల్లి గ్రామాలలో శుక్రవారం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యి మీద, ఖాళీ వంట గ్యాస్ బండతో మహిళలు వంటచేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రూ410 లు ఉన్న గ్యాస్ బండ ధరను కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో అడ్డు అదుపు లేకుండా కేంద్ర ప్రభుత్వం తమకు ఇష్టం వచ్చిన రీతిలో ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని వేస్తుందని ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క, యాతం భారతమ్మలు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఈడబోయిన సుగుణ, సూరబోయిన సోమక్క, ఎర్రమళ్ళ మంగమ్మ, రావుల వెంకటమ్మ, సెగ్గం సమ్మక్క, పోతుల నిరోషా, దిడ్డి అండమ్మ లక్కం శోభ, ముద్దిచెట్టి లక్ష్మి భూలక్ష్మి, మంగమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



నవతెలంగాణ-దేవరుప్పుల

వీధి కుక్కల దాడిలో 6గొర్రెలు మృతి చెందిన ఘటన జనగామ మండలంలోని నల్లకుంట తండాలో చోటు చేసుకుంది.తండాకు చెందిన అజ్మీరా సోమ్లా గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు.గురువారం ఎప్పటిలాగే గొర్రెలను మేపుకొచ్చి గ్రామంలోని కొట్టంలో ఉంచాగా,రాత్రి నిద్రిస్తున్న సమయంలో కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో 6 గొర్రెలు అక్కడికి అక్కడే మృతి చెందాయని సోమ్లా తెలిపాడు. తమ జీవనాధారం పోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుడున్నాడు.

ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రానికి చెందిన గాజుల యాదగిరి కుమారుడు సతీష్ ఇటీవల అనారోగ్యం బాధపడుతున్న విషయం బీఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన నాయకులు రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసినీ మంజూరు చేయించి ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వీరేందర్, రవి. ఎంపీపీ జొన్నగొని.హరిత సుదర్శన్ గౌడ్,నాయకులు రవీందర్,బాబు,వెంకటేష్,జయపల్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

మంత్రిని కోరిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో ఆర్అండ్‌బి రోడ్లు మరియు వివిధ అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని శుక్రవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్‌లో రోడ్లు, భవనాలు శాసన సభ వ్యవహారాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. గిరిజన నియోజకవర్గంలో ఏజెన్సీ మండలాల్లో వివిధ గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉందన్నారు. చాలా గ్రామాలకు రోడ్లు లేవని డొంకదారులే రహదారిగా ఉన్నాయని, బీడీ రోడ్లు తారు రోడ్లు సిసి రోడ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మర్నేని వెంకన్న, ఎండి.ఖాసీం, నాయిని రంజిత్, తేళ్ల శ్రీను, సూదగని మురళి, లక్ష్మణ్ రావు, ఆవుల వెంకన్న, దుర్గేష్ ఉన్నారు.

హోం మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహ్మద్ అలీనీ హైదరాబాదు స్వగృహంలో జన్మదినం పురస్కరించుకొని గూడూర్ బీఆర్ఎస్ నాయకులు జెడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, గూడూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి : ఎంసీపీఐయూ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని కోరుతూ ప్లే కార్డ్సను ఎంసిపిఐయు, ఏఐసిటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ, మండల సహాయ కార్యదర్శి వెన్ను ఎల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం మూలంగా పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతారని, సంపన్నులకు దోచి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచిందన్నారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలన్నారు. లేనియెడల పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నామాల వెంకన్న, వల్లందాస్ పుష్ప,ఈదురు బుచ్చమ్మ ,వల్లందాస్ ఊర్మిళ, ఎరుపుల మరియమ్మ, బూర ఇందిరా, కొమ్ము సంధ్య, కొంగర పద్మ బర్ల అనసూర్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు చక్కగా విద్యను బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా కందుల రామ్ చరణ్, ప్రధానోపాధ్యాయురాలిగా ఆవుల అనుష వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడిపెద్ది వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి, ఇష్టంతో చదువుకోవాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, కోటేశ్వర్, సురేందర్, శివకుమార్, సోమయ్య, యుగేందర్, గీత, ఆంజనేయులు, అరుణ, కరుణ, రాధాబాయి, రాయాలు పాల్గొన్నారు.

ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మార్కెట్లో పనిచేసే హమాలీ, కూలీ, కార్మికులకు లైసెన్సులపై ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని శివారపు శ్రీధర్ ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మార్కెట్లో పనిచేసే హమాలీ, కూలీ కార్మికులు మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి కోలా అమరలింగేశ్వర రావుకి వినతి పత్రం అందజేశారు. ఐఎఫ్‌టియు ఏరియా కమిటీ అధ్యక్షులు బట్ట మేకల రాజు అధ్యక్షతన జరిగిన సభలో శివారపు శ్రీధర్ మాట్లాడుతూ ఈ మార్కెట్‌ను నమ్ముకుని అనేక మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వారికి సరైనటువంటి వేతనాలు లేవని, బయటి ప్రాంతాలకు చెందిన కార్మికులతో పనిచేయించు కోవడం కారణంగా ఇక్కడున్నటువంటి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మిట్ట గడుపుల వెంకన్న జిలకర బాబు , బండారి వెంకన్న,మాస వెంకన్న, బండి రాజు, దబ్బెట నరసయ్య , సకినాల ఐలయ్య, బాలు,పయ్యావుల అనిల్, బండి రాజు, తురక రాధమ్మ, సాంబలక్ష్మి, కవిత, ఆంగోతు తార, మంజుల, నీలా, కౌసల్య, పద్మ, ధనమ్మ, విజయ, పద్మ, యాకూబ్ పాషా, సంజీవ, కష్ణ, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.





పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాల్సిందే









నవతెలంగాణ-రేగొండ

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి లేదంటే గద్దె దిగాలని నిరసన తెలుపుతూ శుక్రవారం పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై నడిరోడ్డుపై టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కట్టెల పొయ్యి పై వంట చేసి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రేగొండ బిఆర్ఎస్ మహిళలు, కార్యకర్తలు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసి, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ...బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్‌లకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని, కార్పోరేట్ కంపెనీలపై ఉన్న ప్రేమ సామాన్య ప్రజలపై లేదని ఆగ్రహం లవ్యక్తం చేశారు. ప్రతీ రోజు ఏదో ఒక రూపంలో ధరలు పెంచుతూ పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందని అన్నారు. సిలిండర్ ధరలను అమాంతం పెంచి సామాన్య మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను కేంద్ర ప్రభుత్వం దూరం చేస్తుందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించకపోతే బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

కార్యక్రమంలో రేగొండ, గోరికొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, మట్కా సంతోష్, మండల మహిళ అధ్యక్షురాలు సబితా, రైతు జిల్లా కో ఆర్డినేటర్ హింగే మహేందర్,ఎంపీపీ పున్నం లక్ష్మి, జడ్పీటీసీ సాయిని విజయ, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, వైస్ ఎంపీపీ కుందురు ఉమారాని,ఎంపీటీసీ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్ రావు, కొడవటంచ ఆలయ కమిటీ చైర్మన్ మాదాడి అనిత కర్ణాకర్ రెడ్డి,స్థానిక ఎంపీటీసీ మైస సుమలత భిక్షపతి, సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్ రావు, విద్యాసాగర్ రెడ్డి,పున్నం రవి,రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపక భిక్షపతి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గణపురం : గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి. ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి. ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి. మాట్లాడుతూ పేద ప్రజల మీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్. నడిపల్లి మధుసూదన్ రావు, పొట్ల నగేష్, కుమారస్వామి ఎంపిటిసిలు మోటపోతుల శివ శంకర్ గౌడ్, సుధర్మ మలహల్ రావు, చెన్నూరి రమాదేవి మధుకర్, మహిళా అధ్యక్షురాలు రజిత, నాయకులు తాళ్లపల్లి భాస్కరరావు, రత్నం రవి, తిరుపతి, బైరవగాని కుమారస్వామి, గుర్రం తిరుపతి, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, మల్లికార్జున్, మార్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాటారం : కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్య ప్రజల బ్రతుకులు చిన్న బిన్నమవుతున్నాయని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పుట్ట మధు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు కాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతూ కట్టెల పొయ్యి పై వంటా చేసి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా వచ్చినపుట్ట మధుకర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి మాట్లాడుతూ 2014లో 385 రూపాయలు ఉన్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌లధర, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 700 రూపాయల కు పెంచడం పేదలపై మరిన్ని బారాలు మోపడమేనని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి గద్దె దించడం కోసమే కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజలు ఆయనకు మద్దతు గా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, జక్కు రాకేష్, మహిళ మండల అధ్యక్షులు సుజాత,ఎంపిటిసి బండం రాజమణి, సర్పంచ్ రాజమౌళి, రత్నం సౌజన్య, కుడుదల రాజబాబు , అర్జయ్య, నాయిని శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ ఆదేశాలు, మంథని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పిలుపు మేరకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొయ్యూరు ప్రదాన రహదారి పై కేంద్రప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు ఎడాపెడా పెంచుతూ పేద ప్రజల నడ్డి విరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 లో వంట గ్యాస్ రూ 410 ఉండగా ప్రస్తుతం రూ 1155 కు చేరడంతో సామాన్యులు పొయ్యి వెలిగించని దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా కేంద్రం పెంచిన వంట గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగయ్య, కో ఆప్షన్ మెంబర్ ఆయుబ్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ సంపత్, కొడారి బాపు, ముత్తయ్య, బాపు రెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని టేకుమట్ల మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఈ ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగిందన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని లేదంటే గద్దెదిగాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, సర్పంచులు గునిగంటి మహేందర్, నేరెళ్ల శ్రీనివాస్, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, పండుగ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు ఆది సునితరఘు, సంగి రవి , పింగిలి వెంకటేశ్వర రెడ్డి, మండల నాయకులు దొడ్లకోటి, మారం లింగారెడ్డి, తోటగట్టయ్య, బొల్లు సరోత్తం రెడ్డి అబ్బెంగుల రాజయ్య, మారపల్లి రాయకొముర,నిమ్మల స్వామి, రేణికుంట్ల రాజు,మచ్చ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : వంట గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి కేంద్రం పేదల నడ్డి విరుస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతి రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జెడ్పిటిసి సదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మోటే ధర్మారావు, ఎంపీటీసీలు దండ వెంకటేశ్వరరెడ్డి, మంద సుధాకర్ ,రెంటాల రాజేశ్వరి సంపత్, సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని శ్రీహరి గౌడ్, మంగళంపల్లి శ్రీనివాస్, బిసి సెల్ మండల అధ్యక్షులు గోనెల అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,శాఖఅధ్యక్షులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం సిలిండర్ ధరలను మాటిమాటికి పెంచుతూ పేద,మధ్యతరగతి సామాన్యులపై పెనుబారం మోపుతుందని ధరల పెంపును నిరసిస్తూ మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బాడీప్రభుత్వం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలు నిత్యావసర వస్తువులు పొలలోని పరిస్థితి నెలకొందని ప్రభుత్వ పాలన గాడితప్పిందని మాటిమాటికి గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై పెనివారం మోపుతున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వంత పాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతూ ప్రైవేటు సంస్థలను పెంచి పోషిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దుయ్యబట్టారు కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద వీర రెడ్డి ,పిఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,వైస్ చైర్మన్ గణపతి,టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ రాజ్ మొహమ్మద్ టిఆర్ఎస్ కార్యకర్తలు హిళలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్ అధ్యర్యం లో శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచే విధంగా పెంచిన మోడీ ప్రభుత్వం గృహ అవసరాల సిలిండర్ 50 రూపాయలు మరియు కమర్షియల్ సిలిండర్ ధర 350 వరకు పెంచిందని, మోడీ ప్రభుత్వం రాకముందు 400 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం1200 లకు చేరిందని అన్నారు.పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించని యెడల వ్యతిరేకంగా భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, పిఎసిఎస్ చౌటపల్లి చైర్మన్ గొర్రె దేవేందర్, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, ఎంపీటీసీ మాడుగుల రాజు ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, సోషల్ మీడియా అధ్యక్షుడు బొట్ల మధు, మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, దోనికె కొమురయ్య, మట్ట కుమారస్వామి, ఎస్కే మహమ్మద్ అలీబాల్లే వెంకటరాజు, జంగిలి బాబు, నోముల రమేష్, మాజీ మహిళా అధ్యక్షురాలు చెన్నూరు జయ, నాగుల బాబు, బోట్ల శ్రీకాంత్, జంగ వీరమల్లు, అర్షం కుమారస్వామి, కాసర్ల రాములు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మహిళలు, కార్యకర్తలు, అనుబంధ కమిటీలు బూత్ కమిటీ లు పాల్గొన్నారు.

నడికూడ : సామాన్యులపై మళ్ళీ పెనుబారం పడిందని నడికూడ మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి విమర్శించారు. శుక్రవారం నడికుడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, పరకాల శాసనసభ సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో కట్టెలమోపు నెత్తిపై పెట్టుకొచ్చి, కట్టెల పొయ్యి పై వంటలు వండుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వంట గ్యాస్ సిలిండర్లతో, నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. మధ్యతరగతి ప్రజలు బ్రతకడం అగమ్య గోచరంగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, జడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, సమన్వయ సమితి సభ్యులు మండల అధ్యక్షుడు సూదాటి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై ఆర్థిక భారం పెంచుతుందని, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచులు కందగట్ల రవి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, పొడమేకల మమత సంపత్, బొమ్మకంటి సాంబయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, ఎంపిటిసిలు బత్తిని రజని సత్యం, అజ్మీర ఉమా రఘు సింగ్, గడిపే విజయ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద పెరిగిన వంట గ్యాస్ ధరను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాళీ సిలిండర్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ సులోచన సారయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఎనిమిది సంవత్సరాలలో పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలతో పాటు గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందన్నారు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలపై ఎంతో భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముదుసు నరసింహ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, గంధ్రతి భాస్కర్, మాధవి, అజామ్, పసులాది మల్లయ్య, ఈర్ల రాజేందర్, జంగం రాజు, తూర్పాటి సారంగపాణి, కొంగర సుదర్శన్, పత్రి సుభాష్, రాజ పోశాలు భూక్య శంకర్, రాపర్తి శ్రీనివాస్, కళ్యాణ్, మరియా, రాజమౌళి, పిట్ట నగేష్, అంకెశ్వరపు సతీష్, చోటు, హరిబాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : వంట గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే వనక్కి తీసుకోవాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ప్రధాని మోడి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాగసుధ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారాలను వేయడానికే పాలనను సాగిస్తుందన్నారు. 2014కు ముందు వంట గ్యాస్ ధర రూ.450 ఉండగా నేడు రూ.1175కు పెంచేసిందన్నారు. 19 కిలోల కమర్షియల్ సిలెండర్‌పై రూ.350 పెంచగా గృహాల్లో (డెమోస్టిక్) ఉపయోగించే సిలెండర్‌పై రూ.50 పెంచి తీరని భారం వేసిందని తెలిపారు. దేశా వ్యాప్తంగా యేడాదికి రూ.18వేల కోట్ల భారం పేద, సామాన్య ప్రజలపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ప్రజల జేబుల కొట్టి ఆదానీ, అంబానీలకు ఖజానా అంతా కట్టబెడుతుందని విమర్శించారు.వెంటనే పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజాగ్రాహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) డివిజన్ కమిటీ సభ్యులు జన్ను జమున, భవాని, ప్రియాకం, అరుణ, మణెమ్మ పద్మ మల్లేష్, స్వామి, వెంకటయ్య, అజయ్, అనిల్, శారద, అప్సర, కోమల, లక్ష్మీ, మాధవి, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : కేంద్రప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎంసీపిఐ(యు) మండల కార్యదర్శి యండి.ఇస్మాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తీగరాజుపల్లి ఎన్టీఆర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క పేద ప్రజలు అనేక ఇబ్బందులతో ఉంటూ తినడానికి తిండి లేక జీవిస్తున్న క్రమంలో నిత్యవసర వస్తువుల ధరలను గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజలపై మోయలేని భారం మోపిన కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనే రామచందర్, రౌతుశ్రీను, ఎనబోతుల సాంబయ్య,రమేష్,జితేందర్, రవి,తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ,బిజెపి అధికారంలోకి రాకముందు 400 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు 1200 వరకు చేరిందని, అంచలంచలుగా గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్య నిరుపేద ప్రజలు గ్యాస్ వినియోగించుకోలేక వంట చెరుకుపై ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చిందని. అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని తక్షణమే గ్యాస్ పై పెంచిన అధిక మొత్తాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు మహిళలు ఖాళీ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కడారి రాజు, సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు తంగేళ్ల ప్రవీణ్, కుమార్, ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్, మండల అధ్యక్షులు సాతూరి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, కార్యదర్శి జూపాక జడ్సన్ ,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు రైతు సమితి కో ఆర్డినేటర్లు వివిధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, మదన్మోహన్ రావ్, గుండా ప్రతాపరెడ్డి, అల్లకొండ రాజు, సాతూరి చంద్రమౌళి, ప్రదీప్ కుమార్, ప్రేమ్ సాగర్ రావు, సమ్మయ్య ,కొమురయ్య,. కోమల. రాజేశ్వరరావు, దేవేందర్ రావు, ప్రతాప్, జంగం రాజు, వెంకన్న, భద్రయ్య శ్రీనివాస్ కార్యకర్తలు యూత్ నాయకులు చిట్టి గౌడ్ పంచనగిరి స్వామి శ్రవణ్ ప్రవీణ్ నవీన్ భాస్కర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ అన్నారు.కాజీపేట మండలం పరిధిలోని 44, 45, 46, 64 డివిజన్లోని బిఆర్ఎస్ పార్టీ నేతలు మడికొండ చౌరస్తాలో గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ హాజరై మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు వెళ్తున్నారు, పేద ప్రజలపై భారాన్ని మోపుతూ పేద మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ హటావో దేశ్‌కో బచావో నినాదంతో నిరసన తెలపడం జరిగిందన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 64 వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్, 46వ డివిజన్ అధ్యక్షుడు బోల్లికొండ వినోద్ కుమార్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, నాయకులు బొందుగుల వేణు,సురేష్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : గ్యాస్ బండ ధర పెంపుదలతో సామాన్యులు ఉరి వేసుకునే పరిస్థితి వచ్చిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై రూ.50ల పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ చౌరస్తాలో శుక్రవారం గ్యాస్ బండకు తాడును వేలడ తీసి కేంద్ర ప్రభుత్వనికి పాడెకట్టి పాడే మీద గ్యాస్ బండను ఉంచి మహిళలతో కలిసి ఊరేగించి వినూత్న రీతిలో నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో అన్ని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని కొనే పరిస్థితిలో పేదలు లేరని మండిపడ్డారు. 410 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను పెంచుకుంటూ 11 75 రూపాయలకు చేశారని ఆవేదన చెందారు. ధరలు తగ్గించని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాటాలు చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్, మత్వాడ కుమార్, అభిలాష్, సుందర్ ,రవి, రాజు, కష్ణ ,సాయి, రాజు, టిఆర్ఎస్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



























గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసనలు















నవతెలంగాణ-ములుగు

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతూ నిరసిస్తూ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ పిలుపుతో శుక్రవారం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి పైన జెడ్పిటిసి సకినాల భవాని, మండల పార్టీ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డు పై వంట వార్పుతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2 రాష్ట్రాల ఫలితాల అనంతరం వంట గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు పెంచుతూ ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం దేశంలోని యావత్తు అన్ని వర్గాల ప్రజలపై పెను భారం పడుతుందిని ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉంటుంది అని అన్నారు. అంతే కాకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎనిమిదేళ్ల క్రితం 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను ఈరోజు 1150 రూపాయలు వరకు క్రమంగా పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజలకు నడ్డి విరిచేలాగా ఉంది అని అన్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ఇప్పుడు గ్యాస్ ధరను కూడా పెంచి సామాన్య కుటుంబాలు బ్రతకలేని పరిస్థితిలో బిజెపి ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా నమ్మకం చేస్తూ కొంత మంది బడా పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ మరికొన్ని సంస్థలను అంగట్లో సరుకుల వలె అమ్మకం చేస్తూ బిజెపి ప్రభుత్వం దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తుంది అని మండిపడ్డారు. ఒకపక్క రాష్ట్రాల యొక్క రాష్ట్ర ప్రభుత్వాల స్వేచ్ఛను హరిస్తూ పరిపాలన సైతం ఇబ్బందులకు గురి చేస్తూ ఇటు సామాన్య పౌరుల జీవితాలను అటు రాష్ట్ర ప్రభుత్వాలను అనేక రకాలుగా ఇబ్బందులు పేడుతుందని అన్నారు. ఇకనైనా కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్, ప్రభుత్వ పెద్దలు, వారి యొక్క విధానాలు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రాంనాయక్, సర్పంచులు పాప,రామాల్, ఎంపీటీసీలు సమ్మయ్య, ప్రభాకర్, సుజాత రాజు,అత్మ చైర్మన్ చందా చక్రపాణి,యువజన విభాగం అధ్యక్షులు మహేష్, మండల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ అధ్యక్షులు రాం దాసు, సాగర్, రాజా హుస్సేన్, వెంకటేష్, పిఎసిఎస్ డైరెక్టర్ వేల్పురి సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఓదెలు,భాస్కర్,అదిరెడ్డి, లియకత్ అలి,అజార్, ప్రేమ్ సింగ్,గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పాజీ అయిలయ్య,అమర్ సింగ్,కాసిం,గజ్జి నగేష్, వార్డు సభ్యులు నవీన్, లలిత సాగర్, మండలములోని అన్ని గ్రామాల నుండి మాజీ సర్పంచ్‌లు,గ్రామపార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, మహిళలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : కేంద్ర ప్రభుత్వం ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు నరేంద్ర మోడీ ఇచ్చే గౌరవం ఇదేనా ఎంపీపీ రడపాక సుదర్శన్ పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రివర్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేయడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేయడం, పెట్రోల్ ధరలు పెంచడం, కార్మిక వ్యతిరేక చట్టాలు తెర తీయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఇలాంటివి చలవంటు మోడీ ప్రభుత్వం రాకముందు 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఈరోజు 1160ని దాటి 1200లకు చేరుకుంది అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన కానుక, ఈ సిలిండర్ ధరల పెంపు అంటూ కేంద్ర ప్రభుత్వం గాస్ ధరను తగించే వరకు ఇలాంటి నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ 1 జ్యోతి రజిత యాకయ్య, ఎంపీటీసీ 2 ఇల్లందుల స్రవంతి, పాక్స్ వైస్ చైర్మన్ మొగిలి పాక నర్సింగం, రైతు కోఆర్డినేటర్ కన్న సోమశేఖర్ ,మాజీ సర్పంచ్ రెడ్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల్ల రాజు, వార్డు సభ్యులు కుక్కల సారంగపాణి, తాటికాయల నర్సింగం, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ డెస్క్ : పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశానుసారం డాక్టర్ తాటికొండ రాజయ్య సూచనల మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్,దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు, దూసరి గణపతి, ఎంపిటిసిలు తీగల సిద్దు గౌడ్, గోలి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు గండి యాదగిరి,మండల ఉపాధ్యక్షులు జెగ్గం ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బుషిగంపల ఆంజనేయులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, మండల యూత్ అధ్యక్షులు గట్టుగళ్ల శ్రీహరి, ఎడ్ల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గండి చంద్రశేఖర్, ఉప్పల మధు,కొత్తకొండ గంగాధర్, దాసరి నరసింహ, నల్ల రాహుల్, బస్వగాని బాల మల్లేశ్, సెవెళ్లి మధు, దాసరి నరసింహ,నల్ల సుధీర్,షాఢ ఆశిష్, గుగ్గిల్ల శ్రీకాంత్, గండి సుకేశ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బస్వ సావిత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 410 రూపాయలు ఉండే గ్యాస్ ధర 1150 రూపాయలకు పెరగడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దయాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, జిల్లా నాయకులు పళ్ళ సుందర్ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు కోతి ప్రవీణ్, అర్జున్, జోగేశ్వర్, మల్లికార్జున్, అన్నరపు సరూప, శోభ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని దాశరధి ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన ధర్నా చేస్తూ కట్టెల పోయితో వంటలు చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై ఎన్నడు లేని విధంగా పెను భారం మోపుతోంది అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, చెన్నయ్య, సర్పంచ్ మల్లయ్య, 10 గ్రామ పంచాయతీల సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : సామాన్యుల నడ్డి విరిచే విధంగా పెంచిన వంట గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యుల నడ్డివిరిచే విధంగా, పేదలను ఖుంగ దీసే విధంగా సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా వంట గ్యాస్ ధరలను అడ్డు అదుపు లేకుండా పెంచుతున్న కేంద్రంలోని మోది ప్రభుత్వము వైఖరిని ఖండిస్తున్నామని, ధరలను విపరీతంగా పెంచుతూ, సామాన్యులపై టాక్స్‌ల భారం మోపుతూ కొందరు కార్పొరేట్లు అదాని అంబానీలను పెంచి పోషిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల కార్పోరేట్లు కుబేరులు అవుతున్నారని సామాన్యులు నిరుపేదల గుండెల పై గుదిబండలు మోపుతున్నారు అని పేర్కొన్నారు. ఈకేంద్ర ప్రభుత్వ వైఖరిని భారత్ రాష్ట్ర సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి కేంద్రాన్ని గద్దెదించే వరకు పోరాడతామని, సామాన్యులు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో గట్టిగా బుద్ధిచెప్పి ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భారత్ రాష్ట్ర సమితి జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఎంపీటీసీలు శైలజ ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, వజ్జ భద్రయ్య, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబా, సర్పంచ్‌లు ధనసరి కోటమ్మ, ఇర్ప మమత, వాంకుడోత్ జగన్, ఉప సర్పంచ్‌లు వీరబోయిన కవిత, గుంజా వీరస్వామి, సోసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్‌లు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, భారత్ రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, భారత్ రాష్ట్ర సమితి నాయకులు సూరం సుధాకర్ రెడ్డి, కొండ్రెడ్డి సోమిరెడ్డి, జరపుల శ్రీనివాస్, ఏనుగుల ఐలయ్య, బొబ్బిలి కిరణ్, తొట్టి కృష్ణ, బానోత్ మంత్రియ, చాపల వెంకన్న, బానోత్ లక్ష్మణ్ నాయక్, తునికిపాటి నాగేందర్, రేపాకుల వెంకన్న, ధరంసోత్ కిషోర్, మహేశ్, చెరుకుపల్లి నర్సయ్య, చెరుకుపల్లి రవి, హరిరామ్, వీరన్న, గ్రామ కమిటీ అద్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గార్ల : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకుని,పేదలపై భారం తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం సిలిండర్ పై ఇటివల పెంచిన సిలిండర్ 50 రూపాయలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో శుక్రవారం ఖాళీ సిలిండర్‌లు ప్రదర్శిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో అటు ఇంధన ధరలు, ఇటు వంట గ్యాస్ ధరలు హద్దు అదు పులేకుండా పెంచుతూ పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతుందని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రజలు ధరల పెరుగుదలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, బిజెపి ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నూనావత్ జ్యోతి నరసింహ నాయక్, డి.సక్రు, నాయకులు మీగడ శ్రీనివాస్, రావూజీ, యం.రమేష్, వి.వెంకటేశ్వర్లు, పి.లింగయ్య, చంద్రశేఖర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

కొత్తగూడ: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు డిమాండ్ చేశారు. వంటగ్యాస్ పై పెంచిన ధరను తగ్గించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ సిలిండర్, కట్టెలపోయ్యి, ప్లకార్డుల తో నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. సుమారు గంట పాటు వాహనాల రాక పోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తెలంగాణ ప్రభు త్వం అనేక సంక్షేమపథకాలతో మహిళల అభ్యున్నతికి తోడ్పడుతుంటే భారత దేశం లో మహిళల రక్షణకై తోడ్పాటు అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిత్య అవసరాలైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతూ మహిళల నడ్డి విరిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి అనేక ధర్నాలు నిరసనలతో వెనక్కి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించకుంటే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేసిడి శ్రీనివాస్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రూ, ప్రజా ప్రతినిధులు ననుబోతుల స్వప్న లింగన్న, ఈసం కాంతమ్మ స్వామి, అజ్మీరా రజిత రమేష్ నాయక్, బానోత్ సుగుణ కిషన్, బైరబోయిన సదానందం, మోకాళ్ళ సంతోషారాణి వెంకటేష్, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కార్యదర్శి గూగులోత్ సురేష్, నాయకులు దారం స్వామి,పూలయాదగిరి, కొలిపాక సదా నందం, దయ్యాల శ్రీను, నక్క సాంబయ్య, దానం వెంకన్న, పసునూటి సాంబయ్య దానం నారాయణ, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : కేంద్రప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని వలి గొండ-తొర్రూరు ప్రధాన రహదారిని బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారు. రోడ్డుపైనే కట్టెలపొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యం గ్యాస్ ధరలను పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, శ్రీ రామ్ సుధీర్, ముత్తినేని శ్రీనివాస్, జనగామ సత్యనారాయణ, పాకనాటి సోమా రెడ్డి, కనుకుంట్ల వెంకన్న, సలిదండి సుధాకర్, వెంకట్రామయ్య, చింతల భాస్కర్ రావు, దంతాలపల్లి రవి, బండారి వెంకన్న, అంజయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సూరపల్లి సాయికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు నిరసనగా 163 వ జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రాస్తారోకోని ఉద్దేశించి సురపనేని సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తూ ధరలు పెంచుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వంటి ధరలు పెంచుతూ అనునిత్యం ప్రజలలో దోచుకుంటూ కేంద్ర ప్రభుత్వం దేశం కోసం ధర్మం కోసం అంటూ సామాన్యుని రక్తాన్ని తాగుతుంది, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏదో రూపంలో ఇబ్బంది కలగజేస్తూ, అదేవిధంగా రైతులకు నల్ల చట్టాలను ప్రవేశపెట్టి రైతుల పండించిన వరి ధాన్యంలో కొనుగోలు చేయలేక ఎన్నో ఇబ్బందులు పెట్టి రైతులను ఆర్థికంగా దెబ్బతీశారు, తెలంగాణపై చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు. ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో కనీసం 14 సార్లు గ్యాస్ ధరలను పెంచడం సిగ్గుచేటు అంటూ ధ్వజమెత్తారు. గత సంవత్సరం 2022 జూలై లో గ్యాస్ ధరలు పెంచారు. మరో ఆరు నెలలకి నేడు 2023 ఫిబ్రవరి నాటికి మరొక్కసారి గ్యాస్ ధరను పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పాలకులకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలియదని కులం మతం వంటి అంశాలతో ప్రజలను రెచ్చ గొట్టి రాజకీయపదం గడిపేందుకు ప్రయత్నిస్తాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నత కోసం అహర్నిశలు కషి చేస్తు భారత దేశంలోనే ఏకైక నాయకుడు మన సీఎం కేసీఆర్ రైతు రాజు కావాలని కలగన్న నాయకులు రైతు బాంధవుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిల లకావత్ నరసింహ నాయక్,పథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా కన్వీనర్, ఎండి బాబర్ కో ఆప్షన్ మెంబర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, పూర్ణ చందర్, సర్పంచ్ రేగూరి రవీందర్ రెడ్డి, ఈసం సమ్మయ్య ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, రుద్ర బోయిన మల్లేష్ ,గోవిందరావుపేట మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,రైతు సంఘం అధ్యక్షులు రవీందర్ రావు,సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, డి సంజీవ,దూడపాక రాజేందర్ పిఎసిఎస్ డైరెక్టర్,మండల ప్రసార కార్యదర్శి ఓదెల మొండయ్య, బి.సాంబయ్య, బిక్కు, స్వామి, బాలు నాయక్, హేమ, మీటు నాయక్, కుమ్మరి కుంట్ల చిన్న స్వామి, ఆముదాల కుమారస్వామి, బిక్కు,రాజాలు, బి.మంతియా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు యూత్ సభ్యులు సోషల్ మీడియా వారియర్స్ మహిళలు గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తొర్రూరు : సామాన్య ప్రజలు నిత్యం వాడుకునే గ్యాస్ బండ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం గుదిబండగా మార్చిందని జెడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా బి ఆర్ ఎస్ శ్రేణులు స్థానిక బస్టాండ్ సెంటర్లో గ్యాస్ బండతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య పేద ప్రజలపై పెను భారం మోపిన కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, రాష్ట్ర పిఆర్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, తొర్రూర్ మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, కౌన్సిలర్ గుగులోతు శంకర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జలీల్, మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు ధరావత్ జై సింగ్ , బిజ్జాల అనిల్, డోంగరి శంకర్, రాయిశెట్టి వెంకన్న, అల్లం అర్జున్ రాజు, కర్నే నాగరాజు, ఎర్ర సంపత్ ,రాయిశెట్టి ఉపేందర్, ముద్దసాని సురేష్, నరేడ్ల శ్రీపాల్ రెడ్డి, గోసంగి భాస్కర్, మొగిలి మల్లేష్ ,భూపతి, ఆశయ్య గోసంగి భాస్కర్ పల్లె యాకన్న చిట్టి మల్ల మహేష్ ,రాకేష్ మహిళా నాయకులు మాడుగుల పూలమ్మ గోగుల యశోద సుకన్య పల్లె దేవమ్మ, ఆదిలక్ష్మి యూత్, సోషల్ మీడియా నాయకులు తూర్పాటి సాయి ముఖేష్ ,మంగళంపల్లి వినయ్ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం శుక్రవారం రోజున భారత రాష్ట్ర సమితి,కన్నాయిగూడెం మండల పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్ ధర పెరుగినందుకు నిరసనగా మండల కేంద్రలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని లేనియెడల ప్రజల చేతిలో ఓటమితప్పదని పల్లా బుచ్చయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత కావేరి చిన్నికృష్ణ, దుర్గం నారాయణ సర్పంచ్ చింతగుగూడెం,ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మావూరి వెంకయ్య, ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనాయణ,కొంచెర్ల ముట్టయ్య గూరేవుల టౌన్ అధ్యక్షుడు వాసంపెల్లి రాంబాబు.మాజీ ఎంపీటీసీ కావేరి రాంబాబు, తడకల మధుకర్ దేవర సుధాకర్ బుట్టయిగూడెం కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

వెంకటాపూర్ : మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో సిలిండర్ ధరల పెంపుపై మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సిలిండర్లతో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు.అనంతరం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ సిలిండర్ ధరలు పెంపు దారుణమని పేదల కడుపు కొట్టి పెద్దలకు పంచడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ప్రభుత్వం ఉన్నది ప్రజల కోసమా లేక పెద్దల కోసమా ప్రశ్నించారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు నరేంద్ర మోడీ ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేయడం పెట్రోల్ ధరలు పెంచడం కార్మిక వ్యతిరేక చట్టాలకు తెరతీయడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఇలాంటివి చాలా ఉంటూ మోడీ ప్రభుత్వం రాకముందు 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధరఈరోజు 1160 దాటి 1200కు చేరుకుందని మండిపడ్డారు.రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మేక ల మహేందర్, ఎంపీటీసీలు అనిత వీరమల్లు గౌడ్, కుందారపు మధుకర్, పిఎసిఎస్ చైర్మన్లు కాసర్ల కుమార్, డిసిసిబి డైరెక్టర్లు ఎర్రబెల్లి గోపాలరావు, మాడుగుల రమేష్, అధ్య క్షులు గ్రామ కమిటీ నర్ర భద్రయ్య, సాదారమేష్, కొంతం రాజయ్య, కూరెళ్ళ రామా చారి, జ్ఞానేందర్, సామర్ల రాజమౌళి, జనగాం రవీందర్, యువజ న నాయకులు చీకుర్తి మధు యాదవ్, మొలుగూరి మహేందర్, రాజు నాయక్, చంటి భద్రయ్య, సీనియర్ నాయకులు కంది యాదవ రెడ్డి, అనిల్, అజ్మీర ప్రమీల, శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష్య కార్యదర్శులు ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

తాడ్వాయి : పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ములుగు జిల్లా జడ్పీవై చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 163 జాతీయ రహదారి పై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కట్టెల పోయితో వంట వార్పు నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండగలు మల్లయ్యలు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతుండడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. 'ఆదానీ' కోసమే గ్యాస్ ధరలు పెంచారని మండిపడ్డారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 410గా ఉన్న సిలిండర్ ధర నేడు సుమారు మూడు రేట్లు పెరగడం దురదృష్టకరమన్నారు. పేదలకు పెను భారంగా మారిన పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి, పెద్దలకు దోచి పెట్టేందుకు, కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచుతుందని, అయా రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి వంట గ్యాస్ ధరలు పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు దిలావర్ ఖాన్, సర్పంచులు గుర్రం రమా సమ్మిరెడ్డి, గొంది శ్రీధర్, గౌరబోయిన నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రాతి రాజశ్రీ, బండారి చంద్రయ్య, ఎనగందుల బాపిరెడ్డి,నూశెట్టి రమేష్, ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు దేగల సలేందర్, మేడారం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, జాగతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, డైరెక్టర్ కాయితి లింగచారి,నాయకులు పత్తి గోపాల్‌రెడ్డి, చల్ల రజనీకర్ రెడ్డి, పోగు నాగేష్, ఆలేటి ఇంద్రారెడ్డి, బంగారి సాంబయ్య, సయ్యద్ హుస్సేన్, ఆలం శోభారాణి, సామ నాగమ్మ, సల్లూరి లక్ష్మణ్, సిద్దబోయిన వసంతరావు, భూక్య పూర్ణ చందర్, పుల్లూరు రాజు, ఫిడబోయిన సతీష్, గౌరబోయిన రాజబాబు, మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా 163వ జాతీయ రహదారిపై వాహనాలు నిలవడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది. స్థానిక పోలీసులు వచ్చి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నచ్చజెప్పి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని ధర్నాను విరమింప చేశారు.

మంగపేట : బీజేపీ ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ సిలెండర్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్‌లో పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వంట గ్యాస్




















సిలిండర్ ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్రజల రక్తం తాగుతున్న బీజేపీ ప్రభుత్వం ట్యాక్సీల పేరుతో దోచుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్రం వంట గ్యాస్‌ను 5 వందలకు తగ్గించి దేశంలోని పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దర్గం రమణయ్య, గుండెటి రాజయాదవ్, రైతుబంధు జిల్లా సభ్యులు పచ్చ శేషగిరిరావు, మల్లూర్ దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ నూతు లకంటి ముకుందం, కాడబోయిన నరేందర్, అఫ్జల్, తోలెం నర్సింహారావు, మోదుగు బాబు,చల్లగురుగుల తిరుపతి, గాదె శ్రీనివాసచారి, కొమరగిరి కొదండం, మండవ రామకష్ణ, చిట్టీమల్ల సమ్మయ్య, కుంట ఏడుకొండలు, అయూబ్, బచ్చలకూర ప్రసాద్, రాజమల్ల సుకుమార్, కటికనేని సత్యనారాయణ, కోడం సత్యనారాయణ, నిమ్మగడ్డ ప్రవీణ్,ఏకాంతం,నూనె లింగయ్య, అర్జున్, రూప భద్రయ్య, ఈశ్వర్, వెంకటమల్లు, లక్ష్మయ్య, సుగుణ, స్వరూప, రమాదేవి, అనురాధ, సరస్వతి, పద్మ, నరేష్, వెంకటేష్, సందీప్, జగదీష్, విష్ణు, ప్రసాద్, శ్రీనివాస్, గుడివాడ శ్రీ హరి, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై మోయరాన్ని భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం 11 గంటలకు బస్టాండ్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు రామోజీ మాట్లాడుతూ సామాన్య బానులపై పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపుతుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పి టిసి సత్తమ్మ, మాజీ జిసిసి చైర్మన్ గాంధీ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మధుసూదన్, ఎంపీటీసీలు యాకయ్య, విజయలక్ష్మి, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్లగిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచి సంపన్నులకు దోచి పెడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ఆదాని, అంబానీల కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు,ఐలమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ అశోక రెడ్డి, వైస్ చైర్మన్ వేణు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు బస్టాండ్ సెంటర్లో బిజెపి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు శుక్రవారంనిరసన కార్యక్రమం గూడూరు బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు, టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఐలబోయిన సమ్మక్క, కుమారస్వామి, బద్రు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని మండల కేంద్రంలో వరంగల్, ఖమ్మం రాష్ట్ర రహదారిపై శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ సంపేట రామ గౌడ్ మాట్లాడుతూ పేదల నడ్డి విరుస్తూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తే తీరు సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వళ్ళద్రి మల్లరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పెండ్యాల నరేష్, సర్పంచులు అల్లం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనేక్కొండ గ్రామ పరిధిలో క్రషర్ దగ్గర ప్రధాన రోడ్డు నుండి తూర్పు తండా వరకు మెటల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.50 లక్షలు మంజూరు కాగా శుక్రవారం స్థానిక సర్పంచ్ గటికసుష్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుష్మ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోత్ సింగులాల్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు పర్వతగిరి సొసైటీ ఛైర్మెన్ మనోజ్ కుమార్ మరియు మీ సర్పంచ్ గటిక సుష్మ మహేష్ , మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు తూర్పు తండా సర్పంచ్ రవి, నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని పెంచికలపేట గ్రామంలో, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం, ఎంపీపీ మేకల స్వప్న శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్పంచ్ సామల జమున సురేష్ రెడ్డి, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, ఉప సర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్రం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వే, బ్యాంకింగ్, సింగరేణి రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి విమర్శించారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులో శుక్రవారం గుడిసె వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయనపాల్గొని మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చినప్పటినుండి నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివద్ధి పేరుతో ప్రజలను మోసంచేస్తూ ధరల పెంచడంలో నియంత్రణ లేకుండా వ్యవహరించడం సరైనది కాదని మండిపడ్డారు. ఈ దేశ సంపదను ఆదాని, అంబానీ కంపెనీలకు కట్టుబెడుతూ, అభివృద్ధి పేరిట దేశ ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ వ్యవస్థకు ఈ దేశ అస్తిత్వాన్ని, సంపదను తాకట్టు పెడుతూ ఇష్టం వచ్చినట్లుగా పరిపాలన చేయడం సరైనది కాదని అన్నారు. ప్రజాభీష్టం మేరకు పరిపాలన చేయాలని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం పద్ధతి మార్చుకోకుంటే రాబోయే రోజుల్లో సబండ వర్గాలను ఏకం చేసి ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య, మారపల్లి క్రాంతికుమార్, రమ పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ప్రెస్‌క్లబ్ ఆర్థిక చేయూత



నవతెలంగాణ-మట్టెవాడ

అనారోగ్యంతో మరణించిన మండి బజారుకు చెందిన జర్నలిస్టు కుటుంబానికి మేమున్నామనే భరోసాను జర్నలిస్టుల బందం కల్పించింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సియాసి జునూన్ ఉర్దూ రిపోర్టర్ గా పనిచేస్తున్న ఎండి.యూసఫ్‌షరీఫ్, బుధవారం అకస్మాత్తుగా గుండె నొప్పితో పడిపోవడంతో కుటుంబీకులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించరూ చికిత్సపొందుతున్న ఆయన గురువారం చనిపోయాడు. జర్నలిస్టు చనిపోయాడని సమాచారం అందిన వెంటనే గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్ల తో కలిసి జర్నలిస్టుల బందం చనిపోయిన జర్నలిస్టు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున మీడియా బందంతో కలిసి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉర్దూ రిపోర్టర్ షరీఫ్ భార్యకు అందజేశారు. ఏ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ప్రెస్ క్లబ్ దష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ వేణుగోపాల్, ఐజేయు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టదుర్గ ప్రసాద్, ఆడెపు సాగర్, బండి రవి, పెరుమాండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీలో చేతిపంపు ఏర్పాటు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామంలోని దళిత కాలనీ బాసుల దాహార్తి తీర్చడానికి నిర్మించిన బోరు చేతి పంపును శుక్రవారం వార్డు సభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ముల సంతోష్ ప్రారంభించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు కాలనీలో చేతిపంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీవాసులు చేతి పంపును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ బాసాని శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా లక్ష్మినరసింహుడి కళ్యాణం..



నవతెలంగాణ-రేగొండ

భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా పేరుగాంచిన లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏటా పాల్గొన మాసంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం పూజారులు ప్రత్యేక పూజలతో స్వామివారికి ధ్వజారోహణం, గరుడ ముద్దను నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి అశ్వ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి, ఈవో బిల్ల శ్రీనివాస్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణతో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం రంగురంగులపూలతో ప్రత్యేకంగా అలంకరించి తీర్చిదిద్దిన మండపంలో స్వామివారి కల్యాణాన్ని పండితుల మంత్రోత్సవాలు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా జరిపించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, ధర్మకర్తలు గండి తిరుపతి గౌడ్, గంపల లింగయ్య, మోతే రాజేశ్వరరావు, పోగుసుమన్, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జెడ్పిటిసి సాయిని విజయ, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆలయ సిబ్బంది పూజలు భక్తులు హాజరయ్యారు. ఫోటో రైట్ అప్ స్వామివారి కళ్యాణాన్ని జరిపిస్తున్న పూజారులు.

నారిశక్తి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగెం

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ-గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బొజ్జ సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలో వివిధ రంగాలలో మహిళల సాధికారత, అభివద్ధికి కృషి చేసిన మహిళలు, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలకు, విద్యా, వైద్యం, సామాజిక సేవ, సంగీతం, సాహిత్యం, నత్యం, ఆధ్యాత్మికం, పారిశ్రామిక, వ్యాపార, అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళలు,దివ్యాంగులు, అనాథలు, వివిధ ప్రభుత్వ శాఖల్లో, ప్రైవేటు శాఖలో పనిచేస్తున్న మహిళలు, తదితర రంగాలలో రాణిస్తున్నవారి సేవలకు గాను పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు.మార్చి 7వ తేదీలోపు దరఖాస్తులను bsjjkk@gmail.com 8008200870 కు పంపించాలని కోరారు.

వచ్చేనెల మార్చి8 న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాలు అందచేయనుంది. అదే రోజు విద్యార్థిని,విద్యార్థులకు తల్లిదండ్రుల పోషణపై బిడ్డల సామాజిక బాధ్యత అనే అంశంపై చిత్రలేఖన పోటీలు, కవితలు, వ్యాసరచన, వకతము, పాటల పోటీలు, డాన్స్ పోటీలు, కోలాటాల పోటీలు, సంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడింది, పోటీలకు బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాలి

నవతెలంగాణ-శాయంపేట

వన్యప్రాణులను వేటాడి చంపకుండా, భవిష్యత్తు తరాల కోసం వాటిని సంరక్షించాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ అన్నారు. శాయంపేట గ్రామంలోని తాళ్లకుంట చెరువు సమీపంలో బాతుల పెంపకందారులు శుక్రవారం వన్యప్రాణులైన కొంగలను వేటాడడానికి ఉచ్చులు బిగిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఆయన అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పకతిలో తిరిగే వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-ఐనవోలు

మండలానికి చెందిన 53మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.53,06,148ల విలువగల చెక్కులను, అలాగే 19మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులకు రూ.6,98,698 లక్షల చెక్కులను మొత్తం రూ. 60,4148 విలువగల చెక్కులను, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. ఐనవోలు రైతు వేదిక కార్యా ల యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేదప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభు త్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుం దని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతోమంది పేద కుటుంబాలకు పెళ్లిల భారం తగ్గిందని తెలిపారు.

ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గారు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపిపి మార్నేని మధుమతి,వైస్ ఎంపిపి తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, దేవస్థానం మాజీ చైర్మన్లు మునిగాల సమ్మయ్య, వడి చర్ల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, రైతు సంఘం అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, పల్లంకొండ సురేష్, రాఘవు లు,సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఎంపీటీసీ కల్పన మధుకర్,ఎంపీటీసీలు, కార్యకర్తలు,లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు, కోతుల బెడదను అరికట్టడంలో జీడబ్ల్యుఎంసీ విఫలం

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

హనుమకొండ నగరంలో కుక్కలు, విలీన గ్రామాల్లో కోతుల బెడదను అరికట్టడంలో జి డబ్ల్యు ఎంసీ పూర్తిగా విఫలమైందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి విమర్శించారు. హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్ లో శుక్రవారం జరిగిన డివైఎఫ్ఐ సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ కుక్కలు, కోతులు మనుషులపై దాడులు చేస్తున్న పట్టించుకోవడంలేదని, వాటి నియంత్రణ కోసం ప్రతి ఏటా లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తున్నప్పటికీ నియంత్రించడం మాత్రం శూన్యంగా మిగిలిందన్నారు. కాగితాలపైనే నియంత్రణ ఉంటుందని నిధులు మాత్రం నీళ్లలో ఖర్చవుతుంది అన్నారు. నగరంలోని కుమార్ పల్లి, గుండ్ల సింగారం, పెద్దమ్మ గడ్డ, జులైవాడ లాంటి ప్రాంతాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ రాత్రి వేళల్లో ఒంటరిగా వస్తున్న మనుషులపై దాడులు చేస్తున్నాయని, ఉదయం వేళల్లో పనులకు, స్కూళ్లకు వెళ్లే వాళ్ల ఒంటరిగా వెళ్లాలంటే భయపడుతున్నారన్నారు.వీధి కుక్కలకు సర్టిలైజేషన్ చేయాలని సిడిఎంఏ చెబుతున్న పట్టించుకోవడం లేదన్నారు. విలీన గ్రామాల్లో కోతుల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. హైదరాబాదు తరహాసంఘటన హనుమకొండలో జరగకుండా ఉండడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, కుక్కలు కోతుల నుంచి రక్షణ కల్పించాలని, వాటి బెడదను అరికట్టాలని తిరుపతి డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు జడల కష్ణమూర్తి, జి.బిక్షపతి, పి.మహేందర్,ఎం. శ్రీనివాసు, ఎం.సతీషు, చిరంజీవి,రాజు, శ్రీకాంత్, అనీల్, కుమార్ లు పాల్గొన్నారు.

మొక్కలను పీకేశారు... ట్రీగార్డులను కప్పేశారు..!!

పెట్రోల్ బంక్ యజమాన్యం తీరుతో ప్రభుత్వ లక్ష్యానికి గండి
హరితహారం అవెన్యూ ప్లాంటేషన్ ఆగమాగం
చోద్యం చూస్తున్న పాలకులు, అధికారులు





నవతెలంగాణ-రాయపర్తి

భవిష్యత్ తరాల ప్రయోజనం కోసం రాష్ట్ర సర్కారు హరితహారం, జాతీయ రహదారుల వెంబడి మల్టిలేయర్ అవెన్యూ ప్లాంటేషన్ వంటి పథకాలతో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మొక్కలను నాటితే కొందరు వ్యాపారుల మూర్ఖత్వపు తీరుతో ఏపుగా పెరిగిన మొక్కలను, ట్రీ గార్డ్లను మొరం కింద ఖననం చేసి చదును చేశారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోకుండా అధికార పానుపుపై పవలిస్తున్నారు. వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారి రాయపర్తి మండలకేంద్రం శివారులో కొత్తగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ యాజమాన్యం తీరుచూస్తే ఒంటెద్దు పోకడగా ఉందని స్థానికులు అంటున్నారు. రాయపర్తి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మల్టిలేయర్ అవెన్యూ ప్లాంటేషన్ కింద సెంటర్ నుంచి మైలారం హద్దు వరకు మొక్కలు నాటారు. అయితే యాజమాన్యం బంక్ సౌలభ్యం కోసం రహదారి వెంబడి నాటిన సుమారు 150 మొక్కలను, ట్రీ గార్డ్లను 200 వందల మీటర్ల మేర పూర్తిగా తొలగించారు. కొన్ని మొక్కలు, ట్రీ గార్డ్లను మొరంతో కప్పి వేశారు. ఒక్క మొక్క నాటాలి అంటే రూ.257లు ఖర్చు కాగా ఒక్క ట్రీగార్డుకు రూ.117లు ఖర్చు అవుతుంది. మొత్తంగా చూస్తే ఒక్క మొక్కను నాటి రక్షణ కవచం ఏర్పాటు చేయాలంటే రూ.374 రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయవలసి వచ్చింది. తొలగించిన మొక్కలకు, ట్రీ గార్డులకు దాదాపు 56,100 ఖర్చుకాగా నీళ్లకు ఒక సంవత్సరానికి 30 వేలు ఖర్చు ఐయ్యాయి. ఇలా పెట్రోల్‌బంకు యాజమాన్యం తొలగించిన మొక్కల మొత్తం ఖర్చు రూ86వేలు వచ్చినప్ప టికీ సంరక్షకుల జీతంతో కలిపి సుమారు లక్ష రూపా యల పై చిలుకు ప్రజాధనం ఖర్చు అయింది. ఏపుగా పెరిగిన మొక్కలను పెట్రోల్ బంక్ యాజమాన్యం తొలగించి ఇ ష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం చూస్తే వారి పని తీరు ఇట్టే అర్థమవుతుంది.

పెట్రోల్ బంక్ యాజమాన్యం బాధ్యత..

పెట్రోల్ బంక్ యాజమాన్యం డిస్టిక్ టౌన్ ఎంట్రీ ప్లానింగ్ ఆఫీసులో పరిమిషన్ కోసం దరఖాస్తు చేసుకోగా రాయపర్తి గ్రామపంచాయతీ ఎన్ఓసి ఇచ్చింది.దాంతో పెట్రోల్ బంక్ యాజమా న్యం మొక్కలను తొలగించిన పరిధిలో గ్రీనరీ ఏర్పాటు చేయాలి. ఎంతపరిధిలో రోడ్డు పరిధిని వినియోగించుకుంటున్నారో అంతవరకు ఆకర్షణీయమైన మొక్కలు నాటి గ్రీనరీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ సదరు బంక్ యజమాన్యం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నాటిన మొక్కలను ధ్వంసం చేసి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవ హరిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు బంక్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తప్పనిసరిగా గ్రీనరీ ఏర్పాటు చేయాలి : గుగులోత్ అశోక్, పంచాయతీ కార్యదర్శి



ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గతంలో జాతీయ రహదారి ఇరువైపులా మల్టిలేయర్ అవెన్యూ ప్లాంటేషన్ పెట్టాము. వాటి రక్షణ కోసం ట్రీగార్డులను ఏర్పాటు చేశాము. మొక్కలను సంరక్షించడానికి కష్టపడ్డాం. మొక్కలు ఏపుగా పెరిగిన సమయంలో పెట్రో ల్ బంక్ నిర్మాణం కోసం మొక్కలను తొలగించారు. కనుక మొక్కలు తొలగించిన పరిధిలో గ్రీనరీ ఏర్పా టు చేయాలి. ఈ విషయంపై పళ్ల మార్లు పెట్రోల్ బంక్ యాజమాన్యానికి గుర్తు చేసాము. స్పందిం చకపోతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

ఎఎల్ మల్లయ్య సేవలు మరువలేనివి



నవతెలంగాణ-ధర్మసాగర్ / వేలేరు

ఏఎల్ మల్లయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా గంగపుత్ర హౌసిం గ్ సొసైటీ లో చేసిన సేవలు మరువలేనివని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డోలి రాజ లింగం అన్నారు. శుక్రవారం గంగాపుత్ర హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్‌జిల్లా కన్వీనర్ ఎలుగు వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఇటీవల మతి చెందిన ఏ ఎల్ మల్లయ్య గారి సంతాప సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు డోలి రాజలింగం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మల్లయ్య గారు గంగపుత్రులను బీసీ ఏ జాబితాలో చేర్చుకొనుటకు వారు 25-30 సంవత్సరాల వయసులో చేసిన కషి మరువలేమన్నారు. గంగపుత్రులను బీసీఏలో చేర్చి ఆంధ్ర,తెలంగాణ మరియు గ్రామీణ స్థాయికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వరంగల్ నగరంలో సంఘ సభ్యులు అందరితో వ్యక్తిగత సంబంధాలను ఏర్పరచుకొని, మదుస్వభావిగా, స్నేహశీలిగా ఉండేవారని పొగిడారు. సంఘము తరపున బీసీ ఏ కులాల పక్షాన నిరంతరము పోరాటాలు చేసిన యోధుడిగా 85 సంవత్సరాలు జీవించిన ఆయన మన జాతికే గర్వకారణమని అన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా సంఘ సభ్యులు అందరూ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంఘం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో గంగపుత్ర హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు వీరస్వామి, కోశాధికారి ఉప్పలయ్య, సొసైటీ డైరెక్టర్లు మొగిలి,సుగుణ,బిక్షపతి,అనిల్,రాజేష్ ఖన్నా,రామ్మూర్తి,రామచందర్, శ్రీనివాస్,వేణు తదితరులు పాల్గొన్నారు.

5న రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఈ నెల 5 న తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్రకమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని తెసారస రాష్ట్ర సహాధ్యక్షులు కామెడి సతీష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ శుక్రవారం తెలిపారు. సమాజానికి దిక్సూచి రచయితలేనని, సమాజ వికాసానికి రచయితలు చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. రాష్ట్రస్థాయి సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యాసకర్తలు, రచయితలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ఆరూరిని కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ నందుగల శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయడానికి సహాయ సహకారాలు అందించినందుకు ఆలయ కమిటీ సభ్యులు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మేమేంటో అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరురి రమేష్ మాట్లాడుతూ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి జగర్లపూడి శ్రీనివాస్ శర్మ కమిటీ అధ్యక్షుడు కంకణాల సంపత్ రెడ్డి, సెక్రెటరీ నర్మెట మోహన్, కోశాధికారి సాదినేని కుమారస్వామి, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కష్ణ, జనగాం సమ్మిరెడ్డి, బుర్ర శ్రీనివాస్, బిల్లా శ్రీనివాస్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, రవీందర్, పున్నం చందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సోలార్ దీపాలు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 22 మంది విద్యార్థులకు సోలార్ దీపాలను శుక్రవారం డిటిపిఎఫ్ భూపాలపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రెడ్కో సంస్థ ఇ లాంటి నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వడం సంతోషకరమ న్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కిల్లర్‌పై పీడీయాక్ట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సుపారీ తీసుకొని హత్యాలకు పాల్పడిన నిందితుడిపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులను జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుపారీ తీసుకొని హత్యకు పాల్పడిన భూపాల్‌పల్లి జిల్లా, మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన గడ్డం రత్నాకర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను కాజీపేట ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి నిందితుడికి శుక్రవారం కరీంనగర్ కారాగారంలో అందజేసిన అనంతరం నిందితుడుని చర్లపల్లి కారాగారానికి తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సంవత్సరం కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ వద్ద సుపారీ తీసుకోని ఆమె భర్తను దారుణంగా హత్య చేసాడు. ఈ ఘటనలో సుపారీ కిల్లర్‌తో పాటు సుపారీ ఇచ్చిన మహిళ సహా మరో ముగ్గురుని అరెస్టు చేశారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గతంలో రాచకొండ, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలో సుపారీ తీసుకొని హత్యలకు పాల్పడ్డాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై పీడీయాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

మత్స్య సొసైటీ ఛైర్మన్‌గా గండి రాజమౌళి



నవతెలంగాణ-శాయంపేట

పెద్దకోడపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఛైర్మన్‌గా కొప్పుల గ్రామానికి చెందిన గండి రాజమౌళి యునానిమస్ గా ఎంపికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం మత్స్య సొసైటీ పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. 9 మంది డైరెక్టర్లకు గాను ఆరుగురు డైరెక్టర్లు ఉదయం 9 గంటలకే రాగా, ఇద్దరు డైరెక్టర్లు 11 గంటలకు చేరుకున్నారు. ఎన్నికకు కోరం కు సరిపడా డైరెక్టర్లు హాజరు కావడంతో ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. నామినేషన్లు వేయడానికి 11 గంటల వరకే అధికారులు అనుమతి ఇచ్చారు. అధ్యక్ష పదవికి గండి రాజమౌళి నీ డైరెక్టర్ ఐరబోయిన తిరుపతి ప్రతిపాదించగా, మరో డైరెక్టర్ ఐరబోయిన రాజు బలపరిచారు. ఉపాధ్యక్ష పదవికి ఐరబోయిన రాజును మరో డైరెక్టర్ ఐరబోయిన తిరుపతి ప్రతిపాదించగా, మరో డైరెక్టర్ మోరే నరేష్ బలపరిచారు. కార్యదర్శి పదవికి మోరే నరేష్ ను డైరెక్టర్ ఐరబోయిన తిరుపతి ప్రతిపాదించగా, మరో డైరెక్టర్ కుక్కల తిరుపతి బలపరిచారు.

అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శుల పదవికి ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎంపిక జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ప్రకటించారు. గడువు దాటిన తర్వాత పల్లెబోయిన భాస్కర్ నామినేషన్ దాఖలు చేయడానికి రాగాగడువు ముగియడంతో నామినేషన్ను తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మత్స్య సొసైటీ ఛైర్మన్గా స్వతంత్ర అభ్యర్థి గండి రాజమౌళి ఎంపిక కావడం అధికార, ప్రతిపక్ష నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. పాలక వర్గ సభ్యుల ఎన్నికను ఎస్ఐ వీరభద్రరావు బందోబస్తు మధ్య నిర్వహించారు.

కొనసాగుతున్న ఎస్బీఎం శిక్షణా కార్యక్రమాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మూడు రోజుల స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్ 2 శిక్షణలో భాగంగా శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం లోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో ఇంటింటి సర్వే పూర్తిచేసుకుని గ్రామ సామాజిక చిత్రపటాన్ని గీయడం జరిగింది. ఇందులో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివోఏలు, ఎఫ్ఏలు, శిక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఘన ద్రవ్య, వ్యర్థ నిర్వహణ సరైన పద్ధతిలో జరగాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని శిక్షకులు పాక శ్రీనివాస్,ఐఐసి శ్రీనివాస్, ఎంఐఎస్ కుమార్, టి ఏ సురేష్ పలు సూచనలు చేశారు. సర్వేలో గుర్తించిన లోపాలను పూర్తిచేయాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఇదేవిధంగా అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ స్వచ్ఛతా ప్రణాళికను తయారు చేయాలని, గ్రామా లను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు.

మొడేం సురేష్‌ను సన్మానించిన పాత్రికేయులు



నవతెలంగాణ-నెక్కొండ

మండల సహకార సంఘ సీఈవోగా పనిచేస్తున్న మోడేం సురేష్ రాష్ట్ర ఎఫ్ఎస్‌సిఎస్, పిఎసిఎస్ సంఘాల యూని యన్‌జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో సహచర పత్రిక విలేకరుల బృందం శుక్రవారం పిఎసిఎస్ నెక్కొండలో ఘ నంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమానికి పీఏసీఎస్ ఛైర్మన్ మారం రాము, మాజీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైనారు . వారు మాట్లాడుచు సురేష్ సమాజ సేవలో తన వంతు భూమిక పోషిస్తూ ఆటో యూనియన్ లీడర్ గా పిఎసిఎస్ సీఈవోగా, పత్రికవిలేకరుగా అన్నిరంగాలకు న్యాయం చేస్తూ అందరితో మంచివ్యక్తిగా మెలగడం అతడికి వెన్నతో పెట్టిన విద్యగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో పత్రికవిలేకరులు అక్షరంమురళి, ఘంటారావం సైదులు, మాభూమి సుధాకర్, ప్రజాపక్షం లక్ష్మణ్, దిశా శ్రీనివాస్, నేటి దాత్రి మధు ,జ్యోతి హేమ చంద్ర ,నవ తెలంగాణ శ్యామ్, న్యూస్ టెన్ కొయ్యడ సుధాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ సౌరపు శ్రీనివాస్, రెడ్ల వాడ పిఎసిఎస్ సీఈవో జనార్ధన్ నెక్కొండ పిఎసిఎస్ సిబ్బంది పొట్ల పెల్లి సురేష్, రాయ కంటి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

వనిత వ్యాపార వృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్, సిసి కొమరయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళలను వ్యాపారంలో ప్రోత్సహించడానికి వనిత వ్యాపార వద్ధి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు తెలిపారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో గల కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ లో గ్రా మైక్య సంఘం సహాయకులకు బ్యాంకురుణాలపై అవగాహన సదస్సులు నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున వ్యాపార అభివృద్ధికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని సూచించారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించినట్లయితే వ్యక్తిగత రుణాలను పెద్ద మొత్తంలో ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందన్నారు ఈ సమావేశంలో సీసీ గోలి కొమురయ్య, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, క్యాషియర్ సాయికృష్ణ, వివోఏలు దయాకర్, కొండేటిసుమన్, తక్కలపల్లి శోభ, స్రవంతి, పద్మావతి, ఆకుల స్రవంతి, రమ, రమ్య తదితరులు పాల్గొన్నారు.



6న నిట్ స్ప్రింగ్ స్ప్రీ థీమ్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు ప్రతి సంవత్సరం నిర్వహించే స్ప్రింగ్ స్ప్రీ 2023 వేడుకల థీమ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 6 సోమవారం నిర్వహించనున్నారు. భారత దేశపు అతిపెద్ద కల్చరల్ ఫెస్ట్ స్ప్రింగ్‌స్ప్రీ 2023 కి రంగం సిద్ధమైంది. ప్రతిష్టాత్మకమైన ఫెస్ట్ నీ నిట్ వరంగల్‌లో ఏప్రిల్ 7 నుండి 9 వరకు మూడు రోజులు నిర్వహించనున్నారు. 1978 నుండి ప్రతి ఏటా ఇంటర్‌కాలేజియేట్ సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్‌స్ప్రీ కల్చరల్ ఫెస్ట్ నిర్వహించనున్నారు. ఈ సంవత్సరం 50పైగా ఈవెంట్‌లతో నిర్వహిస్తున్న వేడుకలకు సంబంధించి సోమవారం ఫెస్ట్ థీమ్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిట్ డైరెక్టర్ ఎన్వి రమణారావు, ఫ్యాకల్టీ అడ్వైజర్ హీరాలాల్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ పులి రవికుమార్ హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.







ఆధార్‌తోనే ఉపాధి చెల్లింపులు

మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్‌నాయక్

నవతెలంగాణ-మహదేవపూర్

ఉపాధిహామీ కూలీల వేతనాల చెల్లింపులు ఆధార్‌తోనే చేయడం జరుగుతుందని కూలీలకు తమ ఆధార్‌కార్డు, ఉపాధి జాబ్‌కార్డులకు అనుసంధానం చేయించుకోవాలని ఎంపీడీవో మాలోత్ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు జాబ్ కార్డుతో ఆధార్ అనుసంధానం చేయని వారికి కూలీ వేతనాలు వారి ఖాతాల్లో జమకావని ప్రతీ కూలీ కుటుంబం విధిగా జాబ్‌కార్డులు, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను శనివారం ఉదయం 10 గంటలకు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేయాలని కోరారు.

ఇటుకాలపెల్లి నుంచి దబ్బిడిపేట వరకు రోడ్డు నిర్మించాలి

నవతెలంగాణ-నర్సంపేట



ఇటుకాలపెల్లి గ్రామం నుంచి దబ్బిడిపేట వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్యా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇటుకాలపెల్లి గ్రామంలో రోడ్డు అవశ్యకతపై ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఇటు కాలపెల్లి గ్రామం నుంచి మూడు కిలో మీటర్‌ల నిడివి కలిగినరోడ్డు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమని, పక్కా రోడ్డు లేకపోవడం వల్ల రైతులు, కూలీలు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి విస్మరించారని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసి పనులను ప్రారంభించాలన్నారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎస్‌కే.అన్వర్, పెండ్యాల సారయ్య, శాఖ కార్యదర్శులు మంకాల శ్రీనివాస్, బస్కే మొగిళి, సభ్యులు నీరటిబాల కొమురు, వార్డు సభ్యులు బుడికె రవి, సోములు, కడుతూరి రవి, గోనె మల్లారెడ్డి, ఆగారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

త్రీడీ ప్రింటింగ్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కాజీపేట



జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్‌వరంగల్ నందు సిమెన్స్ సెంటర్ ఆఫ్‌ఎక్సలెన్స్ లోని అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ల్యాబ్‌లో నూతన త్రీడీ ప్రింటింగ్ పరికరాలను నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు మాట్లాడుతూ వరంగల్ ఎన్ఐటీలోని సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అభివద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు. అతిత్వరలో త్రీడీ ప్రింటింగ్ సదుపాయలను 18 ల్యాబ్‌లకు సిద్ధంచేసి ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందు కు అందుబాటులోకి వస్తుందన్నారు. 65లక్షల విలువగల త్రీడీ ప్రింటింగ్ క్రియాత్మకమైన ఉత్పత్తులను సృష్టించడానికి, ఇంజనీరింగ్ విద్యార్థులకు పారిశ్రామికవేత్తలకు పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రోడక్ట్ త్రీడీ సాఫ్ట్వేర్ ప్రింటింగ్ తయారు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రొఫెసర్, సీఈఓ ప్రొఫెసర్ ఎల్.కష్టానంద్,ల్యాబ్‌ల ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డీన్‌లు, అడ్వైజర్లు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, ప్రొఫెసర్లు రీసెర్చ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా రోడ్డు విస్తరణ పనులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్క పల్లి గ్రామంలో రోడ్డు కాంట్రాక్టర్, సర్పంచ్ ఇష్టానుసారంగ పనులను చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధినిస్తున్న తాడిచెట్లను, రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తూ అడిగితే తమ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటామని కాంట్రాక్టర్ అంటున్నాడని తెలిపారు. గౌడ కులానికి ఉపాధి అయిన తాటిచెట్లను జెసిబితో కూల్చివేయడన్ని గౌడ కులస్తులు, గ్రామస్తులు అడ్డుకోవడంతో తాటి చెట్లను తొలగించడం ఆపారని తెలిపారు. కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకొని గ్రామానికి సక్రమమైన రోడ్డు వేయాలని తెలిపారు.

అంబేద్కర్ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

ఈనెల 4న తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్రమహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు తిక్క సంపత్, మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్‌లు పిలుపునిచ్చారు. మహాసభల వాల్‌పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకోసం కులాలు, మతాలు, రాజకీయాలు, పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న మహాసభలను విజయవతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు చిలువేరు ఉదయకర్, గడ్డం సదయ్య, సమేర్ల నరేష్, పెండ్యాల తిరుపతి, చిట్యాల చింటూ పాల్గొన్నారు.

మండల సమస్యలపై జెడ్పీలో ఎంపీపీ మండిపాటు

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోశుక్రవారంజెడ్పి సర్వసభ సమావేశంలో మహదేవపూర్ ఎంపీపీ రాణిబాయ్ మండల సమస్యలపై అధికారులపై మండి పడ్డారు. వ్యవసాయశాఖ అధికారులు డీలర్లతో కుమ్మకై మిర్చి పంటకు తెగుళ్ళకు ఎలాంటి పరిష్కారం చూపకపోవడంతో మిర్చి రైతులు వేలకోట నష్టపోయారని అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో తప్ప అన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయని టీచర్లు కూడా వరంగల్ నుంచి రావడం జరుగుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కోసం తీవ్రంగా ఉందనిఇక్కడ పనిచేస్తున్నన వారిని డిప్యూటేషన్‌పై జిల్లా కేంద్రాన్ని పంపిస్తున్నారని అన్నారు. ఏ అధికారి సక్రమంగా ఉండలేదని మధ్యాహ్నం వచ్చిఆ తర్వాత కలెక్టర్ మీటింగ్ ఉందని వెళ్లిపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ మీటింగులు తక్కువపెట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ మండలాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

మిర్చి పంటలపై రైతుల క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, గాదంపల్లి, కిషన్ రావుపల్లి, అడ్వాలపల్లి గ్రామాల మిర్చి రైతులు క్షేత్ర ప్రదర్శన నేపథ్యంలో కమలాపురంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ నిర్వహించిన క్షేత్రస్థాయి ప్రదర్శనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ అధికారులు టమాటా మిరప పంటలో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై,వచ్చే పంట దిగుబడులపై రైతులకు అవగాహన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, సర్పంచ్ రాజునాయక్, రైతులు పాల్గొన్నారు.

5న గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న 33 ప్రతిభా సిఓఈ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి మార్చి 5న ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని మడికొండ నందుగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ డి.ఉమామహేశ్వరి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ బైపీసీ ఎంఈసి సిఇసి కోర్సులలో అడ్మిషన్ల కొరకు 2023లో పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ హెచ్సీ ఓసి బాలబాలికల నుండి గతంలో దరఖాస్తులు కోరడం జరిగింది. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 5 ఆదివారం ఉదయం పది నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని

హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత న్యాయ విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సుబేదారి



హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని డాక్టర్‌ప్రీతి న్యాయ పోరాట కమిటీ, లంబాడి హక్కు ల పోరాట సమితి ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో సుబేదారి హన్మకొండ ఆర్ట్స్ కాలేజ్‌లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావునుకలిసి మెమొరాండం ఇవ్వటం జరిగిందని తెలిపారు. వారు మాట్లాడుతూ నిందితుడు సైఫ్‌పై హత్య కేసు నమోదు పెట్టాలని, రాజకీయ అండఉందని విర్రవీగుతూ డాక్టర్ ప్రీతి మరణానికి కారణమైన కేఎంసి ప్రిన్సిపాల్, హెచ్ఓడీ ప్రీతి కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిన ఎంజీఎం హాస్పిటల్ సూపరెండెంట్ తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా డాక్టర్ ప్రీతి కుటుంబానికి 5 కోట్ల రూపాయల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని మంత్రిని కోరడం జరిగినదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందిస్తు డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తామని, దోషులకు శిక్ష పడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) జాతీయ ఉపాధ్యక్షులు బానోత్ వసంత్‌నాయక్, బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు శనిగరం రాజు, బిఎస్‌పి మహిళా విభాగం జోనల్ కన్వీనర్ అట్లూరిపద్మ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయ కులు అజ్మీర వెంకట్, గూగులోటు రమేష్ నాయక్, లావుడియా శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

10న తెలంగాణ బచావో సదస్సు విజయవంతం చేయాలి

టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 10వ తేదీన హైదరాబాద్ బాగ్లింగంపల్లి లోని ఆర్టీసీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న వీఎస్టీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని టీజేఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కోదండరామ్ మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో అభివద్ధి కుంటుపడిందని చెప్పారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయాలన్నారు. అనేక ఉద్యమాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆ నలుగురు చేతిలో బందీ అయిందన్నారు. మిలియన్ మార్చ్, సాగర హారం, సడక్‌బంద్ స్ఫూర్తిని కొనసాగించి తెలంగాణను కాపాడుకుందాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు పరిహారం చెల్లించక వారిని అవమానించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించడం లేదని ఎద్దేవాచేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందని చెప్పారు. కాంట్రాక్టులు ఆంధ్ర వాళ్ళకే కట్టబెడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యూనివర్సిటీల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం లేదన్నారు. తెలంగాణ అస్తిత్వం కోసం పోరాటం చేస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పదాన్ని పూర్తిగా తొలగించుకుందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తెలంగాణ ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఐక్యంగా ముందుకు నడిచి ప్రజాస్వామిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయాలని అందుకు అందరూ ఉద్యమకారులు సిద్ధంగా ఉండాలని కోదండరామ్ పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ అభివద్ధి కొరకు పోరాటం చేయాలన్నారు.

దొరల గడీలో బందీ అయిన తెలంగాణ విముక్తి కోసం మలిదశ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సకల జనుల సమ్మె స్ఫూర్తితో నిర్వహిస్తున్న తెలంగాణ బచావో సదస్సులో ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్ కార్యాచరణ ప్రకటించుకుం దామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాల సాధనకై కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట



కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలను సాధించడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని బోదిసత్య కుందు అన్నారు.పట్టణంలోని ఆచార్య డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ప్రోగ్రామ్‌లో హిందుస్తాన్, కోకో కోలా, బేవరెజేస్ ప్రయివేట్ లిమిటెడ్ (హెసీసీబీ) సౌజన్యంతో శిక్షకుడు బోధిసత్వ కుందు 'క్యాంపస్ టూ కార్పొరేట్' అనే అంశంపై మాట్లాడారు. విద్యార్థులుజీవితంలో స్థిరపడడానికి కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అంతమైన కీలకంగా నిలుస్తాయన్నారు. క్యాంపస్ ప్లేస్‌మీట్స్ అవకాశాలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేధస్సుకు సంబంధించి బెలూన్స్ ద్వారా ప్రయోగ పూర్వకంగా వివరించారు. డెవలప్‌మెంట్ స్కిల్స్, లైఫ్ బేస్, బ్యాలెన్స్, సెల్ఫ్ కాన్ఫరెన్స్, జీవిత లక్ష్యాలను ఎలా సాధించాలో బోధించారు. విజ్ఞానం, నైపుణ్యం మెరుగుపర్చడం టాస్క్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్ఎం రాముకుషణ్, కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధార్థ కళాశాలలో..

టాస్క్‌సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆధ్వర్యంలో కార్పోరేట్ ఉద్యోగ అవకాశాలపై క్యాంపస్ టూ కార్పోరేట్ అనే అంశాంలపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం కళాశాల సెమినార్‌హాల్‌లో ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో హెసీసీబీ శిక్షకుడు బోది సత్య కుందు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. పలు రకాల ప్రయోగ పూర్వకంగా శిక్షణలో బోధించారు. ఇంటర్వ్యూలకు సిద్ధపడడం, టీమ్ వర్క్ వివరించి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ మేనేజర్ రామకృష్ణ, ప్రోగ్రామ్ టీపీవో జీ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే అన్నీ సాధ్యమే : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం



కషితో కష్టపడి పనిచేస్తే సాధించలేనిది ఏమీ లేదని ఎంపీపీ కందగట్లకళావతి నరహరి అన్నారు. మండలంలోని మొండ్రాయి గ్రామానికిచెందిన శ్రీరత్న పాఠశాలలో జరిగిన 23వ వార్షికోత్సవా నికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్ననాటి నుండే కష్టపడే మనస్తత్వాన్ని అలవాటు చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సైతం కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న శ్రీరత్న విద్యాలయానికి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలను నడపడం కత్తి మీద సాము లాంటిదన్నారు.

శ్రీరత్న పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల అంటే కేవలం చదువే కాకుండా విద్యార్థులను పోటీ ప్రపంచంలో అన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ చేస్తూ వారి లోపల దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి, సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థుల కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్నామని అన్నారు. దానిలోనే భాగంగా 23వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎటువంటి లాభార్జన లేకుండా విద్యార్థులకు నా ఒంట్లో ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందకట్ల నరహరి,సర్పంచ్ గూడకుమారస్వామి,ఎంపీటీసీ కొనకటి రాణి మొగిలి, సర్పంచులు ఇజ్జగిరి స్వప్నఅశోక్, గుగులోత్ రజినిరాము, దాతలు పోశాల నవీన్, ఉప సర్పంచ్ నాళ్ళ వీరస్వామి, ట్రస్మా జనరల్ సెక్రటరీ కాసం చంద్రారెడ్డి క్రాంతి కుమార్, డిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి గాయపు రాజురెడ్డి, మీడియా మండల అధ్యక్షుడు సదిరం కుమారస్వామి,మాజీ అధ్యక్షుడు ఐతే కుమార్,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థినీలకు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సుబేదారిలో నిఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో కేఎంసీ నర్సింగ్, ఎంజీఎం నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స, సిపిఆర్‌పై బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏదైనా ప్రమాదం జరిగి గాయాలైనపుడు, ఎముకలు విరిగినపుడు బాధితులకు చేసే ప్రథమ చికిత్స, కట్లు కట్టే విధానం, అపస్మారక స్థితిలోకి వెళ్లి గుండె ఆగినప్పుడు సిపిఆర్‌పద్ధతి ద్వారా మళ్ళి ఏ విదంగా పునఃప్రారంభించ వచ్చు, కాలిన వ్యక్తులకు ఏ విదంగా ప్రథమ చికిత్స చేయాలి, గాయపడ్డ వ్యక్తులను ఏవిదంగా లిఫ్ట్ చేసి కాపాడాలి ప్రాక్టికల్ గా చేసి చూపించి వారితో చేయించారు. కేఎంసీ నర్సింగ్ స్కూల్ నుండి 190 మంది, ఎంజీఎం జనరల్ నర్సింగ్ స్కూల్ 150 విద్యార్థులు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ గా రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు డాక్టర్ టి.విజయలక్ష్మి ప్రథమ చికిత్స శిక్షకుడు రమణ, కేఎంసీనర్సింగ్,ఎంజీఎంనర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు తోడుదొంగలే...

నవతెలంగాణ-పర్వతగిరి



పెరిగిన గ్యాస్, పెట్రోల్ ధరలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరించడం ద్వారా సామాన్య ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు తోడు దొంగలుగా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఘాటుగా విమర్శించారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.40లు డీజీలు, రూ.50లు పెట్రోల్, గ్యాస్ సిలిండర్ కేవలం రూ.500లు అని అన్నారు. ఆనాడు కేంద్రంలో రాష్ట్రంలో అధికారం లో ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందులూ లేవన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి నిత్యావసర వస్తువుల ధరలు,చమురు ధరలు రోజురోజుకీ పెంచుతూ సామాన్య ప్రజల నడ్డీ విరగగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి అని లేని పక్షంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో అటు కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, సీనియర్ నాయకులు సునీల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రామ్ చందర్, బూత్ కమిటీ కన్వీనర్ శంకర్,నాయకులు సుధాకర్, వెంకన్న, రవీందర్‌లు పాల్గొన్నారు.

డయాబెటిక్ ఫుట్ కేర్ క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



డయాబెటిక్ పేషెంట్స్ లో పాదాల సమస్య రావడానికి చాలా ఎక్కువగా అవకాశం ఉంటుంది. రక్తంలో చెక్కర స్థాయిలు పెరగడం వల్లనా రక్త నాళాలు , కాళ్ళనరాలు దెబ్బతింటాయి. వీటి వలన కాళ్ళకి రక్త ప్రసవన, కాళ్ళ స్పర్శ తగ్గిపోతుంది కాబట్టి పాదాలకు ఏ చిన్న గాయమైనా అది తగ్గకుండా గాంగ్రీన్ గ మారె అవకాశం ఎక్కువగా ఉంటుంది. పాదాలకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే మీ డాక్టర్ గారిని సంప్రదించాలి డయాబెటిక్ పేషెంట్స్ అప్పుడైనా వేచిచూసే ధోరణిలో ఉండకూడదు అని ప్రముఖ మధుమేహ నిపుణులు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు అన్నారు. హన్మకొండ లో కేర్ డయాబెటిస్ సెంటర్‌లో నూతనంగా ప్రారంభోత్సవం చేసిన ఫుట్‌కేర్ సెంటర్‌ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎథికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం.శేషు మాధవ్ ప్రారంభం చేసారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎం.మాధవ్ మాట్లాడుతూ డయాబెటిక్ పేషెంట్లు మీ షుగర్ లెవెల్స్ ను అదుపులో పెట్టుకొని జాగ్రతగా ఉంటూ , మీ పాదంలో ఏదైనా గాయం లేదా పుండ్లు ఉంటే అజాగ్రత్తగా అస్సలు ఉండకూడదని వెంటనే నిపుణులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని లేకుంటే అది తీవ్రరూపం దాల్చుతుందని అన్నారు. కేర్ డయాబెటిస్ సెంటర్‌లో దియాబెటిక్ పేషెంట్స్ కు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్ , డాక్టర్, ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ , డాక్టర్ ఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కేసులో కొనసాగుతున్న విచారణ

నవతెలంగాణ-మట్టెవాడ

కేఎంసీ పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. రిమాండ్ ఖైదీగా ఉన్న సైఫ్ ను విచారణ నిమిత్తం ఖమ్మం జైలునుండి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారిస్తూ ఆత్మహత్య కేసు పురోగతిని వేగవంతం చేస్తున్నట్లుగా సమాచారం.పోలీసుల స్టైల్లో విచారణలో డాక్టర్ ప్రీతి కేసుకు సంబంధించి ప్రీతికి తనకు మధ్య జరిగిన దానిపై నోరువిప్పి కేసుకు సంబంధించిన సంచలన విషయాలను నిందితుడు వెల్లడించినట్లుగా అత్యంత విశ్వసనీయ సమాచారం. రెండు రోజుల పాటుగా కొనసాగుతున్న విచారణలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన డాక్టర్ ప్రీతికి సంబంధించిన రెడ్మీ ఎంఐ మొబైల్ ఫోన్‌తోపాటు డాక్టర్ ప్రీతి మొబైల్ నుంచి కీలకంగా మారిన 27 స్క్రీన్ షార్ట్స్, మెసేజ్‌ల ఎల్‌డీడీ, నాకౌట్ గ్రూపు నుంచి మరో ఐదుగురు కో వైద్యుల చరవాణి మెసేజ్‌లతో కీలక సమాచారంన్నీ పోలీసులు తెలుసుకున్నట్లుగా తెలుస్తుంది. నిందితుడు డాక్టర్ సైఫ్ నుంచి ఒక్కో చాట్ ను తీసుకొని మొబైల్ టెక్నీషియన్ సహాయంతో డాక్టర్ ప్రీతి చాటింగ్ కీలక ఆధారాలు సేకరిస్తు సాంకేతిక ఆధారాలను సరిపోల్చుతూ నిందితుడు డాక్టర్ సైఫ్ ను విచారిస్తూ కేసు పురోగతిని సాధిస్తున్నారు.మొత్తం 9 మంది అందించిన కీలక ఆధారాలతో సహా ప్రీతి విధులు నిర్వర్తించి పడిపోయిన ఎంజీఎం ఈఓటి వార్డు వద్ద విధుల్లో ఉన్న ఎంజీఎం హెడ్ నర్స్, స్టాఫ్ నర్సులు, సెక్యూరిటీ గార్డులను ఆరోజు జరిగిన సంఘటనపై వివరాలు అడిగినట్లుగా సమాచారం. విచారణలో కీలకంగా మారిన డాక్టర్ ప్రీతి బ్లాక్ కలర్ షోల్డర్ బ్యాగ్ లోని మొత్తం 24 ఆధారాలతో కేసును పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు గా తెలియవస్తుంది.కేసులో అనుమానాస్పదంగా మారిన మజా కూల్ డ్రింక్, లేస్ ప్యాకెట్స్,వాటర్ బాటిల్స్ పై సమాచారాన్ని క్రోడీకరిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో నైప్ చెప్పే అంశాలతో కేసు పై పురోగతిని సాధించే దిశగా పోలీసుల విచారణ కొనసాగుతున్నట్లుగా సమాచారం.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని రాయపర్తి, ఉకల్, సన్నూరు, బురహన్‌పల్లి, మహబూబ్‌నగర్, జయరాంతండా, కాట్రపల్లి గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదప్రజాలకువరం వంటిది అని పేర్కొన్నారు. ఆడబిడ్డల కళ్యాణం కోసం పేదప్రజలు కష్టపడే రోజులు పోయాయని అన్నారు. అర్హులకు సకాలంలో ప్రభుత్వం నుండి వచ్చే లబ్ధిం చేకూరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునవత్ నరసింహనాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షుడు నయీమ్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మహిళా అధ్యక్షురాలు గాజులపాటి నర్మదా, పార్టీ సహాయ కార్యదర్శి రామారావు, సర్పంచ్‌లు గాదె హేమలత రవీందర్ రెడ్డి, నలామాష సారయ్య, సూదుల దేవేందర్, రవి, ఎంపీటీసీలు చిక్కొండ రజిత వీరస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ ఉస్మాన్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, కుందూరు యాదగిరిరెడ్డి, వల్లపు వెంకటేశ్వర్లు, సుధాకర్, రాము, సింహాద్రి, మాలోత్ వసుంధర్, తదితరులు పాల్గొన్నారు.

అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆయుష్మాన్ భారత్ యోజన ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య బీమా పథకం అని బిజెపి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం 19వ డివిజన్ వివేకానంద కాలనీలో అల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ యోజన ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి హాజరైన కుసుమ సతీష్ మాట్లాడుతూ ఈ పథకం వల్ల దేశంలో అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య భీమా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఎరుకల రఘునారెడ్డి, పోడాల సుదర్శన్, చొల్లేటి రాఘవాచారి, మామిడాల సతీష్, కష్ణమూర్తి, ఓం ప్రకాష్, కోట సతీష్, కడారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కూరపాటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ క్యాన్సర్ దినోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ

హన్మకొండలోని కూరపాటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ కొలాన్ క్యాన్సర్ దినోత్సవ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం హన్మకొండలోని వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో కూరపాటి హాస్పిటల్ చైర్మన్ కూ రపాటి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో మనం నుండి రక్తం పడటం సాధారణ ఫైల్స్‌గా ప్రజలు భావిస్తున్నారని కానీ ప్రజలలో అవగాహన లోపంవలన 40ఏళు పైబడిన వారిలో పెద్దప్రేగు క్యాన్సర్ త్వరగతిన వద్ధు చెంది అతి పెద్ద సమస్యగా ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ క్యాన్సర్‌ని లేటుగా గుర్తించడం వలన మిగతా అవయవాల కూడా క్యాన్సర్ బారినపడే అవకాశం ఉందని కావున ఫైల్స్ సమస్యనుగానీ మనం నుండి సా ధారణ సమస్యగా భావించకుండా మొదటి దశలోనే డాక్టర్ ని సంప్రదించి డాక్టర్ సూచన మేరకు తగిన చికిత్స చేసుకొని ప్రాణాలు కాపాడుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్‌సుధాకర్, డాక్టర్ వినోద్‌కుమార్, దుస్సా, డాక్టర్ వంశీ, గ్యాస్ట్రో డాక్టర్ అవినాష్‌రెడ్డి, గౌతమ్, అభినయ్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డిఎఫ్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లేడ ఆర్‌డిఎఫ్ కళాశాలలో శుక్రవా రం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను తోటి విద్యార్థులతో పాలు పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజే శారు. అలాగే కళాశాల టాపర్స్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాగంగా కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ మాట్లాడుతూ చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ ఈ పోటీ ప్రపంచంలో పోటీని తట్టుకొని నిలబడటానికి కషి చేయాలి అని అన్నారు. తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులు పలు సూచనలు అందించారు.అలాగే ఏ ఓ ఏకాంబ్రం పోల్లోని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాకులు రమేష్, శ్రీలత,సునిత, రమేష్, మహేందర్, బిక్షపతి, సత్యనారాయణ, శ్రీరామమూర్తి, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

పీవైసీ ఆధ్వర్యంలో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

నవతెలంగాణ-పరకాల

పరకాల యూత్ (పీవైసి) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణను ఇవ్వనున్నట్లు పీవైసి, యోధ ఐటీ హబ్ నిర్వాహకులు రాకేష్ రావు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 30 రోజుల వరకు ఉచిత కంప్యూటర్ శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 4 లోపు పట్టణంలోని డీజీ యోధ ఐటి హబ్ లో ఆసక్తిగల యువకులు పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణలో బేసిక్ కంప్యూ టర్ నాలెడ్జ్, డాటా ఆటోమేషన్ తో పాటు డిజిటల్ మేకింగ్ విభాగాల లో శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు. మిగతా వివరాలకై 9059883836 , 9603088442 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.







పెద్దమ్మ దేవాలయంలో చోరీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని ఖిలా వరంగల్ తూర్పుకోట లోని ఓ దేవాలయంలో గురువారం రాత్రి దొంగలు తాళాలు పగలగొట్టి నగదుతో పాటు వెండిని ఎత్తుకెళ్లారు. స్థానికుల కథనం ప్రకారం తూర్పుకోటలోని పెద్దమ్మ దేవాలయంలో గురువారం రాత్రి దొంగలు రెండు హుండీలను పగలగొట్టి అందులో ఉన్న నగదుతో పాటు అమ్మవారికి అలంకరించిన 20తులాల వెండి ఆభరణాలను అపహరించారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులతో మాట్లాడి వివరాలు అడిగితెలుసుకున్నారు. దేవాలయ కమిటీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిల్స్ కాలనీ పోలీసులు తెలిపారు.

సీఐటీయూ ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఐనవోలు

హనుమకొండలోని కళ్యాణి ఫంక్షన్ హాల్లో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు శనివారం నిర్వహించే ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చుక్కయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ములకలగూడెంలో రైతు సంఘం కార్యకర్తల సమావేశంను గుండెకారి మహేందర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చుక్కయ్య అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు మాట్లాడుతూ ఈ జిల్లాలో అన్ని గ్రామాల్లో సర్వే, గ్రూప్ మీటింగ్లో ప్రజలను చైతన్యవంతం చేసి రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం చేస్తామని పర్వతాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు మోహన్ రావు, శ్రీనివాస్, బాబురావు, మోహన్, చిన్న మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములు అమ్ముకుని సర్కారును నడిపిస్తున్నారు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసైనీ రైతులు ఎదురు చూపులుమాని ఉద్యమించాలి అసెంబ్లీలో ఇచ్చిన మాట మరిసిన ముఖ్యమంత్రి హక్కులు ఇస్తామని అమ్ముకోవడం సిగ్గుచేటు రాష్ట్ర ఖజానాకు పేదల భూములే దిక్కా ఉద్యమించకపోతే అదోగతేహన్మకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్ దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలకోటి మహేందర్ న్యాయవాది మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అసైన్డ్ భూములు అమ్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపటం సిగ్గుచేటని కలకోటి మహేందర్ న్యాయవాది పేర్కొన్నారు. అసైన్డ్ రైతులు సంఘటితం అయితేనే వారి హక్కులు రక్షించబడతాయని ఆయన అసైన్డ్ రైతులకు సూచించారు. పోరాడితేనే విముక్తి జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం పూర్తి హక్కులు ఇస్తుందనే ఎదురు చూపులు విడి హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ రైతుల సమస్యలతో పాటు పూర్తి హక్కులు కల్పిస్తూ లావుని ,అసైన్డ్,గైరాన్ , సీలింగ్ మిగులు, భూదాన్ భూములు పట్టాలు పొందిన ప్రతి రైతు భూమిని రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన మారంరెడ్డి కౌటిల్ రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వైఎస్సార్ తెలంగాణ పార్టీ సంస్థగతా అభివద్ధికి కషి చేస్తానని హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా మారంరెడ్డి కౌటిల్ రెడ్డి అన్నారు. వైయస్సార్ టిపి హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలుస్వీకరించారు. ఈ సందర్భంగా కౌటిల్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో నూతన కమిటీలు వేస్తామని చెప్పారు. వైయస్సార్టీపీ అధినేత్రి చేపట్టిన ప్రజా ప్రస్థాన యాత్ర కు ప్రజల నుంచి విశేషంగా స్పందన వస్తుందని, అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరితమైన పాలనా సాగిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ములుగు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆమ్దాల మల్లేశం గౌడ్, జనగామ జిల్లా కో ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, తూర్పు కో ఆర్డినేటర్ సుమిత్, గ్రేటర్ వరంగల్ యూత్ ప్రెసిడెంట్ నాగవెల్లి రజనీకాంత్, నెమలిపురి రఘు, శోభమ్మ మసూద్, సునీత, కోమల, రమాదేవి, రాజు, రత్నం, విజయ్, సూరిబాబు, శ్రీకాంత్, డేవిడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుచెల్లించని సరుకు రవాణా వాహనాలు సీజ్

పట్టుబడితే 200 శాతం జరినామా, వాహనాల సీజ్

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్

నవతెలంగాణ-పరకాల



సకాలంలో పన్నులు చెల్లించని సరుకు రవాణా వాహనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని రాష్ట్ర రవాణా కమిషన్ ఆదేశం మేరకు అధికారులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. శుక్రవారం పరకాలలోని భూపాల్పల్లి రోడ్డులో రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో సరుకు రవాణావాహనాలను త నిఖీ చేయడం జరగగా సకాలంలో పన్నులు కట్టించని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని మోటార్వెహికల్ ఇన్స్పెక్టర్ మార్గం రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు స్పెషల్ డ్రైవ్లో భాగంగా ముమ్మరంగా సకాలంలో పన్నులు కట్టని సరుకు రవాణా వాహనాలు కంటబడితే వాహనం సీజ్తోపాటు 200 శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందన్నారు. శుక్రవారం నాలుగు వాహనాలను సీజ్చేసి వాహనాలను పరకాల ఆర్టీసి డిపోకు తరలించినట్లు సుమారు లక్ష రూపాయలు జరినామా చెల్లింపులు జరిగినట్లు వాహనాల ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-ఖానాపురం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అశోక్ నగర్ పరిధిలోగల అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలో నమోదైన మాతమూర్తులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు సర్పంచ్ గొర్రె కవిత రవి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి చేతుల మీదగా బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రె కవిత, వైస్ ఎంపీపీ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి అబేధా బేగం లను గ్రామానికి అందిస్తున్న సేవలకు గాను శాలువా కప్పి అంగన్వాడి టీచర్లు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిసిఎస్ సూపర్వైజర్ రమ, అంగన్వాడి టీచర్లు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల 36 గంటల సమ్మె విజయవంతం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె మూడవ రోజు జయప్రదంగా కొనసాగిందని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. శుక్రవారం మూడవరోజు సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట వంటవార్పు కార్యక్రమంచేసి ఆటపాటలతో అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాను కొనసా గించారు. కలెక్టరేట్లోనికి పోనివ్వకుండా అంగ న్వాడి ఉద్యోగులను పోలీసులు ఆపారు. అంగన్వాడి ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని అంగన్వాడీ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కే.జమున అధ్యక్షతన జరిగిన ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వము అధికారులు చర్చలకు పిలవకపోవడం శోచనీయమని రాబోవు కాలంలో నిరవధిక సమ్మెలు కూడా చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని ఐసిడిఎస్కు కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలని 2018 లో కేంద్ర ప్రభుత్వం పెంచిన టీచర్లకు 1500, ఆయాలకు 750,మినీ వర్కర్లకు 1250 రూపాయలు ఏరియర్స్ తో సహా తక్షణమే చెల్లించాలని ఈసందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వము కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే బడ్జెట్లో నిధులు తగ్గిస్తున్నారని ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని రమేష్ విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడి ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని రమేష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం పేరుతోటి శ్రమ దోపిడీ చేస్తున్నారని శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వము నాన్చివేత సాచివేత ధోరణి అవలంబిస్తుందని ఆయన విమర్శించారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టుతీర్పు ఇచ్చిన దాన్ని అమలు చేయడంలో పాలక వర్గాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లఅశోక్,అంగన్వాడి యూనియన్ నాయకులు కానుకుంట్ల రమాదేవి, పి.శోభారాణి, స్వరూప, కిరీట సమ్మక్క, జి.శోభారాణి, రమాదేవి, ఈ అరుణ, ఏ. నిర్మల, మెరుగువిమల,ఉమాదేవి, ఎర్ర పద్మ, జే శోభారాణిలతోపాటు వందలాదిమంది అంగన్ వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

ఇంటర్, ఎస్ఎస్సీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై శుక్రవారం సం బంధిత అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలోఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో మార్చి15 నుంచి ఏప్రిల్ 1 వరకు ఇంటర్, ఏప్రిల్ 3 నుండి 13 ఏప్రిల్ వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహిస్తామని, దీనికి తగినఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని మొదటి సంవత్సరం 2130, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1890 మొత్తం 4020 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకుగాను 8 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదవ తరగతిలో 1830 బాలురులు, 1821 బాలికలు మొత్తం 3651 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వీటి నిర్వహణకు 20 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని ఉదయం9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటలవరకు పరీక్షలు జరుగుతాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒకగంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. ప్రతిపరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద ఏఎన్ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ చేయడానికి పోలీస్ స్టేషనలో తగినఏర్పాట్లు చేయాలని, ప్రశ్న పత్రాలకు పోలిసు ద్వారా బందొబస్తు కల్పించాలని ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పరీక్షకేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లలో మాస్ కాపీయింగ్ , అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్న పత్రాలను పోలిసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూశాఖ పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై నిఘా వుంచాలని , 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు , ఫ్యాన్లు, లైట్లు సరిఅయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షనిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగాసీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి ,ఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా విద్యా శాఖ అధికారి రామ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్, ఆర్టిసి,పోస్టల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో మనమే నెంబర్ వన్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆత్మకూర్

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అని ఏ రాష్ట్రంలో కూడా దేశంలో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చెయ్యడం లేదని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి పర్యటించి గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్స్టాండ్, రూ.20 లక్షలతో సిసి రోడ్లు, పల్లె ప్రకతివనం ప్రారంభించారు. గ్రామంలో కొత్త విజయలక్ష్మి-రాజిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బస్ స్టాండ్ నిర్మాణం చేసినందుకు వారిని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు.అనంతరం గ్రామంలో గ్రామ సర్పంచ్ బోళ్ల నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివద్ధిలో దూసుకెళ్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ సౌకర్యాల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నారని సీసీ రోడ్లతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రూ.3 లక్షలు, దళితులకు దళిత బంధు ఇస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణకి నయా పైసా పనిచేయకుండా రాష్ట్రఅభివద్ధికి అడ్డుపడుతున్న బిజెపి నాయకులు గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మార్క సుమలత రజినీకర్, జెడ్పిటిసి రాధిక రాజు, పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి,రైతుబంధు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,ఏఎంసి చైర్మన్ రాధా రవి యాదవ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాయకులు ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలి

ఎంపీపీ కేతపాక సునితరాజు



నవతెలంగాణ-హసన్పర్తి

నాయకులు ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలని ఎంపీపీ కేతపాక సునితరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కందుకూరి సంజీవ్ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి హరిత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, మండల ప్రధాన కార్యదర్శి చిర్ర తిరుపతిగౌడ్, మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ కార్పోరేషన్ డివిజన్ల ఫోరం అధ్యక్షుడు 1వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్థలాలకు పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా



నవతెలంగాణ-హసన్పర్తి

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హసన్పర్తి తహశీల్దార్ బండి నాగేశ్వరరావుకు సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా మాట్లాడుతూ హసన్పర్తిమండలంలోని రామారం గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాల్వ పక్కన 150 మంది నిరుపేదలు ఏడాదికాలంగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 58వ జీవో ప్రకారం నిరుపేదలందరికీ ఇంటి స్థలాలకి పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ మండల కార్యదర్శి గోల్కొండ కుమార్, ఏరియా కమిటీ నాయకులు దామెర సుదర్శన్, నిర్మల, పి.సంపత్‌కుమార్, ఎస్.మొగిలి, భద్రయ్య, నర్సయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వార్షిక లక్ష్యం 750 లక్షల టన్నులు

ఐదు కొత్త గనుల నుంచి 134 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

కొత్త ప్రాజెక్టుల సమీక్షలో సంస్థ సి అండ్ ఎండీ ఎన్. శ్రీధర్



నవతెలంగాణ-కోల్ బెల్ట్

వచ్చే ఆర్థిక సంవత్సరం 2023-24లో సింగరేణి సంస్థ 750 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో వచ్చే ఏడాది చేపట్టే ఐదు ప్రధాన గనుల నుంచి కనీసం 134 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సంస్థ చైర్మన్ ఎన్. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో శుక్రవారం ఆయన రానున్న రెండేళ్లలో చేపట్టే కొత్త ప్రాజెక్టులపై సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, ప్రాజెక్టు ప్లానింగ్ విభాగం జీఎంలు, సంబంధిత ఏరియా జీఎంలతో సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి కనీసం 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, కొత్త గూడెంలోని వీకే ఓసీ నుంచి 30 లక్షల టన్నులు, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీ నుంచి 4 లక్షల టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ గని నుంచి 10 లక్షల టన్నులు, రామగుండం కోల్ మైన్ నుంచి 30 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలని ఆయన లక్ష్యాలను నిర్దేశించారు. ఈ కొత్త గనుల్లో కొన్నింటికి ఇప్పటికే పూర్తిస్థాయి అనుమతులు లభించాయని, మిగిలిన గనులకు సంబంధించిన అన్ని అనుమతులను సత్వరమే సాధించాలని ఆదేశించారు. 2024-25లో చేపట్టనున్న ఎంవీకే ఓపెన్ కాస్టు, తాడిచర్ల-2 తదితర గనుల అనుమతులకు కూడా ఇప్పటి నుంచి ప్రయత్నాలు ప్రారంభించాలని సూచించారు.

ఈ సమీక్ష కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎస్.బలరామ్ (ఫైనాన్స్ అండ్ పర్సనల్), డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి. వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్), అడ్వైజర్లు డి.ఎన్. ప్రసాద్ (మైనింగ్), సురేంద్రపాండే (ఫారెస్ట్రీ), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జీఎం (కో ఆర్డినేషన్) ఎం. సురేశ్, జీఎం. (సీపీపీ) సి.హెచ్. నరసింహారావు, జీఎం(మార్కెటింగ్) కె. సూర్యనారాయణ, జీఎం ఎస్టేట్స్ రవి ప్రసాద్, జీఎం (పిపి) కె. కొండయ్య, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కొత్త గూడెం కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డును ఆధార్ సెంటర్లో అప్డేట్ చేసుకోవాలని ఎంఆర్ఐ శరత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఆధార్సెంటర్ ను శుక్రవారం ఆయన సందర్శించి తనిఖీ చేశారు. అక్కడే ఉన్న ప్రజలకు ఆధార్ అప్డేట్ పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు ఆధారంగానే సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ప్రతి ఒకరు తమ ఆధార్ కార్డు ను అప్డేట్ చేసుకొని సంక్షేమ పథకాల పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సెంటర్ నిర్వాహకుడు నాలికే రవీందర్ పాల్గొన్నారు.

ముల్కనూర్ మహిళా డెయిరీలో వైద్యశిబిరం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ మహిళా సహకార డైరీలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు వాసవి హాస్పిటల్ హనుమకొండ ఆధ్వర్యంలో డాక్టర్ వాసవి మహిళలకు ఆరోగ్య విషయాలపై పరీక్షలు చేసి మందులు అందించారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రి లో భజనకి ఎంపికైన శ్రీ రామదాసు భజన మండలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూరంపేటకు చెందిన శ్రీరామదాసు భజన మండలి 40 మంది సభ్యులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భజన కార్యక్రమం నిర్వహించుటకు ఎంపిక అయినట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎం సిద్దేశ్వర్లు శుక్రవారం తెలిపారు. భజన మండలి సభ్యులకు భోజన, వసతి సదుపాయం, రవాణా చార్జీలు, గుర్తింపు కార్డులు, ప్రసాదాలు దేవస్థానం ఈవో కల్పిస్తారని తెలిపారు. శంగేరి జగద్గురువు శ్రీశ్రీ నింద్రుగంటి కష్ణమోహన్ పర్యవేక్షణలో అంబ సత్రంలో భజన కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సూరంపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు 9 ఏళ్ల నుండి నిర్వహిస్తున్నందున వీరిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

వంగపహాడ్‌లో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-హసన్పర్తి

మండలంలోని వంగపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదులలో విద్యాబోధనను అందించిన తీరు పలువురిని ఆకట్టుకున్నది. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, మన బడి మన భాధ్యత వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ దోమకుమార్, ఉపాధ్యాయులు ఉదయకుమార్, రాణి, మాలతిదేవి, శ్రీవర్ధన్ రెడ్డి, శ్రీదేవి, పుష్ప, బాను, విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల రాజుకు సన్మానం

నవతెలంగాణ-హసన్పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల రాజు సన్మాన కార్యక్రమం శుక్రవారం హసన్పర్తి ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కేతపాక సునితరాజు, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, ప్రధాన కార్యదర్శి బండి రజనీకుమార్, తదితరులు పాల్గొన్నారు.



సిలిండర్ ధరల పెంపుపై నిరసనల వెల్లువ







నవతెలంగాణ-రాయపర్తి

కేంద్ర ప్రభుత్వం సామాన్యుడిపై మరో గుదిబండ మోపింది వంటగృహ వినియోగానికి వాడే సిలిండర్‌పై ఏకంగా రూ.50, ఇక కమర్షియల్ సిలిండర్‌పై రూ.350 పెంచగా శుక్రవారం టీఆర్ఎస్ నాయకులు పెంచిన ధరలకు నిరసనగా వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై కట్టెల పోయితో వంట చేసి ఆందోళన వ్యక్తంచేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరల కష్టాలతో సతమతం అవుతున్న జనంపై గ్యాస్ బండ ధరను పెంచడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యులపై భారాలు వేస్తూ, కార్పొరేట్లకు కొమ్ము కాస్తోంది అంటూ జనం దుయ్యబట్టారు. ఆరు మాసాలుగా గ్యాస్‌ధరలో పెరుగుదల లేదని అంతా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో మరోమారు గ్యాస్ భారాన్ని పెంచడం సరికాదు అన్నారు. ఇప్పటికే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గ్యాస్ భారాన్ని మోపడం నియంత పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. నిత్యంపెరుగుతున్న ధరలతో రోజు కూలీలు, చిరుద్యోగుల పరిస్థితి దయనీయంగా మారుతోంది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మహిళా అధ్యక్షురాలు గాజులపాటి నర్మదా, పార్టీ సహాయ కార్యదర్శి రామ రావు, సర్పంచులు గాదె హేమలత రవీందర్ రెడ్డి, నలామాష సారయ్య, సూదుల దేవేందర్, రవి, ఎంపీటీసీలు చిక్కొండ రజిత వీరాస్వామి, కందికట్ల రాదమ్మ రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ ఉష్మాన్, తక్కేళ్లపల్లి రవీందర్ రావు, కుందూరు యాదగిరి రెడ్డి, వల్లపు వెంకటేశ్వర్లు, సుధాకర్, రాము, సింహాద్రి, మాలోత్ వసుంధర్, తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలంటూ బి ఆర్ ఎస్ మరియు సిపిఐ ఆధ్వర్యంలో వేరువేరుగా మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెంచిన వంటగ్యాస్ ధరలతో సామాన్యులపై భారం పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ జడ్పిటిసి వంగ రవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్ బిక్షపతి పాల్గొన్నారు.

సంగెం : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజానీకం మీద భారం మోపుతుంతోని,తక్షణమే పెంచిన ధరను రద్దు చేయాలని బీఆరెస్ పార్టీ సంగెం మండల పార్టీ అధ్యక్షులు సారంగపాణి, యంపీపి కందకట్ల కళావతి నరహరి, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని అంబేద్కర్ సెంటర్లో గ్యాస్ ధరల పెంపు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ 2014 మార్చిలో రూ.410 ఉన్న సిలిండరు ప్రస్తుతం రూ.1155గా ఉందన్నారు.గహ వినియోగానికి వాడే వంట గ్యాస్ మీద రూ.50వాణిజ్య అవసరాలకు ఉపయోగించే వంట గ్యాస్ సిలిండరు మీద రూ.350 పెంచడం సమంజసం కాదన్నారు.దీని కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే పెట్రోలు,డీజలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయన్నారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా మళ్లీ గ్యాస్ ధర పెంచడం దారుణమన్నారు.తక్షణమే గ్యాస్ ధరలు రద్దు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు..బీజేపీ పాలనలో దేశంలో లీటరు పెట్రోలు రూ.110,లీటరు డీజల్ రూ.100లు వంటగ్యాస్ సిలిండరు ధర రూ. 1150 కావడం శోచనీయమన్నారు.వంట గ్యాస్ ధర పెరిగిన కారణంగా గృహిణులు వంట గదిలోకి పోవాలంటే భయపడిపోతున్నారన్నారు.మోదీ పాలనలో ప్రజలకు అచ్చేదిన్ బదులు చచ్చేదిన్ దాపురించాయన్నారు.సబ్‌కా వికాస్ బదులు సబ్‌కావినాశ్ జరుగుతోందన్నారు.పేద ప్రజలకు గ్యాస్ రేట్లు పెంచి ఇబ్బంది పెట్టడం భావ్యం కాదన్నారు.ఇప్పటికైనా పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు కందగట్ల నరహరి,సంగెం సర్పంచ్ గుండేటి బాబు,ఎంపిటీసీ మెట్టుపల్లి మల్లయ్య, రైతు సంఘం అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, బిసి మండల నాయకుడు చెవ్వ రమేష్ యాదవ్, ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, బిఅర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు, బిఅర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరు : కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుందని బిఆర్అస్ మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారి పై కిలోమీటర్ మేర వాహనాలు నిలిచి పోయాయి. సిఐ బండారి కుమార్ రంగప్రవేశం చేసి ఆందోళన కారులను శాంతిపజేసారు. ఆత్మకూరు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లేతకుల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ పేద ప్రజల మీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసిందని.. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి వంటింట్లో మంట రేపుతున్నదన్నారు. నాడు గ్యాస్ ధరలు 400 ఉంటే అప్పటి బిజెపి నేతలు గగ్గోలు పెట్టిన స్మృతి ఇరానీ ఇప్పుడు అదే స్మృతి ఇరాని కేంద్ర మంత్రిగా ఉంది బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది అమ్మ నీలా బాధలు కనిపించడం లేదఅని మండిపడ్డారు. ఒకవైపు పెట్రోలు, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి ప్రయాణాన్ని భారంగా మార్చిన మోదీ ప్రభుత్వం.. మరోవైపు వంటగ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ జేబులు గుల్ల అయ్యే దుస్థితిని తీసుకొచ్చిందని అన్నారు.

ఈ ధర్నాలో ఎంపీపీ మార్క సుమలత,జడ్పీటీసీ కక్కెర్ల రాధిక,ఆత్మకూరు మార్కెట్ ఛైర్మెన్ బొల్లబోయిన రాధా రవియాదవ్,మండల రైతు కోర్డినేటర్ ఎనుకతళ్ల రవీందర్,మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి,సర్పంచ్లు మచ్చిక యాదగిరి,మదాసి అన్నపూర్ణ రాజు, ఎనుకతల్లా విజయఅంశాల్, అర్షం బలరాం, రంపిస మనోహర్,ఎంపీటీసీలు ఆర్షం వరుణ్ గాంధీ,బొమ్మగాని బాగ్యా రవి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు ,భాషాబోయిన పైడి,సాగర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి,పొగాకుల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

నేటి ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయండి : చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శనివారం హనుమకొండలోని కళ్యాణి ఫంక్షన్ హాల్లో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఉమ్మడి జిల్లా సదస్సు ఉదయం 10 గంటలకు కళ్యాణి ఫంక్షన్‌హాల్లో ఉమ్మడి సంఘాల కార్యకర్త ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చుక్కయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మొలకల గూడెంలో రైతు సంఘం కార్యకర్తల సమావేశం గుండె కారి మహేందర్ అధ్యక్షతన జరిగిందన్నారు .దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.చుక్కయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతుకూలి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఇందులో భాగంగానే శనివారం జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు మాట్లాడుతూ ఈ జిల్లాలో నీ అన్ని గ్రామాల్లో సర్వేలో గ్రూప్‌లో మీటింగ్లో ప్రజలను చైతన్యవంతం చేసి రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం చేస్తామని పర్వతాలు అన్నారు. ఈ కార్యక్రమంలో సంగం జిల్లా నాయకులు ఏం సంపత్, మండలఅధ్యక్షకార్యదర్శులు నాగరాజు, మోహన్ రావు, శ్రీనివాస్ ,బాబురావు, మోహన్ చిన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో ఉండరు... పలిమెలకు రారు...

అధికారుల తీరుతో ప్రజల ఇబ్బందులు - నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పలిమేల

నూతన మండలంగా ఏర్పడి ఆరు సంవత్సరాలు అవుతున్న మండల ప్రజలు మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు దందర రాజేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు తాహిశిల్దారు, వ్యవసాయ, మండల పరిషత్ వంటి ముఖ్యమైన శాఖలు మహాదేవపూర్ మండలంలోనే ఏర్పాటు చేయడంతో చిన్న చిన్నపనులకుసైతం అధిక చార్జీలు వెచ్చించి ప్రజలు మహాదేవపూర్ వెళ్తున్నారు. తీరాఆఫీసుల వద్దకు వెళ్లడంతో సంబంధిత అధికారులు ఉండటం లేదు. ఫోన్ లో సంప్రదిస్తే స్పందించారు, స్పందించిన సెలవులో ఉన్నామని చెప్తున్నారు. దీంతో అధికారులు ఎప్పుడు ఉంటారో, ఎప్పుడు వెళ్తారో తెలియక ప్రజలు గంటలో అయ్యే పనికి 3,4 రోజులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. గత నెల ఫిబ్రవరి లో 27,28 తేదీలలో 20 మంది రైతులు కరెంటు లైన్ కోసం డీడీ కట్టేందుకు పలిమేల కార్యాలయం వద్ద వేచి చూస్తూ ఫార్మ్ పై సంతకాల కొరకు రాజశేఖర్ కి కాల్ చేసి పలిమేల రావాలని కోరారు. వస్తాను అని చెప్పడంతో రైతులు పొద్దంతా పనులు మానుకొని ఆఫీస్ వద్దనే చూశారు కానీ రాలేదు.. తెల్లవారి ఫోన్ చేస్తే 20 మంది ఉన్న 40 మంది నేను పలిమేల రాను ఎవరైనా మహాదేవపూర్ రావాల్సిందేనని ఫోన్ లో బెదిరించేవిధంగా మాట్లాడారు. మహాదేవపూర్ వెళ్తే అధికారులు ఉండరు పలిమేల రమ్మంటే రారు ఇక ప్రజల సమస్యలు పట్టించుకునేది ఎవరు.

పలిమేల తహశీల్దారు కార్యాలయంలో మధ్యాహ్న సమయంలో ఒక్క అధికారి కూడా ఉండటం లేదు. థంబ్ వేస్తున్నారు. రెండు గంటల సమయం వరకు ఉంటున్నారు వెంటనే వెళ్తున్నారు. సెలవులు పెట్టుకోకపోయినా ప్రజలు ఆఫీసుకు వెళ్లి కాల్ చేస్తే ఈరోజు నేను లీవ్ పెట్టాను రేపు వస్తాను అని చెప్తున్నారు. కలెక్టర్ స్పందించి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలి.

అలాగే పలిమేల మండల కేంద్రంలోనే కార్యాయాలయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కమిషనర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

నగరంలో అభివద్ధి పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహానగరంలో కుడా, జిడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న, చేపట్టబోయే అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఓ సిటీలో , కట్ట మల్లన్న చెరువు సమీపంలో ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియం స్థలాలను కమిషనర్ పరిశీలించి ప్లాన్ పూర్తయినందున, వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఏనుమాముల మార్కెట్‌కు వెళ్లే బాలాజీ జంక్షన్ కొత్తవాడజంక్షన్ లను పరిశీలించి జంక్షన్ విస్తరణ, సుందరీకరణపనులను తక్షణమే ప్రారంభించాలన్నారు.అనంతరం లేబర్ కాలనీలో నిర్మించినపార్క్, జాన్‌పాకలో అభివృద్ధిపరిచిన స్మశానవాటిక, గోలీలలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను బిల్లుల చెల్లింపు నిమిత్తం పరిశీలించారు. కమిషనర్ వెంట ఎస్ ఈ ప్రవీ ణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పిఎంఈ ఆనంద్ ఓలేటి, కూడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, డిఈ నరేందర్ ఏఈలు కష్ణమూర్తి సతీష్ తదితరులు ఉన్నారు.

ఎంబీ రికార్డు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-ఆత్మకూరు



గ్రామ అభివృద్ధి కోసం సిమెంటు రోడ్లు పోసి ఎంబి రి కార్డు చేసిన దాన్ని చెక్కు ఇప్పిస్తానంటే పంచాయితీ కార్యద ర్శికి ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా నా ఎంబి కానీ చెక్కు గని నేటి వరకు ఇవ్వడం లేదని బాధితుడు మాజీ ఉపసర్పంచ్ ఎలుకటి రవి ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో చేతన్ రెడ్డి కి మొరపెట్టుకున్నడు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గత 2 సం వత్సరాల క్రితం 14 ఫైనాన్స్ నిధులతో సిమెంట్ రోడ్డు వేశా మని ఎంపీడీఓ కు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు ఎంబి రూ.7.50 లక్షలకు లకు రికార్డు చేసి తనకు ఇచ్చారు. స్థానిక సర్పంచ్ సావురే కమలరాజేశ్వర్‌రావునాపై కక్షసాధింపు చేర్యతో పాల్పడి నా ఉపసర్పంచ్ పదవిని తొలగించరన్నారు. అంతటితో ఆగకుండా పంచాయతీ కార్యదర్శికి ఎంబీ ఇచ్చిచెక్కు రాసివ్వమని కోరగా ఇస్తానని తీసుకున్న పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ ఆ ఎంబి ని సర్పంచ్ కి ఇచ్చానని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ముందు గోడు వెళ్లబోసుకున్నారు. సార్‌మీరైనా నాకు న్యాయం చేయండి నేను చేసిన పనులకు సంబందించిన ఎంబి కానీ చెక్కు ఐన ఇప్పించండి అని మొరపెట్టుకున్నారు.సర్పంచ్ తనఅధికార బలాన్ని ఉపయోగిం చి దళితునైనా నాపై కక్ష సాధింపు చర్య ఎంతవరకు సమంజసం సార్ మీరైనా నాకు న్యాయం చేస్తారని ఎంతో ఆశతో వచ్చానని ఆవేదన వ్యక్తం చేసారు.

మీరు నాకు న్యాయం చేయకుంటే నా కుటుంబ సభ్యులతో కలెక్టరేట్ ముందు ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని ఎంపీడీఓకు చెప్పారు.

బిజినెస్

11 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు మద్దతు

- 'లెవల్ అప్' ప్రోగ్రాం మద్దతు



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ కోవర్కింగ్ కమ్యూనిటీలలో ఒకటైన 91 స్ప్రింగ్ బోర్డ్, గూగుల్ ఫర్ స్టార్టప్స్ (జీఎఫ్ఎస్) భాగస్వామ్యంలో హైదరాబాద్ నుండి 11 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇస్తున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. తమ 'లెవల్ అప్' ప్రోగ్రామ్ మొదటి గ్రూప్ కోసం వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నాయి. ఇది దేశవ్యాప్త వర్చువల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామని 91 స్ప్రింగ్ బోర్డ్ తెలిపింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చు డానికి, వారు తమ వ్యాపారాలను పెంచుకోవడానికి వీలు కల్పిస్తుం దని పేర్కొంది. ఈ మహిళా పారిశ్రామికవేత్తలు ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, రవాణా, ఇతర పరిశ్రమల రంగాలలో టెక్ వ్యాపారాలను నడుపుతున్నారని 91 స్ప్రింగ్ బోర్డ్ సీఈఓ ఆనంద్ వేమూరి తెలిపారు.

ప్రయివేటు వినిమయంతో వృద్ధి

- యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ అంచనా

హైదరాబాద్ : ప్రయివేటు వినిమయం, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం ద్వారా రాబోయే ఏళ్లలో భారత ఆర్థికాభివృద్ధి రేటు పెరగనుందని యూనియన్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ ఈక్విటీ కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్, హార్థిక్ బోరాలు పేర్కొన్నారు. వచ్చే రెండు దశాబ్దాలు ఈ రెండే వృద్ధికి ప్రధాన ఇంధనంగా ఉండనున్నాయన్నారు. 55 శాతం పైగా జీడీపీ ప్రయివేటు వినియోగం ద్వారానే వస్తుందన్నారు. కార్లను సొంతం చేసుకోవడం, విద్యుత్ వినియోగం, ఇంటర్నెట్ వాడకం ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగనున్నాయన్నారు.

ఫైబ్ ఏడో వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ 7వ వార్షికోత్సవంలోకి ప్రవేశించి. వినియోగదారులకు కంపెనీ రూ.10,000 కోట్ల విలువైన 4 మిలియన్ల రుణాలను వితరణ చేసింది. ఈసందర్భంగా ఫైబ్ సహ- వ్యవస్థాపకుడు, సీఈఓ అక్షయ్ మెహ్రోత్రా మాట్లాడుతూ... యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కు నగదు రుణాలు ఇచ్చే అంశంలో తాము తమ కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి కట్టుబడి ఉన్నందుకు ఫైబ్ లో తాము గర్విస్తున్నామన్నారు. వినియోగదారుని డేటాకు మెరుగైన సాంకేతికత, భద్రతను అందించేందుకు తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మరింత మెరుగు పరచబడతాయన్నారు. ఈ కొత్త యాప్ విడుదల చేసిన ఫైబ సహ- వ్యవస్థాపకుడు, సీఎఫ్ఎ ఆశిష్ గోయల్ మాట్లాడుతూ... తమ వినియోగదారులకు ఆర్థిక సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

రూ.199 మహిళలకు విటమిన్ డి పరిక్షలు

- అపోలో దయాగ్నోస్టిక్స్ తో జతకట్టిన హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్

నవతెలంగాణ-హైదరాబాద్

ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్ డి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు హెచుఎల్ వారి హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్ దేశ వ్యాప్తంగా అపోలో డయాగ్నోస్టిక్స్ తో భాగస్వా మ్యాన్ని కుదర్చుకుంది. ఈసందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ న్యూట్రిషన్ విభాగం ఉపాధ్యక్షుడు కృష్ణన్ సుందరం మాట్లాడుతూ... భారతదేశంలో విటమిన్ డి లోపం చాలా సాధారణమైన విషయం కాగా, ఈ సమస్య గురించి అందరిలో అవగాహన చాలా తక్కువగా ఉందన్నారు. రూ.199లకే మహిళలు విటమిన్ డి లోపాన్ని పరీక్షించుకునేందుకు, వారి ఎముకల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే దానిపై మరింత సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుందన్నారు.

వేయి ఉద్యోగాల వరకు సృష్టించడమే యూపీఎస్ లక్ష్యం

నవతెలంగాణ-హైదరాబాద్

యూపీఎస్ భారతదేశంలో దాని సాంకేతిక కేంద్రాల నెట్వర్క్ ను విస్తరించడానికి 15-20 మిలియన్ల మధ్య వ్యూహాత్మక పెట్టుబడిని చేస్తోంది. ఈ కేంద్రాలు యూఎస్, యూరోప్ లో ఇన్-హౌస్ సాంకేతిక అభివృద్ధికి బాధ్యత ఉన్న యూపీఎస్ సాంకేతిక బృందాల ఉనికిని పూరిస్తాయి. యూపీఎస్ ఈ కేంద్రాల ద్వారా దేశీయ ఉద్యోగ సృష్టికి కట్టుబడి ఉంది. 2025 చివరికి కనీసం 1,000 ఉద్యోగుల వరకు తీసుకోడాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈసందర్భంగా యూపీ ఎస్ ఈవీపీ, చీఫ్ డిజిటల్, సాంకేతిక అధికారి బాల సుబ్రమణియన్ మాట్లాడుతూ.. యూపీఎస్ భారతదేశానికి కట్టుబడి ఉందన్నారు.

ఇండియా బుక్ఆఫ్ రికార్డ్స్‌కి నెక్సాన్ ఈవీ

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశపు ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు, దేశంలో ఈవీ పరిణామానికి మార్గదర్శకుడైన టాటా మోటార్స్, అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ - నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి డ్రైవ్ ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో విజయవంతంగా ప్రవే శించిందని గర్వంగా ప్రకటించింది. ఈసం దర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహి కల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గొప్ప ఛార్జింగ్ మౌలిక సదుపాయాల లభ్యతకు ఈ విజయం నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా టాటా పవర్ ఉనికిని మరింత బలోపేతం చేసిందని తెలిపారు. 75కేఎంఎస్ -100కేఎంఎస్ మధ్య క్రమ వ్యవధిలో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ ఉందని, ఇది భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థకు గొప్ప ఫీట్ అన్నారు.

దక్షిణాదిలో విస్తరించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయంగా ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) దక్షిణాది విస్తరణలో భాగంగా తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ రీజనల్ రెఫరెన్స్ లేబరేటరీ, లుపిన్ డయాగ్నోస్టిక్స్ ప్రస్తుత నెట్వర్క్ దేశవ్యాప్తంగా 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ ఫ్రాంచైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలకు జోడించడం జరుగుతుంది. నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటుగా అందుబాటు ధరలలో ఉంచడానికి లుపిన్ డయాగ్నోస్టిక్స్ కట్టుబడింది. ఈ లేబరేటరీ ప్రారంభంతో, లుపిన్ డయాగ్నోస్టిక్స్ అత్యధిక నాణ్యత కలిగిన, ఆధారపడతగిన డయాగ్నోస్టిక్ సేవలను హైదరాబాద్ పాటుగా చుట్టుపక్కల నగరాల వినియోగదారులకు అందించనుంది. "దేశవ్యాప్తంగా వ్యక్తులతో పాటుగా కుటుంబాలకు సైతం అందుబాటు. ధరలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే మా లక్ష్యాన్ని కొనసాగిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము". అని లుపిన్ డయాగ్నోస్టిక్స్ సీఈఓ రవీంద్రకుమార్ అన్నారు.

అమేజాన్ సూపర్ వేల్యూ డేస్‌తో హెూలీ సంబరాలు

నవతెలంగాణ-హైదరాబాద్

తమ పరిపూర్ణమైన హెూలీ పార్టీని నెరవేర్చడానికి అమేజాన్ ఫ్రెష్ పై సూపర్ వేల్యూ డేస్ సమయంలో కస్టమర్స్ తమ షాపింగ్ అవసరాలకు 45% వరకు డిస్కౌంట్ పొందవచ్చు. నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటి పై ఆఫర్స్ తో కస్టమర్స్ 1 నుండి 7 మార్చి వరకు షాపింగ్ అందుబాటులో ఉంటుంది. తమ మొదటి అమేజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ 250 వరకు, రెగ్యులర్ అమేజాన్ కస్టమర్స్ రూ. 200 వరకు క్యాష్ బ్యాక్ ను పొందవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్ - డెబిట్ కార్డ్ కనీస కొనుగోలుకు రూ 2,500 , డిస్కౌంట్స్ రూ 300 వరకు 4 నుండి 7 మార్చి 2023 వరకు తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

పారిశ్రామిక వాడలో అందని వైద్యం

ఈఎస్ఐ దవాఖానా జాడేదీ..

- 60 వేల మంది కార్మికులు.. 400 పైగా పరిశ్రమలు
- బొల్లారంలో స్థల సేకరణ.. భవన నిర్మాణం పట్ల అశ్రద్ధ
- డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షల్లేవ్..మందుగోలి కరువు
- 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ పోరాటాలు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ హబ్‌గా మారుతుంది. అత్యాధునిక ఆస్పత్రులు, వైద్య కళాశాలలు విస్తరిస్తున్నాయి.. అయితే, పారిశ్రామిక వాడల్లో కార్మికులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడ వేలాది మంది కార్మికులు, కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. జబ్బు చేస్తే మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. డిస్పెన్సరీల్లో మందుగోలి సైతం దొరకదని ఆవేదన చెందుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలుగా విస్తరించాయి. ఈ ప్రాంతంలో సుమారు 400కి పైగా వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, కర్నాటక, తమిళనాడు, ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన కార్మికులున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కార్మికులకు అత్యవసర సమయాల్లో వైద్యం అందడం లేదు. పరిశ్రమల్లో నిత్యం పొల్యూషన్ మధ్య పనిచేయడం, కుటుంబాలు ఆ ప్రాంతంలోనే నివసించడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కెమికల్, ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు తరచూ జరగడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారు. సరైన సమయానికి వైద్యమందక జనవరి మాసంలో జరిగిన ప్రమాదాల్లోనే ఆరుగురు కార్మికులు చనిపోయారు. ఇటీవల కాలంలో గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు, ఖాజీపల్లిలో వివిధ పరిశ్రమల్లో 58 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 45 మంది కార్మికులు చనిపోయారు. 161 మంది గాయపడ్డారు. అత్యవసర వైద్యమందకపోవడం వల్ల కొందరు చనిపోయారు. స్థానికంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ అనేక పోరాటాలు చేసింది.



100 పడకల ఆస్పత్రి అవసరం

పారిశ్రామిక వాడలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి లక్షకు పైగా కార్మిక జనాభా ఉంది. కార్మికుల కోసం బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేయాలని స్థలం సేకరించారు. మూడేండ్లు కావస్తున్నా ఆస్పత్రి నిర్మించలేదు.

కనీసం పునాది కూడా తవ్వలేదు. స్థానికంగా మెరుగైన వైద్యం అందించేందుకు బొల్లారంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సిటీస్కానింగ్, ఎంఆర్ఐ, ఇతర వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్యం, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్స్, అవసరమైన మందుల సౌకర్యం అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

మొక్కుబడి డిస్పెన్సరీలు

కార్మికులకు వైద్యం అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెట్టారు. బొంతపల్లిలో శిథిలావస్థలో ఉన్న అద్దె ఇంట్లో డిస్పెన్సరీ నడుస్తోంది. ఎప్పుడు కూలుద్దో అన్న టెన్షన్‌లో వైద్య సిబ్బంది ఉంటున్నారు. మరో డిస్పెన్సరీ రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఉంది. అక్కడికి సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, ఇతర కార్మికులు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. బాచుపల్లిలో ఉన్న డిస్పెన్సరీని బొల్లారానికి మార్చాలని కార్మికులు, సీఐటీయూ ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. అత్యవసర పరిస్థితిలో సనత్‌నగర్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లితే ఇన్‌పేషెంట్లకు మాత్రమే వైద్యం అందుతోంది.

వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



పారిశ్రామిక వాడల్లో ఉన్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం బొల్లారంలో అత్యాధునిక సదుపాయాలతో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి. ఆస్పత్రి కోసం గతంలోనే స్థలం సేకరించారు. నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు లేఖలు రాశాం. విన్నతిపత్రాలిచ్చాం. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు కల్గుతున్నాయి.

- కె.రాజయ్య- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

ఈఎస్ఐ ఆస్పత్రి లేక అవస్థలు



ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యం పాలైతే డిస్పెన్సరీకి వెళ్తే గోలీలిచ్చి పంపుతున్నారు. బాచుపల్లికి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించి వైద్యం అందుబాటులోకి తేవాలి.

- కార్మికుడు ఉమేష్- బొల్లారం

ఇంటర్ విద్యార్థుల కోసం టెలీ మానస్

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే.

ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిద్దాం : మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రిని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కలిశారు. గతనెలలో ప్రారంభమై ఈనెల రెండో తేదీ వరకు ఇంటర్ బోర్డు నిర్వహించిన జనరల్, ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సంఘం నుంచి మంత్రిని కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తరపున అధ్యాపకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశాలు

- ప్రజాసంఘాల నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాసంఘాలు నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడారు. ఆ సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

పగటి కలగానే మిగులుతుంది..

బీజేపీకి కేరళలో చోటు లేదు : సీపీఐ(ఎం), కాంగ్రెస్

- ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు : ఐయుఎంఎల్

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. న్యూఢిల్లీలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ, కేరళలో బీజేపీ కూటమి అధికారంలోకి రావటం తన కలగా ప్రధాని చెప్పుకొచ్చారు. అయితే కేరళకు సంబంధించి ఆయన కల..కలగానే మిగిలిపోతుందని సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐయుఎంఎల్ పార్టీలు స్పందించాయి. ఎన్డీయే అధికార రాష్ట్రాల జాబితాలో కేరళ చేరదని, క్షేత్రస్థాయిలో అలాంటి అవకాశమే లేదని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వ్యాఖ్యానించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎం.ఎ.బేబి మాట్లాడు తూ, "ప్రధాని మోడీదంతా పగటి కల. కాషాయ పార్టీకి ఒక్క విషయం ఇక్కడ గుర్తుచేయాలి. కేరళలో ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక్క స్థానం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోయింది. ఆ స్థానాన్ని లెఫ్ట్ ఫ్రంట్ కైవసం చేసుకుంది. కేరళలో బీజేపీ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. దీనినిబట్టి ప్రధాని మోడీ కల.. నెరవేరే అవకాశమే కేరళలో లేదు" అని వివరించారు. కేరళ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.డి.సతీశన్ మాట్లాడుతూ, "కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఫాసిస్టు, ఫ్యూడల్ భావజాలానికి ఇక్కడి ప్రజలు మొదట్నుంచీ వ్యతిరేకం. బీజేపీ రాజకయాలకు ఇక్కడ స్థానమే లేదు. మతతత్వ శక్తులకు కేరళ ప్రజలు చోటివ్వరు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, యుడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది" అని అన్నారు. కాంగ్రెస్ మిత్ర పక్షం 'ఐయుఎంఎల్' కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. "క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిపై ప్రధాని మోడీకి అవగాహన లేదు. మతతత్వ శక్తులు ఎన్నోమార్లు ఇక్కడ రాజకీయంగా గెలవడానికి ప్రయత్నించాయి. కానీ ఎన్నడూ అది సాధ్యపడలేదు. ఎందుకంటే ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు" అని ఐయుఎంఎల్ నాయకుడు ఎం.కె. మునీర్ అన్నారు. త్రిపుర, మేఘా లయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మైనార్టీల మద్దతుతో మూడు రాష్ట్రాల్లో బీజేపీ తన స్థానాన్ని ఎలాగైతే బలపర్చుకుందో, అలాగే కేరళలోనూ జరుగుతుందన్నారు.

అగ్రి ఎక్స్‌పో రైతులకు ఎంతో మేలు

- ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అగ్రి ఎక్స్‌పో నిర్వహించడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరగనున్న అగ్రి ఎక్స్‌పో మంత్రి ప్రారంభించారు. దేశ నలుమూలలకు చెందిన 150కి పైగా ఎగ్జిబిటర్లు, 30 వేల మంది సందర్శకులు హాజరవుతారని తెలిపారు. అగ్రి స్టార్టప్స్ కోసం ప్రత్యేక విభాగమైన స్పార్క్‌టీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్), రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీల క్లస్టర్ జ్ఞాన కేంద్రం, గణనీయ సంఖ్యలో పాల్గొన్న పలు ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంత భారీస్థాయిలో అగ్రి ఎక్స్‌పో జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వ్యవసాయంలో వివిధ రకాల యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ ప్రదర్శన వినూత్న ఆవిష్కర్తలకు మాత్రమే కాకుండా రైతులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. కిసాన్ ఫోరమ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పలు వురు అతిథులు హాజరయ్యారు.

ఇంటర్ విద్యార్థుల కోసం 'టెలీ మానస్'

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

అద్దంలా ఆర్ అండ్ బీ రోడ్లు : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లు అద్దంలా తయారవుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్.అండ్.బీ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, ఈఎన్సీ రవీందర్ రావు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1170 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం రూ . 2875 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని చెప్పారు. అందులో సుమారు రూ.570 కోట్లతో 232 పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 ఏజెన్సీలు పనులు చేపట్టాయని, ప్రతీ ఏజెన్సీ వారానికి కనీసం ఒక పని పూర్తి చేయాలని ఆదేశించారు. కావున పురోగతిలో ఉన్న మిగతా 938 పనులను వారానికి 60 చొప్పున నెలలో 240 పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకొని పని చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. ప్రణాళిక ప్రకారం మూడున్నర నుంచి నాలుగు నెలల్లోపు అంటే జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల వర్క్ ప్రోగ్రెస్ పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు.

హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయం

- ప్రారంభించిన టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఎండ్ టూ ఎండ్ సేవలను అందించడానికి వీలుగా హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. శుక్రవారం రాజ్‌భవన్ రోడ్డులో ఈ కార్యాలయాన్ని ఐఆర్ఎస్‌ఈ డైరెక్టర్ డాక్టర్ సతీశ్‌కుమార్‌తో కలిసి టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించే వారికి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. యూనిస్కాలర్స్ వ్యవస్థాపకులు అమిత్‌సింగ్ మాట్లాడుతూ...ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైలలో తర్వాత హైదరాబాద్‌లో కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెప్పారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థుల సంఖ్య హైదరాబాద్‌లో 135 శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నామన్నారు. స్టడీలోన్స్, ఆయా విశ్వవిద్యాలయాల్లో కోర్సుల బోధనను పోల్చడం, కెరీర్, కోర్సు మ్యాపింగ్, ఎస్ఓపీ, ప్రాపర్టీ గైడ్‌లైన్స్, తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తమ సంస్థలో వంద మందికిపైగా కౌన్సిలర్లు ఉన్నారని వివరించారు.

2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2003 డిసెంబర్ 22కు ముందు నోటిఫికేన్ ఇచ్చి 2004 జనవరి ఒకటి తర్వాత నియామకాలు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోనూ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2003 డియస్సీ నోటిఫికేషన్ 2003 నవంబర్‌లో ఇచ్చారని తెలిపారు. 2004 జులై నాటికి ఫలితాలు వెలువడ్డాయనీ, నియామక ఉత్తర్వులు మాత్రం 2005లో ఇచ్చారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల మంది, ఇతర శాఖల్లో మరో ఆరు వేల మంది ఉంటారు. వీరందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.